# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

సోమవారం 02, ఫిబ్రవరి 2026 | 16 పేజీలు




## ఆద్యంతం శోభాయమయం

**తొమ్మిది రథాలపై శోభాయా**

**వెల్లివిరిసిన భక్తి వైభవం**

కరీంనగర్ కల్చరల్, ప్రభాతవార్త

వైకుంఠపతి శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి దివ్య నామస్మరణతో ఆదివారం రాత్రి నగరం భక్తిపారవశ్యంలో మునిగిపోయింది. శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించిన శ్రీవారి శోభాయాత్ర అత్యంత ఆధ్యాత్మిక

# విత్ డ్రాలకు.. బేరసారాలు

**పోటీలోనే ఉంటామంటున్న కొందరు అభ్యర్థులు**

**కొందరు అభ్యర్థులు ప్రచారానికి సిద్ధం**

**ప్రచారానికి ఫ్లెక్సీలు, పేపర్స్, వాల్ రేటింగ్ సిద్ధం చేసుకుంటున్న అభ్యర్థులు**

**ముమ్మర ప్రచారాలు మొదలు**

**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త :** మున్సిపల్ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు అనేకమంది నామినేషన్ దాఖలు చేయగా ప్రధాన పార్టీలలోని అభ్యర్థులు కొందరితో నామినేషన్‌లో విత్ డ్రా పెట్టుకోవాలని అనేక ఒత్తిడి తే నడంతో పాటు ఇతరూ లతో చెప్పుతూ తీవ్రప్రయత్నాలు చేస్తున్నారు. కౌన్సిలర్ పోటీ చేసే అభ్యర్థులు ఇతరుల వేసిన నామినేషలను విరమించుకోవాలని ఇతరుల వద్ద నుండి ఒత్తిడి తేవడంతో పాటు ఎన్ని డబ్బులు కావాలో తెలపాలంటూ మరి బేరసారాలు చేస్తున్నారు. జగిత్యాల జిల్లాలో ఐదు మున్సిపాలిటీలు ఉన్నాయి అందులో జగిత్యాల కోరుట్ల మెట్టుపల్లి రాయికల్ ధర్మపురి లు ఉన్నాయి.



కాగా జగిత్యాల మున్సిపాలిటీ 50 వార్డులు ఉండగా ధర్మపురి మున్సిపాలిటీలో 15 వార్డులు కోరుట్లలో 33 వార్డులు, మెటిపల్లి మున్సిపాలిటీలో 26 వార్డులో రైకల్ మున్సిపాలిటీలో 12 వార్డులు ఉన్నాయి. కాగా ఐదు మున్సిపాలిటీలలో 2 31 627 మంది ఓటర్లు ఉన్నారు. అందులో






# అధికారం అడ్డుపెట్టుకొని దోపిడీకి పాల్పడ్డారు

**రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

ధర్మపురి, ప్రభాతవార్త

గత బిఆర్ఎస్ పాలనలో పదేళ్లుగా అధికారాన్ని అడ్డుపెట్టుకుని బిఆర్ఎస్ నేతలు దోపిడీకి పాల్పడ్డారని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆరోపించారు. ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలో ఆదివారం పాత్రికేయులతో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బిఆర్ఎస్ నేతలు అధికారంలో ఉన్నప్పుడు ఫోన్ ట్యాపింగ్ చేసి వ్యాపారులను బెదిరించి డబ్బులు వసూళ్ల చేసింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఫోన్ టాపింగ్ విషయంలో కెసిఆర్ ను సెట్ అధికారులు విచారణకు పిలిస్తే తానేమో దేశం కోసం




# టికెట్ల చిక్కులో పుర పోరు

**పార్టీల్లో అసంతృప్తుల మంట**

**బుజ్జగింపులు.. ఊరడింపులు**

గోదావరి ఖని, ప్రభాతవార్త

పురపోరు నామినేషన్ల పర్వం ముగియడంతో రామగుండం రాజకీయాల్లో కొత్త దశ ప్రారంభమైంది. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ముగిసినా.. అసలు రాజకీయ పోరు మాత్రం ఇప్పుడే మొదలైనట్లు కనిపిస్తోంది. జిల్లాలోని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న 60 వార్డులకు గాను 706 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయడం అన్ని రాజకీయ పార్టీలను అప్రమత్తం చేసింది. ఒక్కో పార్టీ

## విత్ డ్రాలకు బేరసారాలు..

**మొదటి పేజీ తరువాయి..**

జగిత్యాల మున్సిపాలిటీలో మొత్తం 94800 ఓటర్లు ఉండగా అందులో పురుషులు 46039 మహిళలు48,742 మంది ఉండగా,రాయికల్ మున్సిపాలిటీలో 130 84 మంది ఓటర్లు ఉండగా అందులో పురుషులు 6,157 మహిళల్లో 6937 మంది ఉన్నారు కోరుట్ల మున్సిపాలిటీలో 63, 507 మంది ఓటర్లు ఉండగా పురుషుల 6157, మహిళలు 6927ఉన్నారు . మెట్పల్లి మున్సిపాలిటీలో మొత్తం 46 201 ఓటర్లు ఉండగా పురుషులు 22,283 కాగా మహిళ 23917 ఉన్నారు అలాగే ఫార్మాపిక్ మున్సిపాలిటీలో 140 మంది ఓటర్లు ఉండగా అందులో పురుషులు 6722, మహిళలు 73 10 మంది ఉన్నారు. కాగా అవార్డులలో ప్రధాన పార్టీలైన కాంగ్రెస్ బిజెపి నుండి అనేకమంది ఆశవాహులు నామినేషన్లు దాఖలు చేశారు అందులో కాంగ్రెస్ పార్టీ నుండి ఒక్కొక్క వార్డులో నాలుగు నుండి 8 వార్డుల వరకు నామినేషన్లు దాఖలు చేశారు మీరు ఉద్దేశం ఏమిటంటే కాంగ్రెస్లో రెండు వర్గాలు ఉండడం చేత ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వర్గం అభ్యర్థులు మాజీ మంత్రి జీవన్ రెడ్డి బిర్గం అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. దీంతో ఒక్కొక్క వార్డులో కాంగ్రెస్ పార్టీ నుండి నాలుగు నుండి 8 మంది నామినేషన్లు దాఖలు చేశారు. బిజెపి పార్టీ నుండి రెండు నుండి నాలుగు వరకు నామినేషన్లు దాఖలు అయ్యాయి. బిఆర్ఎస్ నుండి ఒకటి రెండు వరకు నామినేషన్లు దాఖలు అయినాయి. కాలం జగిత్యాల జిల్లాలను ఐదు మున్సిపాలిటీలలో మొత్తం 1371 నామినేషన్లు దాఖలు కాగా, అందులో జగిత్యాల 530 ధర్మపురి 113 కోరుట్ల 337 మెట్టుపల్లి 291 రాయికల్ 100 నామినేషన్లు దాఖలైనాయి. కాగా ఎక్కువ నామినేషన్ దాఖలు కావడంతో ప్రధాన పార్టీల అభ్యర్థులు పలువురుని నామినేషన్ లు ఉపసంహరణ చేసుకోవాలని తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రధాన పార్టీలో పోటీ చేసే అభ్యర్థులు బి ఫామ్ తప్పకుండా వస్తదని నమ్మిక ఉన్న ఆశావాహులు ప్రచారానికి సిద్ధమవుతు న్నారు వార్డులలో బంధు వర్గాలతో పాటు సన్నిహితులను స్నేహితులను వెంటబెట్టుకొని ర్యాలీలు తీయడం మందు పంపిణీ అనేక కార్యక్రమాలు నడుస్తున్నాయి అంతేకాకుండా ఓట్లు సాధించడం కోసం బంధువులతో మిత్రులతో ఓటర్లను ఒత్తిడి తెప్పించి ఓటు వేసి గెలిపించాలని ఇతర ప్రాంతాలలో పరిచయం ఉన్న వ్యక్తులను తీసుకువచ్చి ప్రచారాలలో పాల్గొనటట్లు చేస్తున్నారుఅంతేకాకుండా వాట్సాప్ గ్రూపులు క్రియేట్ చేసి ఓటర్లను మచ్చిక చేసుకోవడానికి వార్డులోని పెద్దమనుషుల వద్దకు వెళ్లి మమ్మల్ని గెలిపించాలని ప్రాధేయ పడుతున్నారు.వారికి అవసరమైన మందు విందు అందజేయడంలో వెనుకడుగు వేయడం లేదు. ఏదేమైనా కౌన్సిలర్ గా పోటీ చేసే అభ్యర్థులు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిన అప్పటినుండి వార్డులలో తిరగడం ఓట్లు వేయాలని ప్రాధే పడుతున్నారు బీఫారాలు ఆలస్యం కావడంతో టికెట్ వస్తుందో రాదోనని ఆశల వలయంలో కొట్టుమిట్టాడుతున్నారు అలాగే ప్రధాన పార్టీల అభ్యర్థులు పలువురని నామినేషన్ ఉపసంహరించుకోవాలని తెలపడం తో పాటు అవసరమైన ఖర్చులు ఇస్తామని తెలుపుతున్నారు దీంతో కొందరు నామినేషన్లు ఉపసంహరించుకోవడానికి ముందుకు వచ్చినట్లు సమాచారం. మంగళ బుధవారాలలో నామినేషన్లు ఉపసంహరణ చేసుకోవడం జరుగుతుంది . బి ఫామ్ పొందిన వారికి పార్టీ గుర్తులు రాగా ఉపసంహరణ చేసుకొని వారికి ఇండిపెండెంట్ లకు స్వతంత్ర గుర్తులు ఎన్నికల కమిషన్ కేటాయించడం జరుగుతుంది.

## టికెట్ల చిక్కులో పుర పోరు

**మొదటి పేజీ తరువాయి..**

నుంచి కొన్ని వార్డుల్లో ఇద్దరి కన్నా ఎక్కువ మంది అభ్యర్థులు బరిలోకి దిగడంతో పార్టీ నేతలకు తలనొప్పిగా మారింది.

ప్రధానంగా కాంగ్రెస్, బీ ఆర్ ఎస్ ,బీజేపీ పార్టీల్లో ఈ పరిస్థితి ఎక్కువగా కనిపిస్తోంది. పార్టీ టికెట్ దక్కాలనే ఆశతో పలువురు నాయకులు ముందుగానే నామినేషన్లు వేయడంతో వార్డు వారీగా పోటీ తీవ్రత పెరిగింది. కొన్నిచోట్ల ముగ్గురు, నలుగురు కూడా ఒకే పార్టీ నుంచి నామినేషన్లు వేయడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

**నేతలకు క్లిష్ట పరిస్థితి**

వార్డు స్థాయిలో ఎవరికి టికెట్ ఇవ్వాలన్న అంశంపై పార్టీ అధిష్టానాలకు కొంతవరకు స్పష్టత వచ్చినప్పటికీ, నామినేషన్ల ఉపసంహరణ తేదీ వరకు అధికారికంగా ప్రకటిస్తారా? లేదా అన్నది ఇంకా తేలలేదు. టికెట్ ముందుగానే ప్రకటిస్తే అసంతృప్తులు బహిరంగ తిరుగుబాటుకు దిగే అవకాశం ఉందన్న ఆందోళన పార్టీ నేతలను వెంటాడుతోంది. అందుకే చివరి క్షణం వరకు వ్యూహాత్మకంగా వ్యవహరించాలన్న ఆలోచనలో పార్టీలు ఉన్నట్లు తెలుస్తోంది.

**సీనియర్ నేతల బుజ్జగింపు మిషన్**

టికెట్ ఆశించి నామినేషన్లు వేసిన అభ్యర్థులను శాంతింపజేసే బాధ్యతను ఆయా పార్టీల సీనియర్ నేతలు తమ భుజాలపై వేసుకున్నారు. ఒక్కో అభ్యర్థిని విడివిడిగా పిలిచి మాట్లాడటం, పార్టీ భవిష్యత్తు, క్రమశిక్షణ, గెలుపు అవకాశాల గురించి వివరించడం ద్వారా ఊరడించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. కొందరిని పార్టీ కార్యాలయాలకు పిలిపించి, మరికొందరిని వారి ఇళ్ల వద్దే కలిసి మాట్లాడుతున్నట్లు సమాచారం.కొన్ని చోట్ల టికెట్ దక్కిన అభ్యర్థులు, దక్కని అభ్యర్థులను ఒకేచోట కూర్చోబెట్టి సర్దిచెప్పే ప్రయత్నాలు కూడా కొనసాగుతున్నాయి.

**పార్టీ గెలుపే ముఖ్యం..**

వ్యక్తిగత ఆశలు తర్వాత అనే నినాదంతో అసంతృప్తులను శాంతింపజేసే ప్రయత్నం జరుగుతోంది.

అసంతృప్తులకు పదవుల ఆటికెట్ దక్కని అభ్యర్థులను బుజ్జగించేందుకు మున్సిపల్ కో ఆప్షన్ పదవులు, పార్టీ కమిటీ పదవులు, భవిష్యత్తులో అవకాశాలు కల్పిస్తామనే హామీలు ప్రధాన ఆయుధంగా మారాయి. ముఖ్యంగా మహిళలు, మైనారిటీ, యువ అభ్యర్థులకు ఈ విధమైన హామీలు ఎక్కువగా ఇస్తున్నారని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. ఈసారి కాకపోయినా వచ్చే అవకాశంలో తప్పకుండా ప్రాధాన్యం ఇస్తాం..అన్న భరోసాతో అసంతృప్తులను నిలువరించే ప్రయత్నం జరుగుతోంది.తిరుగుబాటు భయంఅయితే బుజ్జగింపులకు లొంగని కొందరు అభ్యర్థులు స్వతంత్రులుగా బరిలో నిలిచే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే కొన్ని వార్డుల్లో స్వతంత్ర అభ్యర్థుల సంఖ్య పెరుగుతున్నది. ఇది ప్రధాన పార్టీల ఓటు బ్యాంకును చీల్చే ప్రమాదం ఉందన్న ఆందోళన నేతల్లో వ్యక్తమవుతోంది. గత ఎన్నికల్లో ఇదే పరిస్థితి కారణంగా కొన్ని పార్టీలకు నష్టం వాటిల్లిన అనుభవం ఉండటంతో ఈసారి మరింత జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు. కార్పొ రేషన్ రాజకీయాల్లో అంతర్గత పోరురామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా మారడంతో పార్టీల్లో అంతర్గత రాజకీయాలు మరింత వేడెక్కాయి. గెలుపు అవకాశాలు ఉన్న వార్డుల్లో టికెట్ కోసం పోటీ తీవ్రంగా ఉండగా, బలహీన వార్డుల్లో మాత్రం అభ్యర్థులు దొరకని పరిస్థితి కూడా కనిపిస్తోంది. ఇది పార్టీల వ్యూహాలకు మరో సవాల్గా మారింది.ఉపసంహరణ తేదీ కీలకంనామినేషన్ల ఉపసంహరణకు గడువు దగ్గర పడుతున్న కొద్దీ పార్టీల్లో ఉత్కంఠ పెరుగుతోంది. ఎవరు బరిలో నిలుస్తారు? ఎవరు తప్పుకుంటారు? అసంతృప్తులు ఎంతవరకు అదుపులోకి వస్తారు? అన్నది ఆసక్తిగా మారింది. ఉపసంహరణ తేదీ తర్వాతే అసలు రాజకీయ సమీకరణలు స్పష్టమవుతాయని విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు.ఇంకా ముగియని పోరుమొత్తానికి నామినేషన్ల ప్రక్రియ ముగిసినా.. రామగుండం 'పుర పోరులో రాజకీయ యుద్ధం ఇంకా ముగియలేదు. బుజ్జగింపులు, ఊరడింపులు, హామీలు, హెచ్చరికలతో పార్టీల్లో అంతర్గత రాజకీయాలు జోరుగా సాగుతున్నాయి. ఉపసంహరణ తేదీ వరకు ఈ రాజకీయ నాటకం కొనసాగడం ఖాయంగా కనిపిస్తోంది. అసంతృప్తులను ఎలా అదుపులోకి తెస్తారన్నదే రామగుండం మున్సిపల్ ఎన్నికల్లో పార్టీల భవితవ్యాన్ని నిర్ణయించే కీలక అంశంగా మారనుంది.

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి

**-రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్**



మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి1,ప్రభాతవార్త: త్వరలో జరుగబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన ముఖ్యనాయకుల సమావేశంలో ఎమ్మెల్యే మురళినాయక్, ఎమ్మెల్యే కోరం కనకయ్య, డీసీసీ అధ్యక్షురాలు ఉమా మురళినాయక్, దేవి ప్రసన్నలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో అన్ని స్థానాల్లో కాంగ్రెస్పార్టీ అభ్యర్థులు గెలిచేలా నేతలు సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని సూచించారు.

పొత్తులో భాగంగా సీపీఐ పోటీ చేస్తున్న స్థానాల్లో కాంగ్రెస్, సీపీఐ కలసి పనిచేయాలని సూచించారు. సెలెక్ట్ ఎలెక్ట్ ద్వారా అభ్యర్థుల ఎంపిక జరుగుతుందని పార్టీ ప్రకటించిన అభ్యర్థులకు మద్దతు తెలుపాలని, పార్టీ నుండి పోటీచేసిన ఇతరులు మూడవ తేదీ లోపు నామినేషన్లు విత్డ్రా చేసుకోవాలన్నారు. పార్టీ కోసం పనిచేసిన వారికి అనేక పదవుల అవకాశాలు లభిస్తాయన్నారు. ఈ సమావేశంలో పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## అధికారం అడ్డుపెట్టుకొని దోపిడీకి పాల్పడ్డారు

**మొదటి పేజీ తరువాయి..**

పోరాటం చేసిన వ్యక్తి లాగా భావించి, బిఆర్ఎస్ నేతలు శాంతి యాత్రలు,నిరసన కార్యక్రమాలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. బిఆర్ఎస్ నేతలు చేసిన తప్పుల్లో ఫోన్ ట్యాపింగ్ ఒకటైతే, కాలేశ్వరం ప్రాజెక్టులో అవినీతికి పాల్పడడం మరొకటి అని ఆరోపించారు. ఆధారాలు లేకుండా సిట్ ఎవరికి నోటీసులు ఇవ్వదని పేర్కొన్నారు. అధికారంలో ఉన్నప్పుడు తప్పులు చేసి, ఇప్పుడు దొరికిపోతామేమోనని కాంగ్రెస్ పై సదరు బిఆర్ఎస్ నేతలు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులకు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆద్యంతం శోభాయమయం

**మొదటి పేజీ తరువాయి..**



వాతావరణంలో అంగరంగ వైభవంగా సాగింది.రాంనగర్లోని మార్క్ఫెడ్ మైదానం నుంచి ప్రారంభమైన శోభాయాత్ర మార్కెట్ రోడ్లోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం వరకు భక్తుల నామజపాలు, హరినామ సంకీర్తనల నడుమ సాగింది. తొమ్మిది రథాలపై విద్యుత్ దీపాల కాంతుల్లో కొలువుదీరిన శ్రీనివాసుడు భక్తులకు అపూర్వ దర్శన భాగ్యాన్ని ప్రసాదించారు.గరుడ వాహనంపై శ్రీదేవి, భూదేవి సమేతంగా సర్వాలంకరణ భూషితుడైన శ్రీనివాసుడు నగర వీధుల్లో దర్శనమిచ్చి భక్తుల హృదయాలను దోచుకున్నారు. శేష, చంద్ర, సూర్య, కల్పవృక్ష, గజ, సింహ, అశ్వ, హనుమద్వాహనాల ప్రతీకలతో శ్రీవారి వాహన సేవలు భక్తి రసాన్ని మరింత పెంచాయి.డప్పు కళాకారుల మ్రోగింపులు, కేరళ సంప్రదాయ కళారూపాలు, గుస్సాడి నృత్యాలు, కొలాటాలు, ఒగ్గుడోలు నృత్యాలు, పంచవాయిద్యాల నాదాలు, హరిదాసుల నామసంకీర్తనలు శోభాయాత్రకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. యక్షగానం, రామాయణ ఘట్టాల ప్రదర్శనలు, చిన్నారుల వేషధారణలు భక్తి వాతావరణాన్ని మరింత ఉద్ధీపింపజేశాయి. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, ఆలయ ఈవో కందుల సుధాకర్, ధర్మకర్తలు శ్రీవారికి హారతి ఇచ్చి శోభాయాత్రను ప్రారంభించగా, ఆలయ ధర్మకర్తలు, భకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రాంనగర్ మార్క్ఫెడ్ నుంచి తెలంగాణ చౌక్, బస్టాండ్, వన్టౌన్ నుంచి సాగిన శోభాయాత్ర చివరకు శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయానికి చేరుకొని ఘనంగా ముగిసింది.

# కమనీయం... రమనీయం శ్రీ గోవిందరాజుల స్వామి కళ్యాణం

### స్వామివారి సన్నిధిలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక పూజలు

### భారీగా తరలివచ్చిన భక్తజన సందోహం





**చందుర్తి ప్రభాతవార్త:**

చందుర్తి మండలం సనుగుల గ్రామంలో అటవీ ప్రాంతంలో ప్రహల్లాద పర్వతంపై వెలసిన గోవిందరాజుల స్వామి కళ్యాణం ఆదివారం అత్యంత కన్నుల పండవగా సాగింది. స్వామివారి కల్యాణానికి ఆలయ నిర్మాణ దాత ఆలయ శాశ్వత కమిటీ చైర్మన్ ఉప్పుగంటి గోవిం శోభాలత దంపతుల ఆధ్వర్యంలో స్వామి కళ్యాణానికి ఏర్పాట్లు చేశారు. స్వామి వారి కళ్యాణానికి గోవిందరావు దంపతులు పట్టు వస్త్రాలు, సర్పంచ్ బొడుగే లావణ్య అనిల్ ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి దేవాలయ గర్భగుడిలో ఆయనకు ప్రత్యేక పూజలు చేసి, స్వామివారి తీర్థ ప్రసాదాలను అందించారు, కల్యాణ మండపం ఆవరణలో ఉదయం 11:45 నిమిషాల స్వామి కళ్యాణాన్ని వేద పండితులు మంత్రోచ్ఛలల మధ్య జరిపించారు, సుమారు రెండు గంటల పాటు స్వామి కళ్యాణ మహోత్సవం కన్నుల పండువ గా సాగింది. స్వామి కళ్యాణాన్ని తిలకించేందుకు చందుర్తి, రుద్రంగి, కోనరావుపేట, వేములవాడ, మండలాలకు చెందిన భక్తులతో పాటు కరీంనగర్, హైదరాబాద్ నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఈ కళ్యాణ వేడుకల్లో సుమారు 5 వేలకు పైగా భక్తులు పాల్గొన్నారు. భక్తులకు గోవిందరావు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోడిగే లావణ్య అనిల్, ఉపసర్పంచ్ శనిగారపు స్వామి, నాయకులు రామిని సాయి, ఎగోలపు శ్రీనివాస్, బొల్లిపెల్లి చిరంజీవి, రుద్రంగి ఏఎంసి చైర్మన్ చేలుకల తిరుపతి, ఉపాధ్యక్షులు బోజ్జ మల్లేశం, చందుర్తి మాజీ జెడ్పిటి సభ్యులు నాగంకూమర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింత పంటి రామ స్వామి, ముకుంద రెడ్డి, నాగిరెడ్డి, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చట్టానికి కేసిఆర్ అతిధుడు కాదు

**ప్రభాతవార్త కోనారావుపేట:**



చట్టానికి కేసిఆర్ అతిధుడుకాదని, ఎవరైనా వారి స్థాయి ఏదైనా సమస్యపై ప్రశ్నించిన సమయంలో హాజరు కావలసిందేని, తెలంగాణ రాష్ట్ర సిఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం చేయడంఅమానుష్యమైన చర్య అని కాంగ్రెస్ పార్టీ కోనరావుపేట మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ ఫాష అన్నారు. ఆదివారం కోనరావుపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్దా కాంగ్రెస్ శ్రేణులతో కలిసి బారాస పార్టీ దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఫాష మాట్లాడుతూ కెసిఆర్ 10 సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిన సమయంలో మిగులు బడ్జెట్ లో ఉన్న రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశాడు. అందులో భాగంగానే లక్షల కోట్ల రూపాయలు పెట్టి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించిన ఒక్క ఎకరానికి కూడా చుక్క నీరుఇవ్వలేదని, కాంట్రాక్టర్ల కోసం కేసీఆర్ ప్రాజెక్టు కట్టడాని, రాష్ట్రంలో ముఖ్యమైన నాయకులు, అధికారులు, మీడియా, సెలబ్రిటీల ఫోన్ లు టాప్పరింగ్ చేసి అనేక మందిని ఇబ్బందులకు గురి చేశారు. రాష్ట్ర ప్రభుత్వంలో సీట్ ఒక బాగమని, మొన్న కేటీఆర్, నిన్న హరీష్ రావు, నేడు కేసీఆర్ లను సిట్ శాఖ చట్ట బద్దంగా వారు పిలిచారాని, కేసీఆర్ ను కూడా ఆదివారం సీట్ కేసీఆర్ ను పిలిచారాని, దీనిని ఏదో రాష్ట్రానికే అన్యాయం జరిగిందన్నటు సిఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం చేయండి బారాస పార్టీకి సబబు కాదని అయన అన్నారు. కేసీఆర్ తెలంగాణ తెస్తే, ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ సోనియా గాంధీ అని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో నాయకులు మార్కెట్ డైరెక్టర్ లింబయ్య మాజీ ఎంపీపీ శంకర్ గౌడ్ మాజీ సింగిల్ విండో చైర్మన్ బండ నర్సయ్య జిల్లా నాయకులు చందనగిరి, గోపాల్, మాజీ ఎంపీటీసీ దేవరకొండ నరసింహచారి, కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు బండి ప్రభాకర్, అంబటి శేఖర్, వంకాయల ప్రశాంత్, లింబద్రి శోభన్ శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేసీఆర్‌ను టచ్ చేస్తే రాష్ట్రం అగ్నిగుండమే

### సిట్ విచారణ రాజకీయ కక్షసాధింపే

### 420 దొంగ హామీలతో గద్దెనెక్కిన అసమర్థ ప్రభుత్వం కాంగ్రెస్

### మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్



**జూలపల్లి, ప్రభాతవార్త:** కేసీఆర్‌ను టచ్ చేస్తే రాష్ట్రం అగ్నిగుండమే అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రిని మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ ఘాటుగా హెచ్చరించారు. ఈ మేరకు ఆదివారం జూలపల్లి మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పట్ల సిట్ విచారణను నిరసిస్తూ పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. బస్టాండ్ వద్ద రోడ్డుపై బైఠాయించిన బీఆర్ఎస్ నాయకులు, కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా రఘువీర్ సింగ్ మాట్లాడుతూ.....ప్రజల్లో కేసీఆర్‌కు పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేకనే ప్రభుత్వం సిట్ పేరుతో వేధింపులకు గురిచేస్తోందని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 దొంగ హామీలను అమలు చేయడంలో వైఫల్యం చెంది, ప్రశ్నిస్తున్న వారిపై తప్పుడు కేసులు పెడుతున్నారని దుయ్యబట్టారు. మహిళలకు రూ. 2500, రైతుబంధు పెంపు, పెన్షన్ల రెట్టింపు వంటి వాగ్దానాలను తుంగలో తొక్కారని, రెండేళ్లు గడుస్తున్నా అభివృద్ధి శూన్యమని మండిపడ్డారు. కేసీఆర్‌ను టచ్ చేస్తే రాష్ట్రం అగ్నిగుండం అవుతుందని హెచ్చరిస్తూ, అసమర్థ ముఖ్యమంత్రి గద్దె దిగాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు తొగరు శ్రీనివాస్, వివిధ గ్రామాల సర్పంచులు పాతకుల అనూష, సూర ప్రభుదాస్, మచ్చ అరుణ యాదగిరి, మెండ తిరుపతి, ఉప సర్పంచులు జెకె యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షులు పోలగాని సతీష్, పూరెల్ల గంగయ్య, ర్యాకం భాస్కర్, చొప్పరి శేఖర్, కొత్త శ్రీధర్, వార్డు సబ్యులు ఎండి అంకుష్, బీఆర్ఎస్ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు.

# కేసీఆర్‌పై అక్రమ కేసులు పెడితే సహించం

### బిఆర్ ఎస్ మండల అధ్యక్షుడు కిషన్ రెడ్డి

### ముత్తారంలో బిఆర్ ఎస్ శ్రేణుల నిరసన

**ముత్తారం, ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై అక్రమ కేసులు పెడితే సహించమని బిఆర్ ఎస్ మండల అధ్యక్షుడు కిషన్ రెడ్డి హెచ్చరించారు. మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుపై కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టడాన్ని నిరసిస్తూ ముత్తారం మండల కేంద్రంలో ఆదివారం బిఆర్ ఎస్ శ్రేణులు భారీ ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బిఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రాణాలకు తెగించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమ నేత కేసీ ఆర్‌పై అక్రమ కేసులు పెట్టడం దుర్మార్గమన్నారు. పాలనను గాలికి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం, కక్ష సాధింపు రాజకీయాలకు పాల్పడుతోందని ఆయన మండిపడ్డారు. తెలంగాణ గడ్డ ఉద్యమాలకు పురిటిగడ్డ అని, ఒక ఉద్యమకారుడిపైనే కేసులు పెట్టడం ఈ ప్రభుత్వానికి తగదని హెచ్చరించారు. అక్రమ కేసులతో తమ నాయకుడిని భయపెట్టలేరని, ప్రభుత్వం ఇప్పటికైనా పద్ధతి మార్చుకోకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి జక్కుల ముత్తయ్య, మాజీ సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు నూనె కుమార్, సర్పంచ్‌లు అత్తె చంద్రమోళి, సుదాటి రవీందర్ రావు, బిఆర్ ఎస్ నాయకులు తిత్తుల శ్రీనివాస్, కూరాకుల ఓదెలు, అలువోజు రవీందర్, శేరు స్వామి, పూదరి మహేందర్ తదితరులున్నారు.



## నేరాలు-దారుణాలు

# రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరికి గాయాలు

**గొల్లపల్లి, ప్రభాతవార్త:**

గొల్లపల్లి మండల కేంద్రంలోని నల్లగుట్ట వద్ద ఆదివారం సాయంత్రం రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు యువకులకు గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, మండల కేంద్రానికి చెందిన చెవులమద్ది హరీష్ గొల్లపల్లి నుంచి జగిత్యాల వైపు వెళ్తుండగా, చొప్పదండి చొప్పదండి మండలంలోని రేవెల్లి గ్రామానికి చెందిన కొత్తూరి దుర్గేష్ జగిత్యాల నుంచి స్వగ్రామానికి వెళ్తున్న క్రమంలో గొల్లపల్లి నల్లగుట్ట వద్ద వారి ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఇద్దరికీ గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది మహేష్, రవి సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు ప్రథమ చికిత్స అందించి జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. దుర్గేష్‌కు గాయాలు తీవ్రంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం జగిత్యాల నుంచి కరీంనగర్‌కు రిఫర్ చేసినట్లు తెలిసింది.

# ఓదెలలో బిఆర్ఎస్ నిరసన

**ఓదెల, ప్రభాతవార్త:**



తెలంగాణ తొలి ముఖ్యమంత్రి బీ ఆర్ ఎస్ అధినేత కెసిఆర్ పై అప్రజాస్వామిక రాజకీయ కక్ష సాధింపు చర్యలను నిరసిస్తూ ఓదెల మండల కేంద్రంలో మాజీ జెడ్పిటిసి గంట రాములు యాదవ్, పార్టీ మండల అధ్యక్షులు ఐరెడ్డి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో రంగుల దుకాణము నుండి జగదంబ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి జగదంబ సెంటర్లో రోడ్డుపై బైఠాయించి ధర్నా చేశారు అలాగే పోత్కపల్లిలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేయకుండా ఎస్సై దీకొండ రమేష్ తన సిబ్బందితో కలిసి అడ్డుకొని నిరసనలు, ఆందోళనలను చేస్తుంటే వారిని అడ్డుకున్నారుఈ సందర్భంగా గంట రాములు యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే ఆధారాలు లేని ఫోన్ టాపింగ్ కేసులో కెసిఆర్ కు సిట్ నోటీసులు జారీ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం డ్రామాలాడుతుందని మండిపడ్డారు నోటీసుల పేరుతో ఇబ్బందులు పెట్టాలని చూస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఐరెడ్డి వెంకట్ రెడ్డి , మండల పార్టీ యూత్ అధ్యక్షుడు మ్యా డగోని శ్రీకాంత్, ఓదెల సర్పంచ్ కనికిరెడ్డి సతీష్, గోపరపల్లె సర్పంచ్ మద్ది రవి యాదవ్, మాజీ సర్పంచులు ఆరెల్లి మొండయ్య, గుండేటి మధు యాదవ్ , ఎల్ల స్వామి, మాజీ ఎంపిటిసిలు జలపతి ఏఎంసీ మాజీ డైరెక్టర్ బోడకుంట నరేష్, మాజీ ఉపసర్పంచ్లు వేల్పుల సరోజన ఐలయ్య, తీర్థాల కుమార్ మాజీ ఆలయ కమిటీ డైరెక్టర్ చింతం వెంకటస్వామి, చిన్నత మొలి, పార్టీకి గ్రామ శాఖ అధ్యక్షులు పోలోజు రమేష్, ముప్పు రాకేష్, మాజీవార్డ్ మేంబర్స్ వివిధ గ్రామశాఖల అధ్యక్షులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా శ్రీ బీర్పూర్ లక్ష్మీనరసింహస్వామి తెప్పోత్సవం

**బీర్‌పూర్ ప్రభాతవార్త:** జగిత్యాల జిల్లా బీర్ పూర్!!మండలంలోని అతిపెద్ద పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం రోజున ఉదయం నిత్య హోమము, బలిహరణము నిర్వహించి స్వామివారికి చందనోత్సవ కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని చందనంతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం 7 గంటలకు డోలోత్సవము, తెప్పోత్సవముల కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి తేపోత్సవం చూడటానికి కన్నుల పండుగగా అంగరంగ వైభవంగా ఆడంబరంగా అర్చకుల వేదమంత్రాలతో బాజా భజంత్రీలతో పౌర్ణమి చంద్రుడి వెన్నెల వెలుతురులో చూడటానికి కన్నుల పండుగ లాగా స్వామి వారి తెపోత్సవం కార్యక్రమం పౌర్ణమి వెన్నెలలో చంద్రుడు నరసింహస్వామి తలపైన వెన్నెల కురిపిస్తుంటే ఆ సమయాన స్వామి వారి ఊరేగింపు మరియు కోనేరులో తెపోత్సవం కార్యక్రమం ఎంతో వైభవంగా చూడముచ్చటగా జరిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు వొద్దిపర్తి సంతోషాచార్యులు, మధుకుమారాచార్యులు, చిన్న సంతోషచార్యులు, ఆలయ అధికారులు, భక్తులు, రెనవేషన్ కమిటీ చైర్మన్ చీర్నేని శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ హరీష్, ఉప సర్పంచ్ జితేందర్ ఆలయ అధికారి జూనియర్ అసిస్టెంట్ రఘు మరియు దేవస్థానం కమిటీ సభ్యులు వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ నేతకు మద్దతుగా ఎమ్మెల్యే సంజయ్ భారీ ర్యాలీ

కోరుట్ల, ప్రభాతవార్త :



తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ పై కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న అప్రజాస్వామిక, రాజకీయ కక్ష సాధింపు చర్యలను నిరసిస్తూ ఆదివారం కోరుట్లలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా పట్టణంలోని క్యాంపు కార్యాలయం నుంచి బైక్ ర్యాలీ కొత్త బస్టాండు, తెలంగాణ తల్లి విగ్రహం, శ్రీకృష్ణ మందిరం, అంబెద్కర్ నగర్, గడి గురుజులు, పోలీస్ స్టేషన్, గోదాం ఏరియా, నంది చౌరస్తా, పాత బస్టాండు, కార్గిల్ చౌక్ నుంచి జాతీయ రహదారి మీదుగా కొత్త బస్టాండు వరకు కొనసాగింది. ఈమేరకు చేతికి నల్లబ్యాడ్జీలు ధరించిన ఎమ్మెల్యే, బిఆర్ఎస్ శ్రేణులు కెసిఆర్ పై ప్రభుత్వం అనుసరిస్తున్న నిరకుంశ దోరణి ఎండగడుతూ ప్లకార్డులు ప్రదర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి డౌన్ డౌన్, కేసీఆర్ జోలికి వస్తే మసి అయిపోతావని, విచారణ డ్రామాలు ఆపి ఆరు గ్యారంటీలు అమలు చేయండి, ఉద్యమ ద్రోహి చేత ఉద్యమకారుని విచారణ సిగ్గు సిగ్గు అంటూ నినాదాలతో హోరెత్తించారు. అనంతరం పట్టణంలోని కొత్త బస్టాండు వద్ద సీఎం దిష్టిబొమ్మను బీఆర్ఎస్ శ్రేణులు దహనం చేయగా, పోలీసులు అడ్డుకుని దిష్టిబొమ్మను పక్కకు తీసుకెళ్లారు. కొత్త బస్టాండు వద్ద గల బీఆర్ అంబెద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన ఎమ్మెల్యే నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపూరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సంజయ్ ప్రజల మధ్య విబేధాలు సృష్టించడం సరికాదు

కోరుట్ల, ప్రభాత వార్త :



కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ప్రజల మధ్య విబేధాలు సృష్టిస్తూ కొంతకాలంగా మోస పూరిత మాటలతో ప్రజలను మభ్య పెట్టడం సరికాదని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణారావు అన్నారు. కోరుట్ల పట్టణంలోని జువ్వాడి భవన్ లో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గంలో ప్రజలు అన్నదమ్ముల్లా కలిసి మెలిసి ఉంటే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల మధ్య అపోహాలు సృష్టించి ఎన్నికల్లో లబ్ది కోసం శాంతిభద్రతల సమస్యను తలెత్తెలా కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ దుర్మార్గపు ఆలోచనలు చేస్తే మున్సి "పోల్స్ "లో "కారు"ను కనుమరుగు చేస్తారని అందుకు నిదర్శనం సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ కు గుణపాఠం చెప్పారన్నారు. గత మున్సిపల్ ఎన్నికల్లో కోరుట్ల మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీకి చెందిన 15 మంది కౌన్సిలర్లు గెలిస్తే టిఆర్ఎస్ పార్టీ నుండి ఎనిమిది మంది కౌన్సిలర్లు గెలిచినప్పుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు రౌడీయిజంతో దుర్మార్గంగా క్వోరం లేదనే సాకుతో ముగ్గురు కాంగ్రెస్ కౌన్సిలర్లను అక్రమంగా చేర్చుకొని టిఆర్ఎస్ పార్టీ వ్యక్తిని చైర్ పర్సన్ ప్రకటించుకున్న చరిత్ర మరిచారా గత జడ్పిటిసి ఎన్నికల్లో కోరుట్ల జెడ్పిటిసి అభ్యర్థిగా కాంగ్రెస్ నుండి పోటీ చేసిన వ్యక్తిని నామినేషన్ వేయకుండా బెదిరించి గుండా రాజకీయానికి తెరతీసిన చరిత్ర మీది కాదా అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, కోరుట్ల నియోజక వర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్, కోరుట్ల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రాల హరీష్, కోరుట్ల మార్కెట్ కమిటీ డైరెక్టర్ అయ్యూబ్, మాజీ జెడ్పిటిసి సభ్యులు తోట గంగాధర్, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ ఎతిరాజం నర్సయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిట్యాల లక్ష్మీనారాయణ, మరిపెల్లి జనార్థన్, తెడ్డు విజయ్ సుమన్, అయిండ్ల గణేష్, గుర్రాల ప్రవీణ్, సోగ్రాభి, ఏఆర్ అక్బర్, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో పూజలు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



కోరుట్ల మండలంలోని కల్లూరు గ్రామంలోనిశ్రీ లక్షి నరసింహ స్వామి ఆలయంలో ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేపట్టి భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లతా రమేష్, ఉపసర్పంచ్ జంగా స్వామి, మాజీ సర్పంచ్ అంజయ్య, వార్డు సభ్యులు సునీత, శ్రీధర్, స్రవంతి, పెద్దిరాజు, స్రవంతి, గ్రామ ప్రముఖులు ప్రజలు పాల్గొన్నారు.

## భీమారం, మేడిపల్లి మండలాల్లో బీఆర్ఎస్ నిరసన హోరు

### కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

భీమారం/మేడిపల్లి ప్రభాతవార్త :



బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం సాగిస్తున్న రాజకీయ వేధింపులకు నిరసనగా భీమారం, మేడిపల్లి మండలాల్లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. రాష్ట్ర పార్టీ పిలుపులో భాగంగా వివిధ గ్రామాల్లో కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మలను దహనం చేస్తూ పార్టీ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేశారు. మేడిపల్లి మండల కేంద్రంలో మేడిపల్లి మండలంలోని పోరుమల్ల, గూండ్లపల్లి గ్రామంలో పార్టీ శ్రేణులు భారీ ఎత్తున పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కేసీఆర్‌పై తప్పుడు కేసులు, విచారణల పేరుతో రాజకీయ వేధింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రజాక్షేత్రంలో ఎదుర్కోలేకనే కుట్రపూరిత రాజకీయాలకు కాంగ్రెస్ ప్రభుత్వం పాల్పడుతోందని మండిపడ్డారు. భీమారం మండల కేంద్రంతో పాటు భీమారం మండలంలోని మన్నెగూడెం గ్రామంలోనూ రాష్ట్రవ్యాప్త నిరసనలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. కేసీఆర్‌పై జరుగుతున్న రాజకీయ వేధింపులు వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని, రాజకీయ కక్షలు మానుకోవాలని నినాదాలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఒడ్యాడ్‌లో శ్రీ లక్ష్మీనృసింహస్వామి కల్యాణ మహోత్సవం

భీమారం, ప్రభాతవార్త :



భీమారం మండలంలోని ఒడ్యాడ్ గ్రామంలో ఆదివారం శ్రీ లక్ష్మీనృసింహస్వామి కల్యాణ మహోత్సవం, జాతరతో పాటు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారి ఆశీస్సులు పొందారు. కల్యాణ మహోత్సవం సందర్భంగా ఆలయాన్ని పుష్పాలతో అలంకరించగా, ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం జాతరను వైభవంగా నిర్వహించడంతో గ్రామం మొత్తం భక్తి వాతావరణంతో నిండిపోయింది. భక్తులకు నిర్విరామంగా అన్నప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్, ఆలయ కమిటీ సభ్యులు సమన్వయంతో సక్రమంగా నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టడంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# కోరుట్ల వార్త

## శ్రీ లక్ష్మినరసింహ స్వామి ఆలయంలో వైభవంగా రథోత్సవం

మల్యాల /ప్రభాతవార్త



మల్యాల మండలంలోని మానాల నల్లగుట్ట శ్రీ లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో శ్రీ స్వామి వారి కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఆదివారం రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు, మూడు రోజులుగా జరుగుతున్న జాతరలో భాగంగా భక్తులు శ్రీ స్వామివారి సన్నిధికి వచ్చి తమ మొక్కులు చెల్లించుకున్నారు, ఆదివారం ఉదయం ఆలయంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించిన అనంతరం శ్రీ స్వామివారల ఉత్సవ మూర్తులను భక్తులకు దర్శనం కల్పించి, రథోత్సవాన్ని జరిపారు, కార్యక్రమానికి ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ హాజరై శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు, స్థానిక సర్పంచ్ బాల్మూరి పాపారావు, మల్యాల సర్పంచ్ జయ, ఉప సర్పంచ్ వినయ్ , వార్డు సభ్యులు, జాతర ఉత్సవ నిర్వహణ కమిటీ సభ్యులు, పాల్గొన్నారు,

## శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా గరుడ సేవ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



పట్టణంలోని అతి పురాతనమైన ఆలయం శ్రీ వెంకటేశ్వర ఆలయంలో మాఘ పౌర్ణమి పురస్కరించుకొని గరుడసేవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు బీర్నండి నర్సింహా చారి వైదిక నిర్వహణలో శ్రీదేవి, భూదేవి సమేతంగా స్వామివారు గరుడ వాహనంపై పురవీధుల గుండా ఊరేగించగా మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఈ గరుడసేవ కార్యక్రమానికి ఎలుగూరి కిరణ్ శ్వేత దంపతులు కైంకర్య దాతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమం లో ధర్మపురి దేవస్థాన మాజీ చైర్మన్ జువ్వాడి కృష్ణారావు, ఆలయ చైర్మన్ ఎతిరాజం నర్సయ్య, ధర్మకర్తలు నేతి శ్రీనివాస్, కటుకం దివాకర్, కోట గంగాధర్, గొడికె రాములు, చిలువేరి విజయ్ కుమార్, శ్రీమతి చిట్యాల పద్మ, ఈవో ఎం. విక్రమ్ జూనియర్ అసిస్టెంట్ పెడివెల్లి నర్సయ్య, భక్తులు మహిళలు పాల్గొన్నారు.



# కేంద్ర బడ్జెట్‌లో సింగరేణికి మళ్లీ నిరాశే!

**గోదావరిఖని ,ప్రభాతవార్త:**

దేశ ఆర్థిక దిశను నిర్దేశించే కేంద్ర ప్రభుత్వ వార్షిక ఆర్థిక ప్రణాళికలో తెలంగాణకు ఈసారి కూడా తగిన ప్రాధాన్యం లభించలేదన్న అభిప్రాయం బలంగా వ్యక్తమవుతోంది. ముఖ్యంగా సింగరేణి ప్రాంతాల్లో లభ్యమవుతున్న విలువైన ఖనిజ సంపద అభివృద్ధిపై కేంద్రం తీసుకున్న నిరక్ష్య వైఖరి రాజకీయంగా, ఆర్థికంగా తీవ్ర చర్చకు దారి తీసింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.సింగరేణి బొగ్గు ప్రాంతాల్లో బొగ్గుతో పాటు అత్యంత అరుదైన ఖనిజాలు లభిస్తున్నాయన్న విషయం ఇప్పటికే పలుమార్లు వెలుగులోకి వచ్చింది. ఈ ఖనిజాలు భవిష్యత్తులో విద్యుత్ నిల్వలు, ఆధునిక పరిశ్రమలు, శాస్త్ర సాంకేతిక అభివృద్ధికి కీలకంగా మారనున్నాయి. అలాంటి ఖనిజాల అన్వేషణ, వినియోగంపై కేంద్ర ప్రభుత్వం ఆర్థిక ప్రణాళికలో ఎలాంటి ప్రస్తావన చేయకపోవడం తెలంగాణకు తీవ్ర నిరాశ కలిగిస్తోంది. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక ప్రణాళికకు ముందే తెలంగాణ ప్రభుత్వం స్పష్టమైన విజ్ఞప్తులతో కేంద్రాన్ని ఆశ్రయించింది. సింగరేణి ఆధీనంలోని బొగ్గు ప్రాంతాల్లో కొత్త బొగ్గు గనుల గుర్తింపు, తాడిచెర్ల ప్రాంతంలోని రెండో బొగ్గు గనికి తవ్వకాల అనుమతి ఇవ్వాలని కోరింది. ఇవి అమలైతే రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి పెరగడమే కాకుండా వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభించేవి. అయితే ఈ ప్రతిపాదనలపై ఇప్పటివరకు కేంద్రం నుంచి సానుకూల స్పందన లేకపోవడం గమనార్హం. సింగరేణి సంస్థ తెలంగాణకే కాదు, దేశానికే కీలకమైన ప్రభుత్వ రంగ సంస్థ. లక్షలాది కుటుంబాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఈ సంస్థపై ఆధారపడి జీవిస్తున్నాయి. కొత్త గనుల అనుమతులు ఆలస్యం కావడం వల్ల సంస్థ విస్తరణకు ఆటంకం ఏర్పడుతోంది. దీని ప్రభావం చివరకు కార్మికుల భద్రతపై, ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థపై పడే అవకాశముందని నిపుణులు చెబుతున్నారు.దేశంలో సమాఖ్య వ్యవస్థ ఉందని కేంద్ర ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, రాష్ట్రాల అవసరాల విషయంలో సమాన న్యాయం జరగడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. తెలంగాణ వనరులు దేశ అభివృద్ధికి ఉపయోగపడే సామర్థ్యం ఉన్నప్పటికీ, వాటి అభివృద్ధికి కేంద్రం సహకరించకపోవడం వివక్షగా మారుతోందన్న భావన వ్యక్తమవుతోంది. ఇది కేంద్ర–రాష్ట్ర సంబంధాల్లో అనవసర ఉద్రిక్తతలకు దారి తీస్తుందన్న ఆందోళన కూడా వ్యక్తమవుతోంది. కేంద్ర నిర్ణయాల కోసం నిరీక్షించడం కంటే రాష్ట్రం తన హక్కుల కోసం మరింత బలంగా పోరాటం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. సింగరేణి సంస్థ పరిరక్షణ, ఖనిజ సంపద వినియోగం అంశాలను జాతీయ ప్రాధాన్యంగా మార్చేందుకు రాజకీయంగా, పరిపాలనపరంగా ఒత్తిడి పెంచాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో వెనకడుగు వేయబోమన్న సంకేతాలను భట్టి విక్రమార్క వ్యాఖ్యలు స్పష్టం చేస్తున్నాయి.కేంద్ర ఆర్థిక ప్రణాళికలో తెలంగాణకు తగిన ప్రాధాన్యం దక్కలేదన్న భావన మరింత బలపడుతోంది. సింగరేణి ప్రాంతాల్లోని ఖనిజ సంపద అంశం కేవలం రాష్ట్ర సమస్య మాత్రమే కాదు, దేశ భవిష్యత్తుతో ముడిపడి ఉన్న విషయం. ఈ వాస్తవాన్ని కేంద్రం ఎంత త్వరగా గుర్తిస్తే అంత మంచిదన్నది విశ్లేషకుల అభిప్రాయం. లేదంటే, తెలంగాణ తన హక్కుల కోసం మరింత గట్టిగా స్వరం వినిపించక తప్పదన్న సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

---

## కాంగ్రెస్‌ది అవినీతి పాలన

### -ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

**ప్రభాతవార్త కోనారావుపేట:**



కాంగ్రెస్ ది అవినీతి పాలనను కప్పిపుచ్చడానికి కేసీఆర్ పై నోటీసులు అని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడుమల్యాల దేవయ్య అన్నారు ఆదివారం మండల కేంద్రంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారుతె ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఆ వైఫల్యాలనుకప్పిపుచ్చుకోవడానికి, ప్రజల దృష్టిని మళ్లించడానికే కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులపై అక్రమ కేసులు, కక్ష సాధింపు చర్యలకుపాల్పడుతున్నారని మండిపడ్డారు. బొగ్గు స్కామ్ వంటి పాత అంశాలను తెరపైకి తెచ్చి భయపెట్టాలని చూడటం అవివేకమని అన్నారు.వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని, వేములవాడ మున్సిపల్ పీఠంపై బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సెస్ వైస్ ఛైర్మన్ దేవరకొండ తిరుపతి సర్పంచులు మంథని సంతోష్ బొజ్జం మల్లేశం స్వామి దాసు నాయకులు గోపు పరశురాములు భూమిరెడ్డి శ్రీనివాస్ కాసర్ల రాజు ప్రభాకర్ రెడ్డి గొట్టే లక్ష్మణ్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

---

## సార్వత్రిక విద్యకు దూరంగా బడ్జెట్ కేటాయింపులు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



కేంద్ర బడ్జెట్‌లో విద్యారంగానికి కేటాయింపులు సార్వత్రిక విద్యా సాధన లక్ష్యానికి దూరంగా ఉన్నాయని టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తిరుకోవెల శ్యామ్ సుందర్, అంబటి భుమేశ్వర్ పేర్కొన్నారు.గత సంవత్సరం 1,28,650 కోట్లు కెటాయించగా ఈ సంవత్సరం 1,39,289 కోట్లు కేటాయించారు. అంకెల్లో స్వల్ప పెరుగుదల ఉన్నప్పటికీ మొత్తం బడ్జెట్ దామాషాలో తక్కువగానే ఉంటుంది. పెరిగిన ధరలతో పోలిస్తే మధ్యాహ్నం భోజనం, సమగ్ర శిక్ష కు కెటాయించిన బడ్జెట్ ఏమాత్రం సరిపోదు. జాతీయ విద్యా కమీషన్ సిఫారసు చేసిన విధంగా బడ్జెట్లో 10 శాతం, జిడిపిలో 6శాతం కేటాయింపుకు అందనంత దూరంలో ప్రస్తుత కేటాయింపులు ఉన్నాయి.

## కేసీఆర్‌పై కుట్రలు ఆపాలి జాబితాపూర్‌లో బీఆర్ఎస్ శ్రేణులు నిరసన

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు పై రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును నిరసిస్తూ జగిత్యాల మండలం రూరల్ జాబితాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ శ్రేణులు ఆదివారం భారీ నిరసన చేపట్టారు.ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ గ్రామంలో ఆందోళన నిర్వహించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ,పదేళ్ల కాలంలో తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలిపిన అపర భగీరథుడు కేసీఆర్ అని కొనియాడారు.అలాంటి నేతపై ఫోన్ ట్యాపింగ్ వంటి కేసుల పేరుతో ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణను అడ్డం పెట్టుకుని ఇబ్బందులకు గురిచేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయంగా ఎదుర్కోలేక, కక్షపూరిత కుట్రలకు పాల్పడుతోందని వారు ధ్వజమెత్తారు. కేసీఆర్‌పై సాగుతున్న అక్రమ విచారణను తక్షణమే నిలిపివేసి,రాజకీయ కుట్రలు మానుకుని ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై దృష్టి సారించాలి అన్నారు కేసీఆర్‌ను ఇబ్బంది పెట్టాలని చూస్తే రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చిత్తరి స్వప్నశ్రీనివాస్,గ్రామ శాఖ అధ్యక్షులు జెలందర్, ముఖ్య నాయకులు సూర్యప్రకాష్, రాజేంద్రప్రసాద్,సురేష్,రంజిత్,వినోద్,మలేషం, వినయ్, శేఖర్, మధు,ప్రసాద్,సతీష్,ప్రశాంత్, సంతోష్,సాయి,ప్రశాంత్ ,పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ కార్యకర్తలు,అనుబంధ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



## బీర్‌పూర్ శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి

### ఘన స్వాగతం పలికిన ఆలయ పాలకవర్గం ,అధికారులు, అర్చకులు

**బీర్‌పూర్ ప్రభాత వార్త:**



జగిత్యాల జిల్లా బీర్ ఫోర్ మండలంలో ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ లక్షీ మ్రనర సింహస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి మరియు వారి కుమారుడు రాంచంద్ర రెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పాలకవర్గం అధి కారులు అర్చకులు జీవన్ రెడ్డికి ఆయన కుమారుడికి మేళతాళాలతో మంత్రో చ్చారణతో ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు పాల్గొ న్నారు.అర్చకులు స్వామి వారి తీర్థ, ప్రసాదాలు అందజేసి, ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీర్పూర్ మండల కాంగ్రెస్ కార్యకర్తలు జీవన్ రెడ్డి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుడు చెదలు రాజు తండ్రి మృతి

### పరామర్శించిన దావ వసంత సురేష్

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**



జగిత్యాల మండలం రూరల్ వెల్దుర్తి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు చెదలు రాజు తండ్రి రాజి రెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించారు.ఈ విషయం తెలుసుకున్న జిల్లా తొలి జడ్పీ ఛైర్‌పర్సన్ దావ వసంత సురేష్ ఆదివారం రోజున వారి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆనంద్ రావు, మాజీ సర్పంచ్ బుర్ర ప్రవీణ్ గౌడ్, ఉప సర్పంచ్ శేఖర్ పాల్గొన్నారు. అలాగే వార్డు సభ్యులు కొత్తపెల్లి సందీప్, చెదల రమేష్ మరియు బిఆర్ఎస్ నాయకులు కొలగాని రాంకిషన్, ములాసపు గంగారెడ్డి, మెన్నెని శ్రీనివాస్ రావు, కుసరి మల్లారెడ్డి, గడ్డం శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాంబాబుపై చర్యలు తీసుకోవాలి

**చందుర్తి ప్రభాతవార్త:**

తెలుగు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైసిపి నాయకులు అంబటి రాంబాబు పై కఠిన చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ కరీంనగర్ పార్లమెంట్ హడ్ హాక్ కమిటీ మెంబర్ గడ్డం రణధీర్ రెడ్డి అన్నారు.24గంటలు తెలుగు ప్రజలకు అందుబాటులో ఉంటూ తెలుగు నేలను భారతదేశంలో అగ్రభాగంలో నిలబెట్టాలని చూస్తున చంద్రబాబు మీద ఇలాంటి అసభ్యంగా ప్రవర్తించడం సిగ్గుచేటన్నారు, ఇలా ఎవరైనా వ్యవహిరిస్తే టీడీపీ కార్యకర్తలు ఊరుకునే పరిస్థితి ఉండదన్నారు, ఇప్పటికైనా అంబాటి రాంబాబు చంద్రబాబుకు బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు.

## మహాశివరాత్రి జాతరను విజయవంతం చేద్దాం

### ఆలయ ఉద్యోగులకు ఈవో ఎల్. రమాదేవి పిలుపు

**వేములవాడ, ప్రభాతవార్త:**

సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో త్వరలో జరగనున్న మహాశివరాత్రి జాతర ఏర్పాట్లపై ఆలయ ఈవో శ్రీమతి ఎల్. రమాదేవి ఆదివారం ఆలయ ఉద్యోగులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ నెల ఫిబ్రవరి 14 నుండి 16, 2026 వరకు మూడు రోజుల పాటు జరగనున్న ఈ మహాజాతరకు రాష్ట్రం నలుమూలల నుండి లక్షలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున, అందరికీ స్వామివారి దర్శనం సజావుగా జరిగేలా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆమె ఆదేశించారు. ముఖ్యంగా ఇటీవల ముగిసిన సమ్మక్క సారలమ్మ జాతర సమయంలో ఆలయ సిబ్బంది అందరూ ఎంతో సమన్వయంతో పనిచేసి, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా వేడుకలను విజయవంతం చేసిన తీరును ఈవో ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. అదే స్ఫూర్తితో మరియు అనుభవంతో రాబోయే మహాశివరాత్రి జాతరను కూడా మరింత సమర్థవంతంగా నిర్వహించాలని కోరారు. భక్తుల సౌకర్యాలే పరమావధిగా ప్రతి ఉద్యోగి తమకు కేటాయించిన విభాగాల్లో అత్యంత బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. క్షేత్ర స్థాయిలోని సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, రాజన్నను దర్శించుకోవడానికి వచ్చే భక్తులు సంతృప్తిగా తిరిగి వెళ్లేలా అందరూ సమిష్టిగా పనిచేసి ఈ జాతరను విజయవంతం చేయాలని ఈవో ఎల్. రమాదేవి పిలుపునిచ్చారు.



# కాంగ్రెస్ ప్రభుత్వ వేధింపులు ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు

**కేసీఆర్ పై రాజకీయ వేధింపులకు నిరసనగా**

**బిఆర్ఎస్ శ్రేణుల భారీ బైక్ ర్యాలీ.**

**బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు.**





**మెట్ పల్లి,ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి, భారత రాష్ట్ర సమితి అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ను సిట్ విచారణకు పిలవడం ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న రాజకీయ కక్ష సాధింపు చర్య అని, కాంగ్రెస్ ప్రభుత్వం వేధింపులు ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అని జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిరసనగా ఆదివారం మెట్పల్లి పట్టణంలో బిఆర్ఎస్ శ్రేణులు భారీ బైక్ ర్యాలీని నిర్వహించారు. అనంతరం విద్యాసాగర్ రావు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, దశాబ్ద కాలం పాటు అభివృద్ధి పథంలో నడిపించిన మహోన్నత నాయకుడు కేసీఆర్ పై అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులకు గురిచేయాలని చూడటం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు అని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పి పుచ్చు కోవడానికి, ప్రజల దృష్టిని మళ్లించడానికే ఇటువంటి కుట్రలకు తెరలేపిందని ఆయన విమర్శించారు. తెలంగాణ ప్రజల గుండెల్లో ఉన్న కేసీఆర్ ని ఇబ్బంది పెట్టాలని చూస్తే బిఆర్ఎస్ శ్రేణులు చూస్తూ ఊరుకోరని, ప్రభుత్వ అప్రజాస్వామిక విధానాలపై పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. కాగా మెట్పల్లి పట్టణ ప్రధాన వీధుల గుండా సాగిన ఈ నిరసన ర్యాలీ, అనంతరం శాస్త్రి చౌరస్తాలో జాతీయ రహదారి పై బైటయించి ధర్నా నిర్వహించారు. ఈకార్యక్రమలో బిఆర్ఎస్ నాయకులు మారు సాయిరెడ్డి, పూదరి సుధాకర్ గౌడ్, బంగారుకాళ్ళ కిషోర్, అంగడి పురుషోత్తం, భీమనాతి సత్యం, గజం రవి, మొరపు తేజ, సోమిడి రఘు, జిమ్ జావిద్ తదితరులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్యే సంజయ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరికలు

**మెట్‌పల్లి,ప్రభాతవార్త:**



పట్టణంలోని 8వ వార్డుకు చెందిన దీవకొండ మానస-విష్ణు వర్ధన్ తమ వార్డు సభ్యులు, అనుచరులతో కలిపి సుమారు 40 మందితో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ సమక్షంలో ఆదివారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పార్టీలో చేరిన వారందరికీ పార్టీ కండువా కప్పి హృదయపూర్వకంగా ఆహ్వానించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలే ప్రజలను ఆకర్షిస్తున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రజలు తీవ్రంగా నిరాశ చెందుతున్నారని, బీఆర్ఎస్ పార్టీ మాత్రమే మెట్‌పల్లి పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లగలదని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు డాక్టర్ రాణవేణి సత్యనారాయణ, మారు సాయిరెడ్డి, జరుపుల రాయల్, కుందేళ్ల మురళి, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## తెలంగాణ బిసివై పీఏసీ సభ్యుడిగా సాయికృష్ణ యాదవ్ నియామకం

**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:**



భారత చైతన్య యువజన పార్టీ (బిసివై) తెలంగాణ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) సభ్యుడిగా జగిత్యాల జిల్లాకు చెందిన న్యాయవాది శ్రీ గుయ్యా సాయికృష్ణ యాదవ్‌ను ఆదివారం నియమించారు. పార్టీ పట్ల ఆయన చూపుతున్న అంకితభావం, క్షేత్ర స్థాయిలో ప్రజలతో కలిగిన బలమైన సంబంధాలను గుర్తించిన బిసివై పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ బోడె రామచంద్ర యాదవ్ ఈ పదవిని కేటాయించారు. ఈ నియామకంపై సాయికృష్ణ యాదవ్ సంతోషం వ్యక్తం చేస్తూ, తనపై నమ్మకం ఉంచి పీఏసీ సభ్యుడిగా అవకాశం కల్పించిన పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ రామచంద్ర యాదవ్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు, ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. పార్టీ విధానాలు, కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారిని చైతన్యవంతులను చేయడమే తన ప్రధాన లక్ష్యమని సాయికృష్ణ యాదవ్ స్పష్టం చేశారు.

## 10వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థిగా మారంగుల రమేష్

### కార్పొరేటర్‌గా బలపరిచిన పార్టీ అధిష్టానం



**గోదావరిఖని ,ప్రభాతవార్త:** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 10వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థిగా మారంగుల రమేష్‌ను పార్టీ అధిష్టానం అధికారికంగా బలపరిచింది. కార్పొరేషన్ ఎన్నికల్లో పార్టీ తరఫున ఆయన బరిలోకి దిగనున్నారు. పార్టీ నిర్ణయంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. మారంగుల రమేష్‌కు స్థానికంగా మంచి గుర్తింపు ఉండటంతో పాటు, పార్టీ కార్యక్రమాల్లో క్రియాశీలకంగా పాల్గొంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి ముందుండేవారిగా పేరుంది. డివిజన్‌లో కాంగ్రెస్‌ను బలోపేతం చేయడమే లక్ష్యంగా పార్టీ అధిష్టానం ఈ నిర్ణయం తీసుకున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ.. డివిజన్‌లో పార్టీ విజయానికి మారంగుల రమేష్ సమర్థుడని, ప్రజలతో సన్నిహిత సంబంధాలు కలిగి ఉండటమే ఆయన బలమన్నారు. అభివృద్ధి, సంక్షేమమే అజెండాగా ఎన్నికల్లో ప్రజల ముందుకు వెళ్తామని తెలిపారు. టికెట్ ఖరారుతో 10వ డివిజన్ కాంగ్రెస్ కార్యకర్తలు సంబరాలు నిర్వహించారు. పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరై మారంగుల రమేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ జెండాను డివిజన్‌లో ఎగురవేయడమే లక్ష్యంగా పనిచేస్తామని కార్యకర్తలు ధీమా వ్యక్తం చేశారు.

## బ్రిఆర్ఎస్ ఆధ్వర్యంలో సీఎం దిష్టి బొమ్మ దహనం

**మెట్ పల్లి,ప్రభాతవార్త:**



బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కి సిట్ నోటీసులు ఇచ్చిన విషయమై మండలంలోని జగ్గసాగర్ గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా మాజీ ఎంపీపీ మారు సాయి రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా కేసీఆర్, బిఆర్ఎస్ పార్టీ పైన బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని, ఈవిషయాన్ని యావత్ తెలంగాణ ప్రజలు అన్ని గమనిస్తున్నారన్నారు. తెలంగాణ తెచ్చి, స్వరాష్ట్రాన్ని బంగారు తెలంగాణ గా రూపొందించిన నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు, రానున్న మున్సిపల్ ఎన్నికలలో ప్రజలు తమ ఓటుతో ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు ముదాం నర్సింలు, నాయకులు డాకురి వెంకటేష్, పిడుగు శ్రీను, అంజయ్య ,కుమార్, చిన్నరెడ్డి, జైడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసర సమయంలో రక్తదానం చేసిన యువకుడు.

**మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త :**



కోరుట్ల పట్టణంలోని శివసాయి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న పెద్ద గంగు అను మహిళ ప్రమాదవశాత్తు గాయపడగా అత్యవసర చికిత్స నిమిత్తం బి పాజిటివ్ రక్తం అవసరం అని పేషెంట్ కుటుంబ సభ్యులు డోనర్ కోసం వెతుకుతూ మెట్పల్లి పట్టణంలోని సామాజిక సేవకులు వన్నెల శ్రీనివాస్, ఎనుగందుల ఉదయ్ కుమార్ లను ఆదివారం సంప్రదించగా శాశ్వత రక్తదాత, సామాజిక సేవకుడు మిట్టపెల్లి రామ్మోహన్ (రాము)ను సంప్రదించగా రామ్మోహన్ వెంటనే స్పందించి బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్తం ఇవ్వడం జరిగింది. అత్యవసర సమయంలో రక్తదానం చేసిన మిట్టపెల్లి రామ్మోహన్ ను బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, యువజన సంఘాల సభ్యులు, పేషెంట్ బంధువులు, స్నేహితులు అభినందించారు.

## మైసమ్మ చెరువుకు నీటి విడుదల

**రైతుల ఆశలకు ఊపిరి పోసిన నాయకత్వం ..**

**చొప్పదండి భగీరథుడు ఎమ్మెల్యే సత్యం: సర్పంచ్ జీవన్ రెడ్డి**

**కొడి మ్యాల, ప్రభాతవార్త:** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని మైసమ్మ చెరువుకు నారాయణపూర్ చెరువు నుంచి నీటిని విడుదల చేయడం ఈ ప్రాంత రైతులకు ఊరట కలిగించే కీలక పరిణామంగా నిలిచింది. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చొరవతో ఈ సాగునీటి చర్య అమలు కావడంతో రైతాంగంలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి, గంగమ్మ తల్లికి చీర, పసుపు, కుంకుమ, పూలు సమర్పించారు. కొడిమ్యాల సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరం జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం జీవన్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రైతులు నీటి కోసం రోడ్లెక్కి పోరాడాల్సిన దుస్థితి ఉండేదని అన్నారు. రైతుల అవసరాలను ప్రత్యక్షంగా తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తున్న నాయకుడిగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నిలిచారని పేర్కొన్నారు. గత రెండేళ్లుగా సాగునీరు సకాలంలో అందడం రైతుల పంటలకు జీవం పోస్తోందని, ఈ ప్రాంత సాగునీటి అభివృద్ధికి ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ చూపడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్యాల మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు కొండూరి రాజేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలివేరి నారాయణ గౌడ్, మండల సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు కడారి మల్లేశం, సర్పంచులు నేరెళ్ల మహేష్, రాజశేఖర్ రెడ్డి, ఏనుగుల తిరుపతి, సామంతుల గంగవ్వ, పీట్ల శేఖర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గాజుల అజయ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వినోద్ రెడ్డి నాయకులు మ్యాకల మల్లేశం, రాఘవ రెడ్డి, రాజమల్లు, రాజనర్సు, గుమ్మడిదారి వెంకటి, విలాసాగరం కుంటయ్య, హుస్సేన్, గంగయ్య, పర్లపల్లి ప్రసాద్, రాజ్ కుమార్, గుర్రం ప్రవీణ్, తోకల శ్రవణ్, అజయ్, సంతోష్, తిరుపతి రెడ్డి, భరత్, చిలువేరీ ప్రసాద్, పాశవు కిషన్ రెడ్డి, మహంకాళి గంగయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు వెంకీ సోమ, విజయ్, శ్రీను, రంజిత్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.



# రాజకీయ కక్షతోనే కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు







**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**
రాజకీయ కక్షతోనే కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ పై చర్యలకు పాల్పడుతుందని బి ఆర్ ఎస్ నాయకురాలు తుల ఉమా ఆరోపించారు . ఆదివారం కేటీఆర్ పిలుపు మేరకు జిల్లా కేంద్రంలో నల్లజెండాలు, నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. అనంతరం రగుడు జంక్షన్ వద్ద, నేతన్న చౌరస్తాలో దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధకుడు, బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సిట్ నోటీసులు ఇచ్చి తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసినట్లున్నారు. ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే కెసిఆర్ లక్ష్యంగా చేసుకుని సిట్ నోటీసుల పేరుతో వేధింపులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాన్ని అణిచివేయాలన్న ప్రయత్నాలు సహించబోమని హెచ్చరించారు. రానున్న రోజుల్లో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బొల్లి రామ్మోహన్, జిందం కళ, అరుణ, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల వార్త



## నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

### ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

**సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :**



జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఒక ప్రకటనలో తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుండి వినతులను స్వీకరించే ప్రజావాణి కార్యక్రమాన్ని మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రద్దు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమం రద్దయిన విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని సూచించారు. ఎన్నికల కోడ్ ముగిసేంతవరకు ప్రజావాణి కార్యక్రమము ఉండదని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్పష్టం చేశారు.

## *చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలి*

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలు సిగ్గు చేటని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి దామెర సత్యం డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ మాట్లాడిన భాష అత్యంత హేయమైనది విమర్శించారు. బాధ్యతా యుతమైన పదవిలో పనిచేసిన వ్యక్తి ఇలాంటి బూతు పురాణం అందుకోవడం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు అని అన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి కి అంబటి రాంబాబు క్షమాపణ చెప్పాలని లేని పక్షములోతీవ్ర పరిణామం తప్పదని సత్యం డిమాండ్ చేశారు.

# విచారణంటే భయమెందుకు : కాంగ్రెస్ మండల టోనీ..

**తంగళ్ళపల్లి,ప్రభాతవార్త:**
తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని మండేపల్లి చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి మండల కాంగ్రెస్ నాయకులు ఆదివారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ, కాంగ్రెస్ యూత్ జిల్లా ఉపాధ్యక్షుడు మునిగల రాజు లు మాట్లాడుతూ విచారణ అంటే బిఆర్ఎస్ నేతలకు భయమెందుకు అని ప్రశ్నించారు. సంక్షేమ పథకాల్లో దోపిడీ చేసి కోట్లకు పడగలెత్తింది వాస్తవం కాదా అని అన్నారు. ఆధారాలు ఉన్నాయి కాబట్టే విచారణకు పిలిచారు, ఏం తప్పు చేయకపోతే భయమెందుకు అని విమర్శించారు. ప్రతిపక్ష పార్టీగా ప్రశ్నించాలీ కానీ గుండాల్లాగా వ్యవహరించడం సరికాదు అని మండిపడ్డారు. రాష్ట్రాన్ని దోపిడీ చేసి క్యాడర్ ను అడ్డుపెట్టుకొని అల్లకల్లోలం చేయడం మూర్ఖత్వం అని అన్నారు. కాంగ్రెస్ నేత పై బిఆర్ఎస్ నేతల దాడి చేయడం



అమానుషమని అన్నారు. దాడి చేసిన వారిపై పోలీస్ శాఖ చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అల్లకల్లోలం సృష్టించలనే ఉద్దేశ్యంతోనే బిఆర్ఎస్ నాయకులు దాడులకు దిగుతున్నారని ఫైర్ అయ్యారు. ఎక్కడ ఏ అవాంఛనియా సంఘటన జరిగిన కేటీఆర్ బాధ్యత వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, పలువురు సర్పంచులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులుగా శ్రీనివాసరెడ్డి

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త:**



మండలములోని వల్లంపట్ల గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గా ఆళ్ళ శ్రీనివాస్ రెడ్డి ఆదివారం ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. మానకొండూర్ శాసనసభ్యులు కవ్వంపెల్లి సత్యనారాయణ చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. ఈ కార్యక్రమంలోఏ ఎం సి వైస్ ఛైర్మన్ ఎలగందుల ప్రసాద్, సర్పంచ్ నేరెళ్ళ విజయ్, మాజీ ఎంపీపీ రమణారెడ్డి, మాజీ ఎంపీటీసీ ఎలగందుల బాలయ్య, మాజీ ప్యాక్స్ ఛైర్మన్ గజ్జెల రాజశేఖర్, అనిల్, మల్లయ్య, కరుణాకర్ రెడ్డి, అనుపట్ల రవి, ఆంజనేయులు పాల్గొన్నారు.

## వంతడుపులలో ప్రజా వైద్య శిబిరం

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త:**మండలములోని వంతడుపుల గ్రామ పంచాయతీ ఆవరణలోఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వ హించారు. సర్పంచ్ మర్కాడి లావణ్య రవి అధ్యక్షతన కరీంనగర్ సుప్రీం హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వ హించిన శిబిరానికి దాదాపు 250 మందికి పలు రకాల పరీక్షలు చేశారు. అవసరమున్న వారికి ఉచిత మందులు అందించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ వైద్యులు డాక్టరు సిరవేణి తిరుపతి మాట్లాడుతూ ఆరోగ్యానికి ప్రజలు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టరు ద్యావ రాంరెడ్డి, హాస్పిటల్ సిబ్బంది, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త:**



రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు సిట్ పేరుతో ప్రభుత్వం నోటీసులివ్వడాన్ని నిరసిస్తూ ఆదివారం బి ఆర్ ఎస్ నాయకులు ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం చేశారు. మండల అధ్యక్షులు నర్సింహా రెడ్డి ఆధ్వర్యంలోమండల బస్ స్టాండ్ ఆవరణలో, మరియు వల్లంపట్ల గ్రామములోదహనం చేశారు. కక్ష పూరితంగా ఫోన్ ట్యాపింగ్ పేరుతో నోటీసులు అంటించడం సిగ్గు చేటు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ ఛైర్మన్ వేణు, నాయకులు రవీందర్ రెడ్డి, గొడుగు తిరుపతి, శ్రీనివాస్, రాములు, లక్ష్మారెడ్డి, కె వి ఎన్ రెడ్డి, అనిల్, కొమురయ్య, సాదుల్, ప్రశాంత్, రాగటి రమేష్, నరేష్, వెంకన్న ఉన్నారు.

## ఛత్రపతి శివాజీ విగ్రహ ప్రతిస్థాపనకు ప్రత్యేక పూజ

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త:**



మండలములోని వల్లంపట్ల గ్రామ కూడలి వద్ద నిర్మించబోయే ఛత్రపతి శివాజీ మహారాజు విగ్రహ ప్రతిస్టాపనకు ఆదివారం ప్రత్యేక పూజ నిర్వహించారు. గ్రామహిందూ వాహిని కమిటీ ఆధ్వర్యంలోనారికెలా పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలోకమిటీ అధ్యక్షులు నాయిని పర్శురాములు, సర్పంచ్ నేరెళ్ల విజయ్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ ప్రసాద్, మాజీ సర్పంచ్ కేతిరెడ్డి అనసూర్య నర్సింహా రెడ్డి, వార్డు సభ్యులు, కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అందుబాటులోకి యూరియా యాప్

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**
గంభీరావుపేట మండలంలో ఆదివారం సాయంత్రం నుండి యూరియా యాప్ అందుబాటులోకి వచ్చినట్లు మండల వ్యవసాయ అధికారి సల్లావుద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇకపై ఎవరైన రైతులు యూరియా కొనుగోలు చేయాలనుకుంటే ఖచ్చితంగా ఎరువుల యాప్ ద్వారానే తమకు కావాల్సిన యూరియా సంచులు ముందస్తుగా బుకింగ్ చేసుకోవాలన్నారు. ఈ యాప్ ద్వారా జిల్లాలోని ప్రబుత్వ, ప్రైవేట్ డీలర్ వద్ద ఉన్న మొత్తం యూరియా స్టాకు కనబడుతుందని తెలిపారు. రైతులు తమకు నచ్చిన మండలం, ఇతర మండలంలోని డీలర్ల నందు యూరియా కొనగోలు చేయవచ్చునని సూచించారు. ఇట్టి యాప్ కు సంబంధించి సంబంధిత డీలర్ లేద ప్యాక్స్ సహాకార సొసైటీ సలహా కేంద్రం వద్ద యాప్ కు సంబంధించి ఒక వ్యక్తిని కేటాయించడం జరిగిందని తెలిపారు. ఇట్టి అవకాశాన్ని మండలంలోని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. యాప్ లింకు గూగుల్ గ ప్లే స్టోర్ నందు లభించనున్నట్లు పేర్కొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ స్మరణ





జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లాలో కేంద్రంలో ఆదివారం ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్, హైదరాబాద్ కార్యవర్గసభ్యుడు, డిక్కి జిల్లా కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో ఆదివారం రోజు ఉదయం 9.30 గం. లకు డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి . బోనగిరి దేవయ్య, ఎస్ ఎ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, జగిత్యాల, రాష్ట్ర కార్యదర్శి తెలంగాణ ప్రాంతీయ ఉపాధ్యాయుల సంఘం(టి పి యు ఎస్ టి ఎ పి ఎ ఎస్) పూల మాలతో నివాళ్లు అర్పించి సేవలను స్మరించారు. అంబేద్కర్ దేశానికి అందించిన అమూల్యమైన సేవలు, సమానత్వం, న్యాయం సామాజిక సంస్కరణలో వారి ఆలోచనలు, ఆశయాలను, ఆదర్శల ద్వారా భవిష్యత్ తరాలు స్ఫూర్తి పొందటంతో పాటు స్మరించుకోవాలని కార్యక్రమం ప్రతి ఆదివారం నిర్వహిస్తున్నామని నల్ల శ్యామ్ తెలిపారు. అంబేద్కర్ గురించి విస్తృతంగా తెలుసుకొనుటకు స్వచ్ఛందంగా ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఇట్టి కార్యక్రమం అందరూ హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాట్లాడుతూ.... భారత దేశ భవిష్యత్ ముఖ చిత్రాన్ని రాజ్యాంగం ద్వారా బాబా సాహెబ్ ఆవిష్కరించారాని అన్నారు. స్వతంత్ర భారతవానికి బడుగు బలహీన వర్గాలు, రాజకీయ, పౌర హక్కులు, రక్షణలు అన్ని సమగ్రంగా పొందుపరిచారాని పేర్కొన్నారు. అగ్రరాజ్యంగా పిలువబడే అమెరికా లాంటి దేశాల్లో తీవ్రమైన రాజకీయ అనిచ్చితి ఉన్నా మన దేశంలో బలమైన సమాఖ్య వ్యవస్థను దూర దృష్టితో ఏర్పారచారని అన్నారు. అంబేద్కర్ బహుజనులు, దళిత, సబ్బండా వర్గాలకు జాతి నాయకుడు అని కొనియాడారు. కార్యక్రమం నిర్వాహకులు నల్ల శ్యామ్ కి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియాఅంబెద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల నారాయణ పెన్షనర్ సంఘం జగిత్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి కంటి అంజయ్య తెలంగాణ శక్తి ఎడిటర్ అనంతల కాంతారావు ఎస్సీ ఎస్టీ ఉద్యోగస్తుల సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ అంబేద్కర్ సంఘం జిల్లా సీనియర్ నాయకులు ధూమాల గంగారం సుంకరపల్లి అశోక్ నల్ల సురేష్ మాజీ సర్పంచ్ దాసరి లచ్చయ్య దాసరి ప్రవీణ్ రాగం రమేష్ కలబంద వెంకటి ఎస్ రాజేందర్ పదేగల లక్ష్మణ్ అంబేద్కర్ సంఘం జిల్లా కార్యదర్శి గజ్జల రాజు బొల్లం ప్రభాకర్ సురేష్ బిట్ల ప్రకాష్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు

# వైభవంగా లక్ష్మీ సరస్వతి హవనం

### -మాతలచే సామూహిక అఖండ లలిత సహస్రనామ స్తోత్ర పారాయణం

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:



జగిత్యాల రూరల్ మండలం పొలాసలోని108 శ్రీ చక్ర సహిత

లలితమాత ఆలయంలో లలితమాత జయంతి సందర్భంగా శ్రీ లలితా మూలమంత్ర సహిత లక్ష్మీ సరస్వతీ హవనయజ్ఞ కార్యక్రమాన్ని ఆదివారం వైభవంగా నిర్వహించారు. లలితమాత ఆలయ సేవా ట్రస్టు సభ్యులు, ఆలయ ఫౌండరి ట్రస్టీ చైర్మన్ చెల్లం స్వరూప ఆధ్వర్యంలో108 శ్రీ చక్ర సహిత శ్రీ లలితామాత ఆలయంలో ఆదివారం మాఘ శుద్ధ పౌర్ణమినీ పురస్కరించుకొని ఐదుగురు దంపతులు పాల్గొనగ యజ్ఞం నిర్వహించారు. బ్రహ్మశ్రీ తీగుళ్ల విష్ణుశర్మ శాస్త్రోక్తంగా పూర్ణాహుతి చేసి యజ్ఞకార్యక్రమాన్ని ముగించారు. లోక కళ్యాణార్థమై పౌర్ణమి సందర్భంగా ఉదయం 8 గంటలక నుండి సాయంత్రం వరకు మహిళలు లలితసాహస్రనమా పారాయణం గావించగా, ఉదయం పూట శ్రీ చక్రాలకు మహిళలు కుంకుమార్చన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సాయంత్రం ఆలయంలో నక్షత్ర హారతి, దీపాలంకరణ చేశారు. మాఘ మాసంలో జరుపుకొనే మొదటి పండగ పోచమ్మ తల్లికి చలి బోనం సమర్పిస్తారు. అందులో భాగంగానే జగిత్యాల పట్టణంలోని పోచమ్మవాడలోని పోచమ్మతల్లికి రాత్రి వండిన బోనాన్ని ఉదయమే మహిళలు చలి బోనంగా సమర్పించి కుటుంబాలను చల్లంగా చూడాలని బిసి సంక్షేమ సంఘం మహిళా రాష్ట్ర నాయకురాలు దాసరి రజని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో మార రాజేశం, చెల్లం సత్తయ్య, సతీష్, రాజేష్, మహేందర్, పాంపట్టి సులోచన, ఉటూరి కళ్యాణి, పెద్ది అశ్విని, శ్రీదేవి, ఉటూరి అర్చన, భక్తులు, మాతలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ నిరసన కార్యక్రమాలు

రాయికల్ ప్రభాతవార్త:



కేసీఆర్ పై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న రాజకీయ వేధింపులకు నిరసనగా రాయికల్ మండల మరియు పట్టణ శాఖ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించి మరియు మండలంలోని రామాజీపేట , ఇటిక్యాల, కట్కాపూర్, చింతలూరు, మూటపల్లి, కొత్తపేట, సింగా రావుపేట్ మిగతా అన్ని గ్రామాలలో నిరసన కార్యక్రమాలు నిర్వహించి, సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు ఈ సందర్భంగా రాయికల్ మండల అధ్యక్షులు బర్కం మల్లేష్ గారు మాట్లాడుతూ.. కేసీఆర్ ని సిట్ విచారణకు పిలవడం అనేది పూర్తిగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న రాజకీయ కక్ష సాధింపు చర్య అని తీవ్రంగా ఖండించారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలిపిన కేసీఆర్ ప్రజాదరణను తట్టుకోలేకే కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి నిరంకుశ, ప్రతీకార రాజకీయాలకు పాల్పడుతోం దన్నారు. ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఎన్నికల్లో ఎదురైన పరాభవాన్ని కప్పిపుచ్చుకోవడానికి బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు, నోటీసులతో భయభ్రాంతులకు గురి చేస్తోందని విమర్శించారు. ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, అధికార దుర్వినియోగానికి పరాకాష్ట అని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ పాలనకు, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు నిరంతరం పోరాటం చేస్తాయని హెచ్చరించారుకేసీఆర్ పై జరుగుతున్న రాజకీయ వేధింపులను తెలంగాణ ప్రజలు ఎప్పటికీ క్షమించరని, తగిన సమయంలో కాంగ్రెస్‌కు గట్టి బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు.. ఈ నిరసన కార్యక్రమంలో భారీ సంఖ్యలో మండల గ్రామాల అధ్యక్షులు మరియు పట్టణ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు.

# విద్యారంగాన్ని నిరాశపరిచిన బడ్జెట్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 202627 బడ్జెట్ అటు విద్యా రంగాన్ని, ఇటు మధ్యతరగతి వేతన జీవులను తీవ్ర నిరాశకు గురిచేసిందని తెలంగాణ రాష్ట్ర టీచర్ ఫెడరేషన్ టి ఆర్ టి ఎఫ్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు తుంగూరి సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం శ్రీనివాస్ గౌడ్ లు ఆవేదన వ్యక్తం చేశారు. బడ్జెట్ అంతా ఫైహైటెక్ హంగులతో నిండిపోయిందని, విదేశీ క్లౌడ్ కంపెనీలకు 2047 వరకు పన్ను మినహాయింపులు ఇస్తూ బడా కార్పొరేట్లకు పీట వేసిన ప్రభుత్వం, దేశ వెన్నెముకగా ఉన్న ప్రభుత్వ విద్యా వ్యవస్థను మరియు నిరంతరం పన్నులు చెల్లించే ఉద్యోగులను విస్మరించిందని పేర్కొన్నారు. బడ్జెట్‌లో ఎ ఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్), డిజిటల్ విజ్ఞాన కేంద్రాల వంటి భారీ ప్రకటనలు చేసినప్పటికీ, ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక వసతుల కల్పనకు, ఉపాధ్యాయ నియామకాలకు కేటాయింపుల ఊసే లేదన్నారు. గ్రామీణ విద్యార్థులకు అందే నాణ్యమైన విద్య కంటే హైటెక్ ప్రయోగాలకే ప్రాధాన్యత ఇవ్వడం సమంజసం కాదని, జిడిపిలో విద్యారంగానికి 6శాతం నిధుల కేటాయింపు అనే డిమాండ్‌ను ఈసారి కూడా తుంగలో తొక్కారని మండిపడింది.

# జగిత్యాల వార్త

## కేసీఆర్‌పై రాజకీయ కక్ష

- ప్రజాస్వామ్యంపై దాడి
- కొడిమ్యాలలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం.. బిఆర్ఎస్ నిరసన

కొడిమ్యాల, ప్రభాతవార్త:



చొప్పదండి నియోజకవర్గం కొడిమ్యాల మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు (కేసీఆర్) సిట్ నోటీసులు జారీ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన రాజకీయ కక్ష సాధింపు చర్యగా బిఆర్ఎస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. బిఆర్ఎస్ కొడిమ్యాల మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్, మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు పునుగోటి కృష్ణారావు మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రాన్ని సాధించి దశాబ్దకాలం అభివృద్ధి పథంలో నడిపించిన మహోన్నత నాయకుడిపై అక్రమ కేసులు బనాయించి వేధింపులకు గురిచేయడం ప్రజాస్వామ్యంపై దాడి చేయడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన పరిపాలనా వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి, ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఇలాంటి కుట్రలకు తెరలేపుతోందని విమర్శించారు. తెలంగాణ ప్రజల గుండెల్లో ఉన్న కేసీఆర్‌ను ఇబ్బంది పెట్టాలని చూస్తే బీఆర్ఎస్ శ్రేణులు చూస్తూ ఊరుకోబోవని హెచ్చరించారు. ఈ నిరసనలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ వైఖరికి వ్యతిరేకంగా ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం పోరాటం కొనసాగుతుందని బిఆర్ఎస్ నేతలు స్పష్టం చేశారు.

## శిరిడి సాయిబాబా మందిరంలో కోటి పుష్పార్చన

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:



జిల్లా కేంద్రం కృష్ణా నగర్‌లోని శ్రీ షిరిడి సాయి బాబా మందిరంలో కోటి పుష్పార్చన వైభవంగా జరిగింది. ప్రముఖ జ్యోతిష్య, పౌరానిక పండితులు శ్రీమాన్ నంబి వేణు గోపాలా చార్య కౌశిక, కోటి పుష్పార్చన, పుష్ప యాగం ప్రారంభించారు. ప్రముఖ పౌరాణిక పండితులు బ్రహ్మశ్రీ సభాపతి తీగుళ్ల విమ శర్మ, ఆలయ అర్చకులు గుండయ్య శర్మ, నిరజ్ శర్మ, పుష్ప యాగం జరిపారు. ఈనాటి కార్యక్రమంలో అధ్యక్షులు డాక్టర్ సతీష్ కుమార్, నాగుల కిషన్ గౌడ్, మారకైలాసం , గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్, . పురుషోత్తం రావు, రామ్ కిషన్ రావు, తవుటు రవిచంద్ర ,కడలి రామకృష్ణ,, యాదగిరి మారుతీ రావు, కంచి కిషన్, సిరిపురపు రాయలింగం, చిలుక మారి గంగాధర్, కోటగిరి అశోక్, సామాజిక కార్యకర్త తవుటు రాంచంద్రం, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజావాణి రద్దు

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా కలెక్టరేట్లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదలవడంతో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. కోడ్ ముగిసే వరకు ప్రజల నుంచి వినతుల స్వీకరణ ఉండదని, ఆ తర్వాతే యథావిధిగా కార్యక్రమం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ మార్పును జిల్లా ప్రజలు గమనించాలని కోరారు.

కరీంనగర్ వార్త

## ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరం ప్రారంభం

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

ఉత్తర తెలంగాణ జిల్లాలో ప్రఖ్యాతిగాంచిన, ప్రముఖ సంతాన సాఫల్య కేంద్రమైన కరీంనగర్ రజిని ఫెర్టిలిటీ సెంటర్ లో శ్రీలక్ష్మీ ్మ మహేశ్వర చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ప్రతి ఏటా నిర్వహించే ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరాన్ని ఆదివారం ప్రారంభించినట్లు హాస్పిటల్ యాజమాన్యం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.అందులో భాగంగా రెనే గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ అధినేత ప్రో.డాక్టర్ బంగారి స్వామి,రజనీ ఫెర్టిలిటీ సెంటర్ చైర్ పర్సన్, సీనియర్ ఇన్ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డా.బంగారు రజిని ప్రియదర్శిని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డా.రజనీ ప్రియదర్శిని మాట్లాడుతూ గత 5 సంవత్సరాలుగా ఈ ఉచిత ఇన్ఫర్టిలైటీ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.క్యాంప్ కి వచ్చే వారి సంఖ్య ప్రతి సంవత్సరం పెరుగుతుందన్నారు. ఇన్ఫెర్టిలైటీ సమస్య ఏవిధంగా పెరుగుతుందో గమనించాలని తెలిపారు. ఆరోగ్యకరమైన జీవన విధానం ద్వారా అధిగమించాలని, సరైన ఆరోగ్యకరమైన ఆహారం, రోజూ వ్యాయామం చేయడం, చెడు అలవాట్లైన మద్యం, పొగాకులకు దూరంగా ఉండడం చేయాలని అన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరం ఫిబ్రవరి 1 నుంచి 28 వరకు నిర్వహిస్తున్నామనీ పేర్కొన్నారు. నమోదు చేసుకున్న వారినుండి లక్కీ డ్రా ద్వారా పది మంది దంపతులను ఎంపిక చేసి వారికి ఉచితంగా ఐవిఎఫ్ చికిత్సను అందించడం జరుగుతుందన్నారు. ఈ విధంగా గత 5 సంవత్సరాలుగా ఈ సేవా కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని, భవిష్యత్తులో కూడా ప్రతి ఏడు నిర్వహిస్తామని అన్నారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమావేశ ముఖ్య అతిథి ప్రో.డా.బంగారి స్వామి మాట్లాడుతూ తన తల్లి కీ.శే.బంగారి లక్ష్మి ్మ స్మారకార్థం ప్రతి సంవత్సరం ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.అందులో భాగంగా ఉచిత కీలు మార్పిడి వైద్య శిబిరం కూడా వచ్చే ఏప్రిల్ నెలలో ఏర్పాటు చేస్తామన్నారు. చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయినా కూడా మా అందరినీ ఉన్నత విద్య వంతుల్ని చేయడంలో నా తల్లి పాత్ర మరువలేనిదన్నారు. జీవితం పూర్తిగా వైద్య సేవకే అంకితం అని అన్నారు. వైద్య రంగంలో వచ్చే ప్రతి ఆధునిక మార్పులను తాము ఎప్పటికప్పుడు గమనిస్తూ పేషెంట్లకు ఎప్పటికప్పుడు తగిన మార్పుల ద్వారా ఆధునిక వైద్య విధానాలు అమలు చేయడంలో ఉత్తర తెలంగాణలోనే రెనే హాస్పిటల్స్ ముందుంటాయని అన్నారు. రాబోయే నెలలో ఉచిత రోబోటిక్ కీలు మార్పిడి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తామని తెలిపారు. అందులోనుండి సుమారు 15 మంది అర్హులైన నిరుపేద పేషెంట్లను గుర్తించి డ్రా ద్వారా వారికి పూర్తి ఉచితంగా కీలు మార్పిడి వైద్య చికిత్సను అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ గుండె వైద్య నిపుణులు డా.సురేష్ కుమార్, ఎంబ్రియలాజిస్ట్ డా. రాజేందర్, స్త్రీల వైద్య నిపుణులు డా. ఫర్హానాజ్, డా.మోనిక, డా.సాయిశ్రీ, డా.సౌఖ్య, హాస్పిటల్ నాన్ క్లినికల్ డైరెక్టర్ అరవింద్ బాబు, జనరల్ మేనేజర్ పవన్ ప్రసాద్ ,బయో మెడికల్ ఇంజనీర్ రతన్ లతో పాటు హాస్పిటల్ సిబ్బంది, సుమారు 120 మంది పేషెంట్లు పాల్గొన్నారు.



## ఎన్నికల్లో వ్యూహాత్మంగా వ్యవహరించాలి..

### మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

కార్పొరేషన్ ఎన్నికల్లో గెలుపు కోసం వ్యూహాత్మకంగా ముందుకు సాగాలని టీపీసీసీ ఎస్సీ సెల్ అధ్యకుడు, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఆదివారం ఎల్ఎండీ కాలనీలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యకుడు బండారి రమేశ్ అధ్యక్షతన జరిగిన మండల పార్టీ ముఖ్యనాయకుల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కార్పొరేషన్ ఎన్నికలను ఆషామాషీగా తీసుకోవద్దని, గెలుపు కోసం అందరం కష్టపడి పని చేయడమే కాకుండా వ్యూహాత్మకంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. 8వ డివిజన్ అభ్యర్థి గోపు మల్లారెడ్డి గెలుపే లక్ష ్యంగా మనమంతా పని చేయాలన్నారు. ముఖ్యంగా ఆయన మద్దతుగా నిర్వహించే ప్రచార కార్యక్రమాల్లో మండలానికి చెందిన పార్టీశ్రేణులంతా పాల్గొనాలని ఆయన కోరారు.జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయడం వల్ల ఒనగూరే ప్రయోజనాలేమిటో ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. 8వ డివిజన్ తోసహా కార్పొరేషన్ పరిధిలోని 66 డివిజన్లలో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఎన్నికల్లో ప్రత్యేక కార్యాచరణతో పని చేస్తేనే గెలుపు ఖాయమవుతుందన్నారు.8వ డివిజన్ అభ్యర్థి గోపు మల్లారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో పార్టీ నాయకులు, కార్యకర్తలంతా భాగస్వాములు కావాలని కోరారు. ఎలాంటి భేషజాలు లేకుండా పార్టీ గెలుపు కోసం పని చేయాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్నారెడ్డి, 8వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యకుడు తమ్మనవేణి రమేశ్ యాదవ్, మాజీ డివిజన్ కార్పొరేటర్ సల్ల రవీందర్, పార్టీ నాయకులు కంది లక్ష్మి ్మనారాయణరెడ్డి, చిందం కిష్టయ్య, కంది అశోక్ రెడ్డి, దాసం నాగేందర్, జాప రాఘవరెడ్డి, జాప మల్లారెడ్డి, మామిడి నరేందర్ రెడ్డి, ప్రశాంత్ గౌడ్, పొన్నాల సంపత్, శ్రీగిరి రంగారావు, కుంట రాజేందర్ రెడ్డి, బుధారపు శ్రీనివాస్,చింతల లక్ష్మారెడ్డి, తమ్మనవేణి రాములు యాదవ్, ఐతం మహేశ్ తదితరులు పాల్గొన్నారు



## హాలో ఓసి.. చలో ఢిల్లీ..

### ఓసిల హక్కుల సాధనకై మహాధర్నా విజయవంతం చేయండి....

### ఓసి సామాజిక సంక్షేమ సంఘాల సామక్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు..

మానకొండూర్, ప్రభాతవార్త:

ఓసిల హక్కులు, న్యాయమైన డిమాండ్ల సాధనకై ఈనెల 23న ఓసి జేఏసీ ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించే జాతీయ స్థాయి ఓసిల మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఓసి సామాజిక సంక్షేమ సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు ఓసీలకు పిలుపునిచ్చారు.కరీంనగర్ జిల్లా శంకరపట్నం, మానకొండూర్, సైదాపూర్ మండలాలకు చెందిన ఓసి కుల సంఘాల రాష్ట్ర జిల్లా నాయకుల తో కలిసి ఓసి సామాజిక సంక్షేమ సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు ఆదివారం మానకొండూర్ మండల కేంద్రంలో డిల్లీలో నిర్వహించే ఓసిల మహా ధర్నా విజయవంతం చేయాలని ఓసి జేఏసీ ఆధ్వర్యంలో సన్నాహక సభ పోస్టర్ ను ఆవిష్కరించారు.అనంతరం పోలాడి రామారావు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఉన్న అగ్రకుల పేద సామాజిక వర్గాలలోని పేద విద్యార్థినీ,విద్యార్థులు , రైతులు , మహిళలకు విద్యా, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ విషయాల్లో జరుగుచున్న అన్యాయాన్ని పరిష్కరించుకునే దిశగా అన్ని వర్గాల ప్రజల పక్షాన దేశం నడిబొడ్డున జరుగుతున్న మహాధర్నా, నిరసన కార్యక్రమం ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కను విప్పు కలిగే విధంగా ఓసీలు తరలివచ్చి ధర్నా విజవంతం చేయాలని కోరారు.ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల పటిష్ట అమలుకు ప్రత్యేక జాతీయ కమిషన్ ఏర్పాటు చేయాలని, ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ జారీకి షరతుల్లేని 5 ఏండ్ల కాలపరిమితి కలిగి ఉండాలని, ఈడబ్ల్యూఎస్ అర్హతకు వార్షికాదాయ పరిమితి 10 లక్షలకు పెంచాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలను వర్తింప చేయాలని, ప్రస్తుతం 50 శాతం పెంచకుండా ఉన్న రిజర్వేషన్లలో ఓసి లకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అన్ని రాష్ట్రాల్లో సంపూర్ణంగా అమలు చేయాలని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, రైతులు పండించిన పంటలకు రైతే ధర నిర్ణయించే భాగస్వామ్యం ఉండే చట్టం తేవాలని, రైతులకు రైతు భీమా వర్తించే పరిమితిని 70 సంవత్సరాలకు పెంచాలని పోలాడి రామారావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఓసి జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పెండ్యాల రాంరెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఏనుగు చొక్కా రెడ్డి, ఐకాస రాష్ట్ర,జిల్లా నాయకులు పోల్సాని పీతాంబర్ రావు, యాళ్ల వెంకట్ రెడ్డి, మర్రి రాజిరెడ్డి, జనగామ దేవేందర్ రావు, పారిపెల్లి రాజిరెడ్డి, సంగసాని లింగారెడ్డి, కొక్కిరాల శ్రీనివాస్ రావు, గాజర్ల మల్లా రెడ్డి, కొత్త వెంకట్ రెడ్డి, దేవరాజుల మనోహర్ శర్మ, గర్రెపల్లి శంకర్ లింగం వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.



## భారత జవానుకు ఘన స్వాగతం.....

### మానకొండూర్ లో అభినందన ర్యాలీ.

మానకొండూర్ : ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండల కేంద్రంలో భారత జవానుకు ఘన స్వాగతం లభించింది. మానకొండూర్ గ్రామానికి చెందిన నందగిరి



మారుతి ఇండియన్ ఆర్మీలో గత 24సంవత్సరాలుగా నాక్ సుబేధార్, జూనియర్ కమిషండ్ ఆఫీసర్ గా విధులు నిర్వహించి, పదవి విరమణ పొందిన సందర్భంగా మానకొండూర్ లో అభినందన ర్యాలీ నిర్వహించారు. నందగిరి మారుతి గ్రామానికి చేరుకోగానే గ్రామస్థులంతా ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కరీంనగర్ బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణారావు నందగిరి మారుతీని పూలమాల శాలువతో ఘనంగా సత్కారించి, స్వాగతం పలుకుతూ అభినందించారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ గ్రామ ప్రముఖులు, వివిధ కుల సంఘాల నాయకులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

చిగురుమామిడి, ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా సిట్ విచారణకు హాజరుకావాలని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును నిబంధనలకు విరుద్ధంగా పిలిచి అవమానపరిచినందుకు నిరసనగా ఆదివారం రోజున సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు మామిడి అంజయ్య అధ్యక్షతన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి హాజరై మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి 420 హామీలతో గద్దెనెక్కి రైతుబంధు, మహాలక్ష్మి ్మ, కళ్యాణ లక్ష్మి ్మ తో పాటు తులం బంగారం మర్చిపోయి ఎన్నికలు రాగానే ప్రతిపక్ష నాయకులను సిట్ విచారణ పేరుతో పిలిచి ప్రతిపక్ష పార్టీ నాయకులపై చూపే శ్రద్ధ డెవలప్మెంట్ పై చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి ,మండల పార్టీ ఉపాధ్యక్షులు మాజీ సర్పంచ్ సన్నిల్ల వెంకటేశం , సర్పంచులు ఆకవరం భవాని శివప్రసాద్, ఒంటెల కిషన్ రెడ్డి ,బోయిని రమేష్ ,ఉప సర్పంచ్ లు కాశ బోయిన విజయలక్ష్మి ్మ, మెడబోయిన రాజు ,మాజీ వైస్ ఎంపీపీ బేతి రాజి రెడ్డి, మాజీ మండలాధ్యక్షుడు రామోజీ కృష్ణమాచారి, బెజ్జంకి రాంబాబు, సర్వర్ పాష ,పిల్లి వేణు , వార్డ్ మెంబర్స్ పెనుకుల శ్రీనివాస్, చెరుకు సమ్మయ్య, ఆగయ్య, నాయకులు చెరుకు సంజీవ్ , పెనుకుల శ్రీనివాస్, కనగండ్ల కొమురయ్య ,పెనుకుల కిరణ్, దావ శ్రీనివాస్, అజయ్ ,గోపగోని శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు



# భక్తిశ్రద్ధలతో లక్షమల్లె తులస్యర్చన..

### పట్టణ పురవీదుల్లో స్వామివారి రథోత్సవం..

### అడుగడుగున నీరజనాలు..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

ఇహలోక వైకుంఠంగా విరాజిల్లుతున్న జమ్మికుంట పట్టణంలోని వెంకటాద్రినగర్‌లో గత ఐదు రోజులుగా శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో అష్టదశ బ్రహోత్స వాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. అందులో భాగంగానే ఆదివారం పౌర్ణమి పర్వదిన సందర్బంగా ఆలయంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ముక్క జితేందర్ గుప్తా, పాలకవర్గ సభ్యులు ఏర్పాటు చేసిన లక్షమల్లె తులస్యర్చన కార్యక్రమానికి అశేషంగా తరలివచ్చిన మహిళలు అత్యంత భక్తిశ్రద్దలతో వేదబ్రాహ్మణుల మంత్రోశ్చరణల మధ్య స్వామివారికి, అమ్మవార్లకు లక్షమల్లెలు, తులసిదళాలలో కన్నుల పండుగగా అభిషేకాలు నిర్వహించారు. ఉత్స వాలలో భాగంగా ఉదయం సుప్రభాతసేవ, ఆరాధన, సేవకాలం, యాగశాలలో చతుస్థానార్చన, పుర్ణాహుతి, బలిహారణం ఘనంగా నిర్వహించారు. అనంతరం మద్యాహ్న సమయంలో భక్తులకు తీర్థప్రసాదాలు మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం శ్రీపద్మావతి గోదాసమేత శ్రీ వెంకటేశ్వరస్వామి ఉత్స వమూర్తులను సర్వంగా సుందరంగా అలంకరించిన రథంపై ఆసిన్నులను చేసి మంగళవాయిద్యాల మధ్య మహిళల కొలాటాల నృత్యాల మధ్య జమ్మికుంట పట్టణ పురవీదుల్లో మహారథోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. స్వామివారి రథయాత్రకు పట్టణంలోని భక్తులు గడప గడపకు రథానికి అడ్డంగా బిందెలతో నీళ్ల ఆరాగిస్తూ మంగళహారతులతో స్వామివారికి నీరజనాలు పలికారు. వేలాది మంది స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ రథోత్స వ కార్యక్రమానికి హుజురాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పొనగంటి సంపత్, తిరుపతి రావు, ఆకినపల్లి మురళిలతో పాటు పలువురు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ పాలకవర్గం, పట్టణ పురప్రముఖులు రాత్రి పొద్దుపోయేవరకు కొనసాగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన పూజారులు శ్రీ డింగరి హరికృష్ణమాచార్యులు, శ్రీ వేణుగోపాలచార్యులు, ఆలయ పాలకవర్గ సభ్యులు పుల్లూరి ప్రభాకర్‌రావు, పుల్లూరి శ్రీనివాస్, రావికంటి రాజేంద్రప్రసాద్, శీలం శ్రీనివాస్, ఎదులాపూరం వెంకటేష్‌లతో పాటు వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.





# మున్సిపాలిటీల అభివృద్దికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది..

### ఓటు వేసి ఆశీర్వదించండి.. ఒడితల ప్రణవ్

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చినటువంటి.. ఇవ్వనటువంటి హామీలను సైతం సబ్బండ వర్గాల శ్రేయస్సు కోసం గడిచిన రెండు సంవత్సరాలలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ అందులో మున్సిపాలిటీల పరిధిలో ప్రజలకు మౌళిక సదుపాయాల కల్పన కోసం వందల కోట్ల రూపాయలు కేటాయిస్తూ సంక్షేమానికి పెద్దపీట వేసిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని మరోమారు హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలలోని ప్రజలు తమ పవిత్రమైన ఓటువేసి కాంగ్రెస్ సర్కారును ఆశీర్వదించాలని కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం సాయంత్రం మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలని 3,4,18 వార్డులలో వందలాది మంది మహిళలు, పురుషులతో పాటు మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్లూరి విజయ్‌కుమార్, శ్రీనివాస్, ఖాజీపేట శ్రీనివాస్, మధు, నాగమణిలతో కలిసి గడప గడపకు ప్రణవ్ సుడిగాలిలా పర్యటించారు. ఈ సందర్బంగా ప్రధాన కూడలిలో అశేషంగా తరలివచ్చిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులను, కార్యకర్తలను ఉద్దేశించి ప్రణవ్‌బాబు మాట్లాడుతూ నిన్న జరిగిన పంచాయితీ ఎన్నికలలో పంచాయితీల అభివృద్దికి గ్రామాలలో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టారని, నేడు జరుగుతున్న మున్సిపాలిటీల ఎన్నికలలో సమగ్ర అభివృద్దికి అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి మెజార్టీ ఓట్లతో మున్సిపాలిటీలలో అధికారం కట్టబెడితే మన మున్సిపాలిటీలు మరింత అభివృద్ది చెందుతాయని ఒడితల ప్రణవ్ ప్రజలకు హామీ ఇచ్చారు. రాష్ట్రంలో అక్కడ ఉన్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం. ఇక్కడ ఉన్న నాయకుడు ప్రతిపక్ష పార్టీకి చెందిన నాయకుడు కావడంతో రాష్ట్ర ప్రభుత్వం నుండి ఇంత వరకు ప్రభుత్వాన్ని మెప్పించి, ఒప్పించి అభివృద్ది పనులకోసం నియోజకవర్గానికి 10రూపాయల నిధులు తెచ్చిన పాపాన పోలేదని ప్రణవ్‌బాబు గుర్తు చేసారు. ఎప్పుడైన పాలిచ్చే గేదెకు పచ్చిమేత పెడితే పాలిస్తుందని ఆయన ప్రజలకు హితబోధ చేసారు. మరోమారు జమ్మికుంట, హుజురాబాద్ మున్సిపాలిటీలలోని ప్రజలు మాయమాటలకు మోసపోవద్దని ఆ నాయకులు మున్సిపాలిటీలకు నిధులు తెచ్చేవారు కాదని, అభివృద్ది చేసేవారు కాదని, ఇప్పటికే రెండు సంవత్సరాలుగా కాలయాపన చేస్తూ హుజురాబాద్ ప్రజల మనోభావాలను రాష్ట్రంలో అవహేళనకు గురిచేస్తున్నాడని ఆయన తీవ్రంగా దుయ్యబట్టారు. హుజురాబాద్, జమ్మికుంట రెండు మున్సిపాలిటీలను కరీంనగర్ జిల్లాలోనే మోడల్ మున్సిపాలిటీలుగా తీర్చిదిద్దే బాధ్యతను తాను తీసుకుంటున్నానని, నిధుల కొరత ఉండదని, అభివృద్ది పనులు పూర్తి చేసి చూపిస్తానని ఓటర్లకు ప్రణవ్‌బాబు విజ్ఞప్తి చేసారు. రెండు మున్సిపాలిటీలపై కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేయడం ఖాయమని ప్రణవ్‌బాబు ఆశాభావం వ్యక్తం చేసారు. ప్రతిపక్ష రాజకీయ పార్టీలు రాజకీయ మనుగడ కోసం పదరాని పాట్లు పడుతున్నారని, అడ్డదారుల్లో ఆపద మొక్కులు మొక్కుతున్నారని, ఎవరి మాటలకు మరోసారి మోసపోవద్దని ప్రణవ్‌బాబు విజ్ఞప్తి చేసారు. అత్యధిక శాతం ఓట్లతో రెండు మున్సిపాలిటీలలో 60 వార్డులలో కౌన్సిలర్లను గెలిపించుకోవాలని ప్రణవ్‌బాబు ప్రజలకు విజ్ఞప్తి చేసారు.



# విద్యారంగంతో రాష్ట్ర అభివృద్ధి

## -- డిటిఎఫ్

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే విద్యారంగం బాగుపడాలని డిటిఎఫ్ నాయకులు ఈశ్వర్ రెడ్డి అన్నారు. ఆదివారం హుజురాబాద్ పట్టణంలో మండల వార్షిక కౌన్సిల్ సమావేశం జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ఆవరణలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామన్ స్కూల్ సిస్టం అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని పిఆర్సి నివేదిక తెప్పించుకొని వెంటనే అమలు చేయాలని అన్నారు. జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి మాట్లాడుతూ రిటైర్ మెంట్ పొందిన ఉపాధ్యాయుల బకాయిలను వెంటనే మంజూరు చేయాలని, పెండింగ్ లో ఉన్న డిఏ మంజూరు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో హుజురాబాద్ డిటిఎఫ్ జోన్ కన్వీనర్ ఎస్. చక్రధర్, బండ శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, ఆడిట్ కమిటి కన్వీనర్ శంకర్, విద్యా పరిరక్షణ కమిటీ జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల రత్నం, రాష్ట్ర కౌన్సిలర్ సదానందం, సీనియర్ నాయకులు మల్లేశం, రమేష్ లు పాల్గొన్నారు.

**-- నూతన డిటిఎఫ్ కార్యవర్గం...**

డిటిఎఫ్ హుజురాబాద్ మండల శాఖ అధ్యక్షులుగా భేతి తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కనకం వెంకటస్వామి, ఉపాధ్యక్షులుగా మహేందర్ రెడ్డి, పద్మ శ్రీ, ఎస్. విక్రమ్, జి. ఆంజనేయులు, కార్యదర్శులుగా ఎం. రాజేష్, ఎం. వేణు, ఎల్. శ్రీనివాస్, ఎం. సత్యరాజం, జిల్లా కౌన్సిలర్లుగా పి. ఈశ్వర్ రెడ్డి, ఎస్. చక్రధర్, వి. శంకర్, ఎ. శ్రీనివాస్, బి. శ్రీనివాస్, జి. చిరంజీవి, జి. వెంకట్రాజన్ లు ఎన్నికయ్యారు.

# హుజూరాబాద్ వార్త

# రాజకీయ కక్షతోనే.. కేసిఆర్‌కు సిట్ నోటీసులు..

### ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి

### హుజురాబాద్‌లో భారీ ఎత్తున్న మోటార్ సైకిళ్లపై ర్యాలీ..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర సాధకుడు, రాష్ట్ర తొలిముఖ్యమంత్రి తెలంగాణ జాతిపితగా కొనియాడబడుతున్న కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు(కేసిఆర్)కు కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రలలో భాగంగానే సిట్ అధికారులతో నోటిసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గ కేంద్రంలో ఆదివారం ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు మోటార్‌సైకిళ్లపై భారీ ఎత్తున్న ర్యాలీ నిర్వహించారు. బిఆర్ఎస్ అధినేత కేసిఆర్‌కు సిట్ అధికారులు నోటిసులు ఇవ్వడాన్ని బిఆర్ఎస్ రాష్ట్ర పార్టీ ఆదివారం ఇచ్చిన నిరసన కార్యక్రమాలలో భాగంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి పిలుపుమేరకు ఐదు మండలాల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు హుజురాబాద్‌కు కదలివచ్చారు. బైక్ ర్యాలీలు హుజురాబాద్ పట్టణంలోని సిర్స పల్లి క్రాస్ రోడ్ నుండి శాలపల్లి-ఇందిరానగర్ వరకు కొనసాగింది. రంగాపూర్, రాజపల్లి, చెల్పూర్ గ్రామాల మీదుగా బైక్‌ర్యాలీ వందలాది సైకిల్ మోటర్లతో జై తెలంగాణ.. జై కేసిఆర్.. అన్న నినాదాలతో రహదారులు దద్దరిల్లిపోయా యి. ఈ సందర్బంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాధనకోసం తన జీవితాన్ని అంకితం చేసి ఆమరణ నిరహారదీక్షతో చావునోట్లో తలపెట్టి తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున లేపి తెలంగాణ రాష్ట్రాన్ని సాదించిపెట్టిన కేసిఆర్‌కు సిట్ అధికారులు రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడికు లొగ్గి నోటిసులు ఇవ్వడం హేయమైన చర్యఅని, ఇది రాజకీయ కక్షలతో కూడిన కుట్రగా కౌశిక్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. కేసిఆర్‌పై ఎలాంటి అక్రమాలు లేవని, ప్రజలే ఆయనకు అండగా నిలుస్తారని కౌశిక్‌రెడ్డి స్పష్టం చేసారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలలో ఇచ్చిన హామీలను నేరవేర్చలేక ప్రజల ముందు చతికిన పడిపోయిందని ప్రభుత్వం ఇటు రాష్ట్ర ప్రజలతో కానీ, ఇటు కేంద్ర ప్రభుత్వంతో కానీ సరైన సత్సంబంధాలు లేక నిధుల లేమితో ఎక్కడిక్కడ అభివృద్ది నిలిచిపోయిందని కౌశిక్‌రెడ్డి తీవ్రంగా దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి ఊబిలో కూరుకుపోయిందని, ప్రజలు సంక్షేమాన్ని ఎక్కడ ప్రశ్నిస్తారన్న భయంతో ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకుంటూ ప్రతిపక్ష పార్టీల నేతలపై తప్పుడు ఆరోపణలు చేస్తూ కాలం గడుపుకుంటున్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలో అవినీతి రాజ్యమేలుతుందని, ప్రజలకు ఇచ్చిన హామీలు బుడిదలో కలిసిన పన్నీరు అయిందని, అటు రైతాంగానికి, ఇటు నిరుద్యోగ యువతి, యువకులకు, వ్యాపార వాణిజ్యవర్గాలకు ఇంత వరకు ఈ ప్రభుత్వం ఒరగబెట్టింది ఏమిలేదన్నారు. రాష్ట్రంలో రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉన్న ప్రజల వ్యతిరేకత రేపు జరుగనున్న కార్పోరేషన్, మున్సిపాలిటీ ఎన్నికలలో రాష్ట్ర ప్రజలు రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి బుద్దిచెప్తారని కౌశిక్‌రెడ్డి జోస్యం చెప్పారు. ఈ బైక్‌ర్యాలీలో రెండు వేల బైక్‌లు, నాలుగువేల మంది నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ పట్టణ ఎన్నికల ఇంచార్జి భూపతిరెడ్డి, జమ్మికుంట పట్టణ ఇంచార్జి సుధీర్‌తో పాటు హుజురాబాద్, జమ్మికుంట, కమలాపూర్, వీణవంక, ఇల్లందకుంట మండలాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హజరైయ్యారు.



# పెద్దపల్లి వార్త

# సాంప్రదాయ నృత్యానికి జాతీయ గుర్తింపు

## -నాట్య ఖని వ్యవస్థాపకురాలు ఉజ్వల సత్కారం

గోదావరిఖని, ప్రభాతవార్త:

కూచిపూడి నృత్యం భారతీయ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా నిలుస్తుందని గోదావరిఖని ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి గడ్డం శ్యామ్ కుమార్ అన్నారు. ఆదివారం స్థానిక కోదండ రామాలయం ఆవరణలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా కూచిపూడి నృత్య ప్రదర్శన చేసిన నాట్య ఖని సంస్థ వ్యవస్థాపకురాలు గుమ్మడి ఉజ్వలను ఆయన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ రాజధాని ఢిల్లీలో ప్రతి సంవత్సరం నిర్వహించే రిపబ్లిక్ డే వేడుకల్లో కూచిపూడి నృత్య ప్రదర్శనకు తెలంగాణ రాష్ట్రం నుంచి 30 మంది కళాకారులు ఎంపికయ్యారని తెలిపారు. అందులో పారిశ్రామిక ప్రాంతానికి చెందిన ఉజ్వల ఎంపిక కావడం ప్రాంత ప్రజలకు గర్వకారణమన్నారు. ఆమె ప్రదర్శన ప్రముఖుల మన్ననలు పొందడంతో తెలంగాణ కళా ప్రతిభకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించిందన్నారు. సంప్రదాయ కళలు కనుమరుగవుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో కూచిపూడి నృత్యాన్ని భావితరాలకు చేరవేసేందుకు ఉజ్వల చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. కూచిపూడి నృత్యంలో మాస్టర్ డిగ్రీ పూర్తి చేసిన ఉజ్వల, గత రెండు దశాబ్దాలుగా 'నాట్య ఖని' సంస్థ ద్వారా పారిశ్రామిక ప్రాంతంలో వందలాది మందికి శిక్షణ ఇస్తూ కళా వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు. ఆమె నృత్యంలో కనిపించే అభినయం ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని ప్రశంసించారు. భవిష్యత్తులో ఉజ్వల మరిన్ని జాతీయ, రాష్ట్ర స్థాయి ప్రదర్శనలు ఇచ్చి తెలంగాణ రాష్ట్రానికి, మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఆమె కళా ప్రయాణానికి ప్రెస్ క్లబ్ తరఫున ఎల్లవేళలా సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుమ్మడి పెద్దలు, నిర్మలాదేవి, తగరపు శంకర్, రమేష్‌తో పాటు నాట్య ఖని విద్యార్థినిలు పాల్గొన్నారు.



# కేంద్ర బడ్జెట్‌ది 'కార్పొరేట్ వికాసం'.. సామాన్యుడికి వినాశం

## సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కేవలం కార్పొరేట్ వర్గాల ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇచ్చేలా ఉందని, ఇందులో పేద, మధ్యతరగతి ప్రజలకు ఒరిగేదేమీ లేదని సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం విమర్శించారు. ఆదివారం బడ్జెట్‌పై స్పందిస్తూ ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కేంద్రం చెబుతున్న 'సబ్ కా సాత్.. సబ్ కా వికాస' నినాదం కేవలం మాటలకే పరిమితమైందని, ఆచరణలో ఇది 'కార్పొరేట్ కా వికాస' అన్న చందంగా కనిపిస్తోందని మండిపడ్డారు. ముఖ్యంగా విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు అరకొర నిధులు కేటాయించి కేంద్రం తీవ్రంగా నిరక్ష్యం చేసిందని ఆయన ఆరోపించారు. దేశంలో సామాన్యుడిని పీడిస్తున్న ధరల నియంత్రణపై బడ్జెట్‌లో ఎక్కడా ప్రస్తావన లేదని, ఆదాయపు పన్ను తగ్గింపుపై ఆశగా ఎదురుచూసిన మధ్యతరగతి ఉద్యోగులకు మరోసారి నిరాశే ఎదురైందని పేర్కొన్నారు. ఉపాధి అవకాశాలు కల్పించేలా గానీ, బలహీన వర్గాలకు ఉపశమనం కలిగించేలా గానీ బడ్జెట్‌లో ఎలాంటి నిర్మాణాత్మక సంస్కరణలు చేపట్టలేదని హితవు పలికారు. అలాగే కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం పట్ల తన వివక్షను కొనసాగిస్తూ, ఈ బడ్జెట్‌లోనూ మరోసారి మొండి చేయి చూపించిందని తాండ్ర సదానందం తన ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు.

# చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:





మండలంలోని మీర్జాంపేట గ్రామంలో కోతుల బెడద ఎక్కువగా ఉన్నందున గ్రామ ప్రజలు గత కొద్ది రోజుల క్రితం కొండెంగను తీసుకువచ్చారు గ్రామ సర్పంచ్ శైలజ భర్త సదానందం గ్రామ పంచాయతీ ఆఫీసులో ఉంచి వారం రోజులుగా కొండెంగకు నీరు ఆహారం అందీయకపోవడం వల్ల మరణించిందని గ్రామస్తులు తెలిపారు సదానందం ఎవరికి తెలియకుండా దానిని కారణం చేయడం బాధాకరమని గ్రామ ప్రజలు తెలిపారు సర్పంచ్ భర్త పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు గూడెపు జనార్దన్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు కొండంగా చనిపోవడం వల్ల ఊరికి అరిష్టంగా భావిస్తున్నామని ప్రజలు వాపోతున్నారు.

# గుండేటి సదన్నకు ఘన నివాళులు

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలం హరిపురం గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారి స్వర్గీయ గుండేటి సదయ్య 11వ వర్ధంతి సందర్భంగా శనివారం కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా పలువురు గ్రామ ప్రజలు మాట్లాడుతూ రాత్రి అనక పగలనుక ఎల్లప్పుడు ప్రజలకు ఏ ఆపద వచ్చిన సద్దన్న అండగా నిలిచేవారని ఆయన సోదరుడు పెద్దపెల్లి మార్కెట్ మాజీ చైర్మన్ తెలంగాణ ఉద్యమకారుడు గుండేటి ఐలయ్య యాదవ్ సైతం ప్రజలకు అనునిత్యం అండగా నిలుస్తున్నాడని సద్దన్న అడుగుజాడల్లో నడుస్తూ ప్రజల మన్నలను పొందుతున్నారని వారు కొనియాడారు స్వర్గీయ గుండేటి సదయ్య గ్రామానికి చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ ఆయన సమాధి వద్ద ప్రజలు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎడవల్లి జయపాల్ రెడ్డి , గుండేటి మొండయ్య , మకోటి ఓదెలు, శంకర్ , శ్రీను , ముద్దల మహేందర్ , గుండేటి అనిల్, లక్మయ్య, మధు, గుండేటి రాహుల్ , మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లిలో మార్పు కోసం సింహం గర్జన

## -26 మంది అభ్యర్థులను ప్రకటించిన కొలిపాక శ్రీనివాస్



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి మున్సిపాలిటీలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. కాంగ్రెస్, బీఆరఎస్ పార్టీలు ఒకరితో ఒకరు కలిసిపోయి పట్టణ ప్రజలను వంచిస్తున్నాయని ఏఐఎఫ్‌బీ పార్టీ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి కొలిపాక శ్రీనివాస్ మండిపడ్డారు. ఆదివారం పెద్దపల్లిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సుల్తానాబాద్ మున్సిపాలిటీలో ఒక బీసీ బిడ్డపై అవిశ్వాసం పెట్టి గద్దె దించిన ఎమ్మెల్యే, పెద్దపల్లిలో ఓసీ వర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్యే కోడలిపై ఎందుకు అవిశ్వాసం పెట్టలేదో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రెండేళ్లుగా అభివృద్ధిని విస్మరించిందని, ప్రశ్నించాల్సిన బీఆరఎస్ ఆ పార్టీతో ములాఖాత్ అయిందని ధ్వజమెత్తారు. మార్పు కోసం సింహం గుర్తు అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ, ఏఐఎఫ్‌బీ మరియు తెలంగాణ జాగృతి తరఫున 26 మంది అభ్యర్థులను ప్రకటించారు. వార్డుల వారీగా అభ్యర్థులు వీరే.. 2వ వార్డు నుంచి ములుమూరి కావేరి, 3 నుంచి కుక్క మల్లేష్, 4 నుంచి ఆడెపు సుధాకర్, 5 నుంచి తాండ్ర మహేష్, 6 నుంచి కుంభం సునీత సంతోష్, 8 నుంచి కుక్క భారతి, 10 నుంచి పెర్క పూజ భాస్కర్, 12 నుంచి గులం ఖాజాపాషా, 13 నుంచి ఎస్ తిరుమలరావు, 14 నుంచి సాబీర్ ఖాన్, 15 నుంచి కొలిపాక శ్రీనివాస్, 17 నుంచి కొలిపాక చిరంజీవి, 18 నుంచి కొలిపాక సంపత్, 20 నుంచి గణపతి నిర్మల, 21 నుంచి బండారి సుమన్ గౌడ్, 23 నుంచి జడల సురేందర్, 25 నుంచి కుక్క జ్యోతి, 26 నుంచి కుక్క శ్రావణ్, 29 నుంచి వేల్పుల రజిత, 30 నుంచి ముక్సదా బేగం, 32 నుంచి మత్రిపల్లె జలజ సతీష్, 33 నుంచి గంగుల సంధ్యారాణి, 34 నుంచి సమీరుద్దీన్, 36వ వార్డు నుంచి రయిసా తబస్సుమ్‌లను అభ్యర్థులుగా ఖరారు చేశారు. త్వరలో తెలంగాణ జాగృతి కవితో పట్టణంలో భారీ బహిరంగ సభ నిర్వహించి అభివద్ధి పనులపై ప్రకటిస్తామని ఈ సందర్భంగా శ్రీనివాస్ స్పష్టం చేశారు.

# కెసిఆర్ జోలికొస్తే ఊరుకోం

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:





మాజీ ముఖ్యమంత్రి బీఆర్ఎస్ అధినేత, కేసీఆర్ జోలికి వస్తే ఊరుకోమని మండల మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి మాజీ మండల అధ్యక్షుడు నూనెటి సంపత్ యాదవ్ అన్నారు మండల కేంద్రంలో బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ రాజకీయ వేధింపులకు వ్యతిరేకంగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ..ర్యాలీ నిర్వహిం చారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూకేసీఆర్ జోలికి వస్తే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బొందపెట్టడానికి తెలంగాణ సమాజం సిద్ధంగా ఉన్నదని వారు తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు నినాదాలు చేశారు . ఈ కార్యక్రమంలో నాగరాజు, మోహన్‌రాణి, మంథని రాజయ్య, గారడీ అశోక్ లక్షి ్మ, తీగల నాగరాజు, మాజీ సర్పంచులు బైరం రమేష్, దాసరి లావణ్య రమేష్, సిరికొండ కొమురయ్య, మాజీ వైస్ ఎంపీపీ శిరీషఅనిల్, మాజీ ఎంపీటీసీలు కొల్లూరి రామరాయములు, ఇబ్రహీం, నాయకులు గొడుగు మల్లేష్, సదయ్య, యనూనేటీ కుమార్, కుంట శ్రీకాంత్, కుంభం రాజు, తాత సాయికిరణ్ యాదవ్, సువర్ణ బిట్టు, సాయి, శ్రీకాంత్, ఒడ్నాల శ్రీనివాస్, రవి, సారంగపాణి, తాండ్ర అనిల్, మేర్గవేనా కుమార్, కుమారస్వామి, రాజేష్, రాజయ్య బిఆర్ఎస్ కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు .

# ఎక్సైజ్ కానిస్టేబుల్ కుటుంబానికి అండగా ఉంటాం

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



ఎక్సైజ్ ఎస్ఐ చిరంజీవికాల్వ శ్రీరాంపూర్ ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య కుటుంబానికి అండగా ఉంటామని ఎక్సైజ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అసోసి యేషన్ ప్రధాన కార్యదర్శి ఎస్ఐ చిరంజీవి అన్నారు ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కానిస్టేబుల్ సౌమ్య ప్రాణాలకు తెగించి గంజాయి అక్రమ రవాణా దారులను వెంబడించడంతో వాహనంతో ఢీ కొట్టి తొక్కించిన ఘటనలో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందడంబాధాకరమన్నారు ఆమె మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు

# పజావాణి కార్యక్రమం రద్దు

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** కలెక్టరేట్లో సోమవారం నాడు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు వినతులు ఇవ్వడానికి కలెక్టరేట్ కు రావద్దని విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ ఎన్నికలు మాడల్ కోడ్ అమలులో ఉన్నందున అధికారులంతా క్షేత్రస్థాయిలో ఎన్నికల విధులలో ఉన్నందున ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు, పురపాలక ఎన్నికల అనంతరం ప్రజావాణి నిర్వహణపై మరోసారి పత్రిక ప్రకటన విడుదల చేస్తామని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# గోవిందరాజుల స్వామివారి కళ్యాణ మహోత్సవంలో చల్మెడ

చందుర్తి ప్రభాతవార్త:

చందుర్తి మండలం సనుగుల గ్రామంలో జరిగిన శ్రీ గోవిందరాజుల స్వామివారి కళ్యాణ మహోత్సవంలో బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరై ప్రత్యేక పూజలు చేశారు, ఈ సందర్భంగా అర్చకులు లక్ష్మీనరసింహారావుకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు, చెల్మడ వెంట మాజీ కేడీసీసీ డైరెక్టర్ జలగం కిషన్ రావు, నాయకులు రాఘవరెడ్డి బైరగొని రమేష్, లింగంపల్లి కరుణాకర్, రాజయ్య, గోపాల్, గబ్బర్ సింగ్, చందు, హైమద్ తదితరులు ఉన్నారు.

## చొప్పదండి వార్త

# మహిళల గురి మున్సిపల్ చైర్ పర్సన్ గిరి

**ఎస్సీ మహిళా రిజర్వేషన్ కావడంతో పోటాపోటీ**

**మున్సిపల్ పై జెండా ఎగురవేసేందుకు నాయకుల ఎత్తుగడలు**

**రెబల్ అభ్యర్థులను బుజ్జగించే ప్రయత్నంలో నాయకులు**

**చొప్పదండిలో మారుతున్న రాజకీయ సమీకరణాలు**

చొప్పదండి ప్రభాతవార్త,

చొప్పదండి పురపాలక సంఘం చైర్మన్ గిరి ఎస్సి మహిళకు రిజర్వుడు కావడంతో ఆశావాహులు పీఠాన్ని దక్కించుకోవాలని తమ ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నారు రాజకీయ పార్టీతో పాటు అర్ధ బలం అంగ బలం ఉన్న అభ్యర్థులను బరిలోకి దింపారు. మున్సి పల్ చైర్మన్ పీఠము ఎస్సీ మహిళ కావడంతో రాజకీయ నాయకుల్లో ఒక్కింత ఉత్కంఠ పరిస్థితి నెలకొంది అభ్యర్థులు ఎవరు ఉంటారని అంచనాలను వేసుకున్నారు ఇది ఇలా ఉండగా దళిత మహిళల నుండి చైర్మన్ గిరి ఆశిస్తున్న అభ్యర్థుల నుండి నామినేషన్లు అన్ని వార్డుల కంటే ఎస్సీ వార్డులలోనే ఎక్కువగా దాఖలు అయ్యాయి ఒకటో వార్డు ఎస్సి జనరల్ కావడంతో ఏడు నామినేషన్లు రెండవ వార్డు జనరల్ మహిళ కు నాలుగు నామినేషన్లు మూడో వార్డు జనరల్ మహిళ కు ఆరు నామినేషన్లు నాలుగో వార్డు ఎస్సీ జనరల్ కు ఏడు నామినేషన్లు ఐదవ వార్డు ఎస్సీ మహిళకు కేటాయించడంతో 13 నామినేషన్లు ఆరవ వార్డు ఎస్టి కి మూడు నామినేషన్లు ఏడవ వార్డు జనరల్ మహిళ కావడంతో మూడు నామినేషన్లు 8వ వార్డు బీసీ జనరల్ కు ఏడు నామినేషన్లు 9వ వార్డు జనరల్ కావడంతో 10 నామినేషన్లు 11 వ వార్డు బీసీ జనరల్ కు 5 నామినేషన్లు 12వ వార్డు జనరల్ మహిళ కు మూడు నామినేషన్లు 13వ వార్డు జనరల్ మహిళ కు 7 నామినేషన్లు 14వ వార్డు బీసీ మహిళ కు మూడు దాఖలయ్యాయి 14 వార్డుల్లో మొత్తం 82 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను వేశారు కొందరు రెండు సెట్లు వేశారు కాంగ్రెస్ పార్టీ నుండి 14 స్థానాలకు 19 నామినేషన్లు వేయగా టిఆర్ఎస్ పార్టీ నుండి 25 నామినేషన్లు బిజెపి నుండి 19 నామినేషన్లు స్వతంత్ర అభ్యర్థులుగా 15 నామినేషన్లు జనసేన పార్టీ నుండి రెండు నామినేషన్లు ఏఐబిఎఫ్ నుండి ఒక నామినేషన్ బిఎస్పీ నుండి ఒక నామినేషన్ దాఖలు చేశారు టిఆర్ఎస్ పార్టీకి రెబల్ విడత ఎక్కువగా ఉంది కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థులను అధిష్టానం బుజ్జగించే ప్రయత్నంలో ఉన్నారు స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో దిగే అవకాశాలు లేకపోలేదు చొప్పదండి మునిసిపాలిటీలో 13,916 మంది ఓటర్లు ఉన్నారు. ప్రతి వార్డులో సుమారు 1000 కోట్ల వరకు ఓటర్లు ఉన్నారు పార్టీలో పనిచేసిన నాయకులకు పార్టీ టికెట్లను ఇవ్వకుంటే ఇండిపెండెంట్గా బరిలో ఉంటామని కొందరు నాయకులు తెగేసి అధిష్టానికి తెలుపుతున్నట్లు సమాచారం చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం నియోజకవర్గంలో ఉన్న ఏకైక మున్సి పాలిటీపై జెండా ఎగరవేయాలని ఉత్సా హంతో పార్టీ నాయకులను ఏకతాటిపై నడిపేందుకు ప్రయత్నాలను చేస్తున్నారు ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఇప్పటికే పార్టీ కార్యకర్తలకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిసింది ఎస్సీ మహిళ ఐదవ వార్డుకు కేటాయించడంతో ఆ వార్డులో అధిక సంఖ్యలో 13 నామినేషన్లు దాఖలు చేశారు వీరందరూ చైర్మన్ గిరిని ఆశిస్తూ దరఖాస్తు చేసుకున్న వారే విధుల ఉండగా ఒకటి నాలుగు వార్డులలో కూడా ఎస్సీ జనరల్ కావడంతో పలువురు మహిళ అభ్యర్థులు కూడా ఈ వార్డులలో తమ నామినేషన్లను దాతలు చేశారు పరిస్థితులు అనుకూలిస్తే ఈ స్థానాల నుండి కూడా చైర్మన్ గిరిని ఆశించే వారు ఉన్నారని సమాచారం ఏది ఏమైనా చొప్పదండి రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది ఇప్పటికే అన్ని వార్డులలో ఎవరి బలబలాలు ఎలా ఉన్నాయని బేరీజు వేసుకుంటున్నారు నాయకులు తామే గెలవాలంటే తామే గెలవాలని ఎత్తుకు పైఎత్తులు చేస్తున్నారు పార్టీ టికెట్లు దక్కని వారు రెబల్ బరిలో నిలిస్తే నష్టపోయే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి

## దేశాయిపేటలో ఉచిత వైద్య శిబిరం

చొప్పదండి ప్రభాతవార్త,



మండల పరిధిలోని దేశాయిపేట గ్రామంలో వజ్ర హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మాజీ సర్పంచ్, బీజేపీ నాయకులు గుంట రవి ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరానికి గ్రామస్తుల నుండి విశేష స్పందన లభించింది. ప్రముఖ ఛాతి వ్యాధి నిపుణులు డాక్టర్ సుమన్ కుమార్, డాక్టర్ నల్ల దిలీప్ లు సుమారు 200 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. జనరిక్ మందులను వినియోగించుకోవాలని మాజీ సర్పంచ్ గుంట రవి కోరారు చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (ప్యాక్స్) ఆధ్వర్యంలో నడుస్తున్న జనరిక్ మెడికల్ షాపును ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ వడ్లకొండ తిరుమలకొమురయ్య, సింగిరెడ్డి అశోక్ రెడ్డి, పెరుమాండ్ల రవీందర్, కొలిపాక మల్లేశం, వెల్మ హన్మంతరెడ్డి, చంటి బాబు, గంగస్వామి, వెల్మ లత, సుద్దాల రేణుక తదితరులు పాల్గొన్నారు.

## గంగానది తీరంలో మల్యాల రేణుక ఎల్లమ్మ కు జలార్చన

మల్యాల /ప్రభాతవార్త



మల్యాల గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిర్వహిస్తున్న రేణుక ఎల్లమ్మ పట్నాలు, కళ్యాణ మహోత్సవం లో భాగంగా ఆదివారం రేణుక ఎల్లమ్మ ఉత్సవ విగ్రహాన్ని ధర్మపురి గంగా నది తీరానికి తీసుకెళ్లి జలార్చన నిర్వహించారు, ఈ సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి, అక్కడినుండి మల్యాల మార్కండేయ గుడి వద్దకు చేరుకొని భారీ ఊరేగింపుతో రేణుక ఎల్లమ్మ ఆలయానికి తరలించారు, కార్యక్రమంలో మల్యాల గీత కార్మిక సంఘం నాయకులు యాగండ్ల సుమన్ రాజా గౌడ్, మిమిక్రీ కళాకారుడు పొన్నం శ్రీనివాస్ గౌడ్, పరశురామ్ గౌడ్ శ్రీనివాస్ గౌడ్ తోపాటు సంఘ నాయకులు పాల్గొన్నారు

## అన్నదాతకు ఖిబడ్జెట్ఖి భరోసా సాగు రంగానికి కేంద్రం పెద్దపీట

**బిజెపి కిసాన్ మోర్చా రాష్ట ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి**

చొప్పదండి ప్రభాతవార్త,



కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ రైతులకు పూర్తి భరోసా కల్పించేలా ఉందని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్య క్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. 201314లో కేవలం ..21,933 కోట్లుగా ఉన్న వ్యవసాయ బడ్జెట్, నేడు సుమారు ఎనిమిదింతలు పెరిగి ..1.62 లక్షల కోట్లకు చేరడం శుభపరిణామం అని తెలిపారు. తెలంగాణ పత్తికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చేందుకు ప్రత్యేక ఖిటెక్స్టైల్ క్రాప్ మిషన్ఖిను ప్రకటించడం, రాష్ట్రంలో కొత్తగా క్వాలిటీ టెస్టింగ్ సెంటర్ల ఏర్పాటు కు పూనుకోవడం అభినందనీయం అని పేర్కొన్నారు. నూనెగింజల జాతీయ మిషన్ కింద తెలంగాణలోని ఆయిల్ పామ్ తోటలకు భారీగా సబ్సిడీలు అందనున్నాయి. ఉమ్మడి ఆదిలాబాద్ నిజామాబాద్ సోయాబీన్ సాగుకు కూడా ఊతం అందనుంది తెలిపారు . హైదరాబాద్‌లోని ఐఐఎంఆర్ కు నిధుల పెంపు తో తెలంగాణ చిరుధాన్యాల ఖశ్రీ అన్నఖి సాగులో దేశానికే దిక్సూచిగా మారనుంది అని పేర్కొన్నారు. 60 లక్షల మంది రైతులకు డిజిటల్ నమోదు ద్వారా పట్టా రైతులతో పాటు కౌలు రైతులకు కూడా సులభంగా రుణాలు అందనున్నాయి. అని పేర్కొన్నారు ఈ బడ్జెట్ రైతులకు మంచి భరోసాని ఇచ్చిందని తెలిపారు.

## సీఎం పర్యటన ...ఏర్పట్ల పరిశీలన...

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పురపాలక సంఘం ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు ఈ మేరకు మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామంలోని మైదానంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభ ఏర్పాట్లను గుమ్లాపూర్ సర్పంచ్ లింగాల ఆనంద్ సిఐ ప్రదీప్ కుమార్ ఎస్సై నరేష్ రెడ్డి పరిశీలించారు ఉప సర్పంచ్ రమణారెడ్డి పరిశీలించారు ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు పోలీసులు తెలిపారు

## రామ లక్ష్మణ జానకి,, జై బోలో హనుమాన్ కీ

**కొండగట్టు అంజన్న గిరిప్రదక్షిణ**

**భారీగా తరలివచ్చిన భక్తులు**

**నగర సంకీర్తనలతో హోరెత్తిన అంజన్న కొండలు**

మల్యాల/ ప్రభాతవార్త

ఎత్తైన కొండల మధ్య ఉన్న కొండగట్టు అంజన్న ఆలయంలో దర్శనానికి ప్రతినెల పౌర్ణమి రోజు చేపడుతున్న గిరి ప్రదక్షణ కార్యక్రమానికి అపూర్వ స్పందన లభిస్తుంది, ఆదివారం నిర్వహించిన 37 వ గిరి ప్రదర్శన మాఘ పౌర్ణమి సందర్భంగా శ్రీ స్వామివారి దివ్యదర్శనం కోసం ఉమ్మడి కరీంనగర్ జిల్లా నలుమూలల నుండి భారీ ఎత్తున భక్తులు గిరి ప్రదర్శనకు తరలివచ్చి రామలక్ష్ మ్మణ జానకి,,, జై బోలో హనుమాన్ కి,,,,,,, జైశ్రీరామ్,,, జై హనుమాన్,,,, నామస్మరణలతో నగర సంకీర్తనలతో కాలినడకన భక్తులు గిరి ప్రదర్శనలో పాల్గొన్నారు, కొండ కింద హనుమాన్ విగ్రహం వద్ద దర్శనం చేసుకున్న అనంతరం హనుమాన్ చాలీసా పఠనం, భక్తి గీతాలు రామనామ స్మరణ లతో గిరి ప్రదర్శనలో భక్తులు పాల్గొనడంతో అంజన్న కొండలు భక్తి పరవశం అయ్యాయి, అనంతరం కొండగట్టు పైన అంజన్న ఆలయంలో స్వామివారిని దర్శించుకున్నారు, ఈ సందర్భంగా, సురేష్ మహారాజ్ ఆత్మారాం స్వామీజీ, విజయవాడకు చెందిన విద్యా శంకరనంద చార్యులు భక్తులతో పాల్గొని, శ్రీరాముడు ఆంజనేయస్వామి చరిత్రను భక్తులకు వివరించారు, సీతారామ లక్ష మ్మణ జానకి వేషధారణలో సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి, కార్యక్రమ లో మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్, యువజన కాంగ్రెస్ నాయకులు నేరెళ్ల సతీష్ రెడ్డి, తోపాటు పలువురు సర్పంచులు నాయకులు పాల్గొన్నారు,



## కెసిఆర్ కి సిట్ వేధింపులకు నిరసనగా ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం

మల్యాల/ప్రభాతవార్త



బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని, ఫోన్ టాపింగ్ కేసులో కెసిఆర్ కు సిట్ విచారణకు పిలవడం పన్లిరసనగా ఆదివారం మండల బి ఆర్ ఎస్ నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి, బ్లాక్ చౌరస్తా నుండి అంగడి బజార్ వరకు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, అనంతరం అంగడి బజార్ వద్ద ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు, కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

# మునిసిపల్ ఎన్నికలలో కాషాయ జెండా ఎగురవేస్తాం

**-బిజెపి జిల్లా ఇన్చార్జ్ ఇనుగాల పెద్దిరెడ్డి**

**-వేములవాడలో మునిసిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం**

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:



మునిసిపల్ ఎన్నికలలో కాషాయ జెండా ఎగిరేసేందుకు ప్రతి కార్యకర్త సిద్ధం కావాలని బిజెపి జిల్లా ఇన్చార్జ్ మాజీమంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి అన్నారు. వేములవాడ మున్సిపల్ ఎన్నికలపై పట్టణ బిజెపి అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ అధ్యక్షతన జరిగిన సన్నాహ క సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో ఇనుగాల పెద్దిరెడ్డి మాట్లా డుతూ రాజన్న క్షేత్రంలో గత మూడు రోజుల నుంచి జరుగుతున్న పరిణామాలు కాషాయ జెండా ఎగరవేయడానికి అనుకూలంగా



కనిపిస్తున్నాయనీ అన్నారు. దేశంలో కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి తోపాటు స్థానిక సంస్థల కు నిధులు కేటాయిస్తూ పట్టణాల అభివృద్ధికి బిజెపి ప్రభుత్వం పని చేస్తున్నదని అన్నారు. వేములవాడ పట్టణాన్ని మరింతగా అభివృద్ధి చేసేందుకు ప్రజలందరూ ఈ మున్సిపల్ ఎన్నికలలో బిజెపి పార్టీకి ఓటు వేయాలని కోరారు. మునిసిపల్ ఎన్నికలలో కార్యకర్తలు నాయకులు కలిసికట్టుగా పనిచేసి బిజెపి విజయానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గోపి, మాజీ జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ , నాయకులు లింగంపల్లి శంకర్, సిరికొండ శ్రీనివాస్ ,బండ బండ మల్లేశం, గోపు బాలరాజు, కృష్ణస్వామి, సత్తయ్య తోపాటు మున్సిపల్ లోని 28 వార్డుల బిజెపి కౌన్సిలర్ అభ్యర్థులు పట్టణ కమిటీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# కేసిఆర్‌కు సిట్ నోటిసులు ఇవ్వడంపై భగ్గుమన్న బీఆర్ఎస్ శ్రేణులు

**-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం**

రుద్రంగి ప్రభాత వార్త:

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు సిట్ నోటీసులు జారీ చేయడం ఇది కాంగ్రెస్ ప్రభుత్వ కక్షసాధింపు చర్యగా భావిస్తూ దీనికి నిరసనగా రుద్రంగి మండల బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు నల్ల కండువాలు ధరించి, రోడ్డుపై బైఠాయించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పాలన చేతగాక డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ బీఆర్ఎస్ నాయకులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టికి ప్రజల్లో ఆదరణ పేరుగుతుందని అది జీర్ణుంచుకోలేకే మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ పై ఫోన్ టాపింగ్ తెరమీదకు తెచ్చారన్నారు. మీరు ఎన్ని జిమ్మిక్కులు చేసిన మచ్చలేని కేసిఆర్ ను మీరు ఏమి చేయలేరని, ఒక వేల కేసిఆర్ ను టచ్ చేస్తే తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆగ్రాహానికి గురికాక తప్పదని, వచ్చే



మున్సిపల్ ఎన్నికల్లో ఓటుతో మీకు ప్రజలు బుద్ధి చెపుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరక్టర్ ఆకుల గంగారాం, బీఆర్ఎస్ పార్టీ నాయకులు దయ్యాల కమలాకర్, గంగం మహేష్, మంచే రాజేశం, చెప్యాల గణేష్, అల్లూరి గంగారెడ్డి, ఉప్పులూటి గణేష్, కంటె రెడ్డి, అంబాటి రాములు, బొడ్డు మల్లయ్య, బోయిని చంద్రయ్య, దయ్యాల పెద్దులు, కొడిగంటి శ్యాం తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కేసులను బీఆర్ఎస్ ప్రజా క్షేత్రంలోనే తేల్చుకుంటుంది

**-బీఆర్ఎస్ పార్టీ నాయకులు మేడిపల్లి వివేక్ రెడ్డి**

వేములవాడ రూరల్, ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, పదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్‌పై కాంగ్రెస్ పార్టీ రాజకీయ కక్ష్య సాధింపు చేస్తుందని.. బొగ్గు స్కాంపై సమాధానం చెప్పే దమ్ములేకనే సీఎం రేవంత్ వరుసగా నోటీసుల డ్రామా ఆడుతున్నారని టిఆర్ఎస్ పార్టీ నాయకులు మేడిపల్లి వివేక్ రెడ్డి ఆరోపించారు. బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ నోటీసులు ఇవ్వడాన్ని వివేక్ రెడ్డి ఖండించారు. తెలంగాణలో ప్రజాపాలన కాదు, నోటీసుల పాలన, డైవర్షన్ పాలన, కక్ష య సాధింపు పాలన నడుస్తుందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, పదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్‌పై కాంగ్రెస్ పార్టీ రాజకీయ కక్ష య సాధింపు చేస్తుందని ఆరోపించారు. బొగ్గు స్కాంపై సమాధానం చెప్పే దమ్ములేకనే సీఎం రేవంత్ వరుసగా నోటీసుల డ్రామా ఆడుతున్నారు. పాలనా వైఫల్యం, కాంగ్రెస్ వరుస స్కాంల నుంచి దృష్టి మళ్లించేందుకే సిట్ నోటీసులు ఇచ్చింది. ఎన్ని కుట్రలు పన్నినా, ఎన్ని కేసులు పెట్టినా బీఆర్ఎస్ నాయకులు సింహాల్లా గర్జిస్తూనే ఉంటారని పేర్కొన్నారు. . కేసీఆర్ వెంట తెలంగాణ సమాజం అంతా ఉందని, అక్రమ కేసులకు, నోటీసులకు భయపడేది లేదని స్పష్టం చేసారు.. అక్రమ కేసులను ప్రజాక్షేత్రంలోనే బీఆర్ఎస్ తేల్చుకుంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అరాచక పాలనను తెలంగాణ ప్రజలందరూ గమనిస్తున్నారని, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టడానికి ప్రజలు సిద్ధం అయ్యారని వివేక్ రెడ్డి పేర్కొన్నారు...

# ఘనంగా శ్రీ గండి వెంకటేశ్వర స్వామి జాతర మహోత్సవం

రుద్రంగి ప్రభాత వార్త:

రుద్రంగి అటవీప్రాంతంలో వెలసిన శ్రీ గండి వెంకటేశ్వర స్వామి వారి జాతర మహోత్సవం ఆదివారం రోజున ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండే ప్రజలు ఎంతో భక్తి శ్రద్ధలతో గండి వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. అటవీ ప్రాంతంలో స్వయంబుగా వెలసిన శ్రీ గండి వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లిస్తే



కోరిన కోరికలు నెరవేరుస్తాడని నమ్ముతూ ప్రతి సంవత్సరం జాతర నిర్వహిస్తున్నట్టు తెలిపారు. జాతర మహోత్సవనికి వచ్చే భక్తుల కోసం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జాతర ఏర్పాట్లు ఘనంగా నిర్వహించారు.

# *ముత్తారంలో రేపటి నుండి సీఎం కప్ క్రీడలు*

**ముత్తారం, ప్రభాతవార్త:** ముత్తారం మండల కేంద్రంలో 2025 సంవత్సరానికి గాను సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలు ఈ నెల 3, 4వ తేదీల్లో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతాయని పేర్కొన్నారు. మండలంలోని క్రీడాకారులు తమ పేర్లను ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకున్న పత్రం, ఆధార్ కార్డు తీసుకుని మంగళవారం ఉదయం 9 గంటలకు చేరుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు వ్యాయామ ఉపాధ్యాయులు కె. వెంకటేష్ (9989848858), డి.రజిత (9603305700), ఎస్.స్వప్న (6302990071)లను సంప్రదించాలని కోరారు.

# వేములవాడ వార్త

## జోగాపూర్‌లో కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

చందుర్తి ప్రభాతవార్త:



చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం దద్దం చేశారు, చందుర్తి మండలం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను బిఆర్ఎస్ నాయ కులు దగ్ధం చేయగా ఇందుకు నిరసనగా జోగాపూర్ గ్రామంలో ఉప సర్పంచ్ గంట మల్లేశం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అమర బండ సాయి కుమార్ ఆధ్వర్యంలో కెసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫోన్ టాపింగ్ కేసులో ప్రధాన ముద్దాయి అయిన కెసిఆర్ ను సిట్ విచారిస్తే జీర్ణించుకోని బీ ఆర్ఎస్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేయడం ఎంతవరకు సమంజసం ఉన్నారు, ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గదరాశి రాజు, గొల్లపల్లి నారాయణ, చింతం రాధశంకర్, టేకుమట్ల రేణుక ఎల్లయ్య, నాయకులు నాగం గణేష్, పల్లి ప్రశాంత్, గొల్లపల్లి పవన్, అనిల్, రవి బాలరాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేత

**-ఎంపీ చైర్మన్ చెలుకల తిరుపతి**

రుద్రంగి ప్రభాత వార్త:



గ్రామీణ యువత క్రీడల్లో మరింత రాణించాలని, క్రీడల వల్ల క్రమశిక్షణ పెరుగుతుందని, మానసిక, శారీరక ఉల్లాసం కలుగుతుందనిఎంపీ చైర్మన్ చెలుకల తిరుపతి అన్నారు. ఆదివారం రుద్రంగి మండల కేంద్రంలోని రుద్రంగి టీమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ క్రికెట్‌టోర్నమెంట్ ముగింపు వేడుకకు నాయకులు హాజరై మొదటి బహుమతి 25 వేల రూపాయలు తంగళ్లపల్లి, రెండవ బహుమతి 15 వేల రూపాయలు రుద్రంగిటీమ్ జట్లకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతను ఉత్సాహపరుచాలనే ఉద్దేశ్యంతో గ్రామంలో రుద్రంగి టీమ్ సభ్యులుఉమ్మడి కరీంనగర్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమన్నారు. గ్రామీణ యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రీడలపై దృష్టిసారించాలన్నారు. యువత ఉన్నత స్థాయికి ఎదగాలంటే చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. క్రీడల వల్ల క్రమశిక్షణ పెరుగుతుందని, మానసిక, శారీరక ఉల్లాసం కలుగుతుందన్నారు. ప్రథమ బహుమతి 25 వేలు దాత బోయిని రాజు, ట్రోఫీల దాత ఎర్రం గంగనర్సయ్య బ్రదర్లతో పాటు పలువురుదాతాలను శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రం గంగనర్సయ్య, తర్రె మనోహర్, నంద్యాడపు వెంకటేష్, ఇప్ప మహేష్, ఉప్పులూటిగణేష్, ఎర్రం అరవింద్, పుట్కపు మహిపాల్, క్రీడాకారులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

# కేసీఆర్‌ను చులకనగా చూపించేందుకు రేవంత్‌రెడ్డి కుట్రలు

**ఆంధ్రోళ్లకు తొత్తుగా మారి ఉద్యమ పటిమ తెలియని మూర్ఖుడు రేవంత్‌రెడ్డి**

**కాంగ్రెస్ సర్కార్‌ను ప్రజలు తిరస్కరించారని పోలీసులకు ముందే తెలిసింది**

**ఎన్నికలు ఎప్పుడొస్తాయని యావత్ తెలంగాణ ప్రజలు రోజులు లెక్కపెడ్తారు**

**నిరసన కార్యక్రమంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

రామగిరి ప్రభాతవార్త:





తెలంగాణ జాతిపిత, తెలంగాణ రాష్ట్ర సాధకులు మాజీ సీఎం కేసీఆర్‌ను ఈ సమాజం, ప్రజల ముందు చులకనగా చూపించేందుకు రేవంత్‌రెడ్డి కుట్రలు చేస్తున్నాడని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. రాజకీయ కక్ష సాధింపు కార్యక్రమంలో భాగంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కు అక్రమంగా సిట్ పోలీసులు నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్త నిరసనలో బాగంగా రామగిరి మండలం నాగేపల్లి ఎక్స్ రోడ్ నుండి సెంటినరీ కాలనీ తెలంగాణ చౌరస్తా వరకు బైక్ ర్యాలీ అనంతరం తెలంగాణ చౌరస్తా లో ప్రభుత్వం దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఆనాడు సోనియాగాంధీ మెడలు వంచి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకుని పదేళ్ల కాలంలో రాష్ట్రాన్ని అగ్రగామిలో నిలిపిన గొప్పనాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. ఆంధ్రావాళ్లకు తొత్తుగా మారి సంచులు మోసే రేవంత్‌రెడ్డి తెలంగాణ పోరాట పటిమ, ఉద్యమం గురించి తెలియని మూర్ఖుడు అని అన్నారు. ఓటుకు నోటు కేసులో రెడ్‌హ్యాండెడ్‌గా రేవంత్‌రెడ్డి దొరికిన విషయాన్ని యావత్ తెలంగాణ ప్రజలు గమనించారని ఆయన గుర్తు చేశారు. కుట్రలు కుతంత్రాలతో కేసీఆర్‌ను సమాజం ముందు చిన్నగా చూపించాలనే ప్రయత్నాన్ని ప్రజలు గమనిస్తూనే ఉన్నారని అన్నారు. ఏదో ఒక నింద మోపి దాని మీద బతుకాలనే నీచ ఆలోచనకు యావత్ తెలంగాణ సమాజం కాంగ్రెస్ ప్రభుత్వ నీతిని అర్థం చేసుకుంటున్నారని, నేటి యువ ఓటర్లకు కాంగ్రెస్ నీతిని రేవంత్‌రెడ్డి చూపిస్తున్నాడని అన్నారు. తెలంగాణ ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేయాలని పార్టీ ఆదేశిస్తే రామగిరిలో ముందుగానే గమనించి ఈ ప్రభుత్వం అనాథగా మారిందని, ప్రజల నుంచి తిరస్కరించబడిందని ముందే వాళ్లు దహనం చేయడం సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, రేవంత్ పాలనపై విసుగు చెందిన యావత్ తెలంగాణ ప్రజలు ఎన్నికలు ఎప్పుడు వస్తాయని రోజులు లెక్కపెడుతున్నారని, అవకాశం వస్తే రేవంత్‌రెడ్డిని, ప్రభుత్వాన్ని సముద్రంలో కలుపాలని, కృష్ణాగోదావరిలో సాగనంపాలని ఎదురుచూస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉండే వంద మంది నాయకుల్లో పది మంది తొత్తులు తప్ప మిగితా 90మంది ఈ ప్రభుత్వాన్ని చీడనాడుతాండ్లని ఆయన గుర్తు చేశారు. పదేళ్లలో ఈ రాష్ట్రాన్ని సమాజాన్ని అగ్రస్థానంలో నిలిపిన కేసీఆర్‌ను చిల్లర నోటీసులు ఇచ్చి ఫోన్ ట్యాంపింగ్ పేరుతో బదనాం చేస్తున్నారని, ఫోన్ ట్యాంపింగ్ ఎవరు చేస్తారో దానికి సంబంధించిన విధివిధానాలు రాజ్యాంగంలో రాసి ఉన్నా కేసీఆర్‌పై కుట్రలు చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వనీతిని ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయడంతో నియోజకవర్గ బీఆర్ఎస్ శ్రేణులు ముందు వరుసలో ఉండాలన్నారు. ప్రభుత్వ పనితీరుపై నిరసన తెలుపడం ప్రజాస్వామ్యం కల్పించిన హక్కు అని, ఈ విషయంలో పోలీసులు అత్యుత్సాహం చూపించవద్దని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు శంకేసి రవి, మేదర బోయిన కుమార్ యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ కాపర బోయిన శ్రీదేవి భాస్కర్, మంథని చంటి, నాగేల్లి సాంబయ్య, పుల్లెల కిరణ్, తాటికొండ శంకర్, మేకల సంపత్ యాదవ్, ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, బొమ్మగాని అనిల్ గౌడ్, దాసరి మల్లేష్, గిటుకు శ్రీనివాస్, భూక్య ఆశ కుమారి, గాజుల ప్రసాద్, బుర్ర శంకర్ గౌడ్, మైదం కుమార్, సైన్ల సత్యనారాయణ,రొడ్డ శ్రీనివాస్, దామెర శ్రీనివాస్, వేగోళపు మల్లయ్య గౌడ్, జగన్నాధుల హరీష్,అమ్ముల కృష్ణ, యాకుబ్, బొంకూరి పోశం, రాచకొండ లచ్చన్న, తదితరులు పాల్గొన్నారు.

# మంథని వార్త

## ఆసంపల్లి వాసుకు ఘన సన్మానం

మంథని ప్రభాతవార్త ;



సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఆసంపల్లి వాసు ఆసియన్ ఇంటర్నేషనల్ కల్చరల్ అకాడమీ ఆర్గనైజేషన్ ద్వారా డాక్టరేట్ పొందిన సందర్భంగా ఆదివారం సెక్యూరిటీ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. పాండిచ్చేరిలో అందుకున్న ఈ గౌరవ డాక్టరేట్ ను పొలిటికల్ బిజినెస్ సోషల్ సర్వీస్ లో విశేషమైన సేవలు అందించిన శ్రీనివాస్(వాసు )ను తెలంగాణ సెక్యూరిటీ అసోసియేషన్ వారు సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాసు కు గౌరవ డాక్టర్ రావడం తమకు ఎంతో ఆనంద దాయకమని భవిష్యత్తులో దీని స్ఫూర్తితో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని వారు కోరారు.

## దొడ్డ రాజయ్య మృతి పట్ల కాంగ్రెస్ నాయకుల సంతాపం

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ పెద్దనాన్న దొడ్డ రాజయ్య అడవి శ్రీరాంపూర్ గ్రామంలో ఇటీవల పరమపదించగా, వారి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు. ముత్తారం మండల మాజీ జెడ్పిటిసి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, కమాన్‌పూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య, ముత్తారం మండలం మైనార్టీ సెల్ అధ్యక్షులు వాజిద్ పాషా, ముత్తారం మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, ముత్తారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బక్కతట్ల వినీత్ ఆదివారం అడవి శ్రీరాంపూర్ గ్రామానికి వెళ్లి రాజయ్య చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అడవి శ్రీరాంపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు దేశిని రాజేశం, ఉప సర్పంచ్ అనవేన హరిత తిరుపతి, వార్డు సభ్యులు దామ మదన్, తుమ్మల సదయ్య, మార్త మహేందర్, సాదా స్వామి, కోమలత, నాయకులు తోడేటి శశి కుమార్, గట్టు సదయ్య, నాంసాని సదయ్య, భూపెల్లి సుదర్శన్, మారుపాక మధుకర్, లక్కం రాజు, రామ్ రాజయ్య, కలవైన సదయ్య, బందెల మల్లయ్య, మూగ రాజేశం, పొలం ఎల్లయ్య తదితరులున్నారు.

## ఇనుముల శంకరయ్యకు ఘనంగా నివాళులు

మంథని ప్రభాతవార్త ;

మంథని పట్టణంలోని ఏడవ వార్డుకు చెందిన మాజీ అటవీశాఖ ఉద్యోగి ఇనుముల శంకరయ్య కు ఆదివారం ఘనంగా నివాళులర్పించారు. మాజీ ఉప సర్పంచ్ హైకోర్టు న్యాయవాది ఇనుముల సతీష్ తండ్రి శంకరయ్య గత సంవత్సరం మరణించగా నేడు ప్రథమ వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సందర్భంగా ఆయన చిత్రపటానికి పలు వురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమానికి మంథని ప్రాంతం లోని పలువులు సర్పంచ్ లతో పాటు మాజీ ప్రజా ప్రతినిధులు, వ్యాపారవేత్తలు పాల్గొనీ నివాళులు అర్పించారు.



## ముత్తారం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడిగా కోల విజయ్ నియామకం

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కోల విజయ్ నియమితులయ్యారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబుల ఆదేశాల మేరకు ఈ నియామకం జరిగినట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ ఆదివారం ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతానికి విజయ్ కృషి చేస్తారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించిన మంత్రి శ్రీధర్ బాబుకు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీను బాబుకు, మండల నాయకత్వానికి కోల విజయ్ కృతజ్ఞతలు తెలిపారు.

## సీసీ కెమెరా పనులను పరిశీలించిన సర్పంచ్

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో సీసీ కెమెరాల పనులను ఆదివారం గ్రామ సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి పరిశీలించారు. గ్రామంలో తరచూ దొంగతనాలు జరుగుతుండడంతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నారు. త్వరగా సీసీ కెమెరాల పనులను పూర్తి చేసి అందు బాటులోకి తీసుకురావాలని సర్పంచ్ శారద టెక్నీషియన్ రాజుకు సూచించారు.

## యువ న్యాయవాదికి కలసి రానున్న కుటుంబ నేపథ్యం

**-మంత్రి శ్రీధర్ బాబు ఆశీస్సులతో ఎన్నికల బరిలోకి**

మంథని ప్రభాతవార్త:



మున్సిపల్ ఎన్నికల్లో మంథని పట్టణంలోనీ ఐదవ వార్డు నుండి మంత్రి శ్రీధర్ బాబు ఆశీస్సులతో బరిలో నిలిచిన యువ న్యాయవాది ముస్కుల సహేందర్ రెడ్డి కి కుటుంబ నేపథ్యం తో పాటు మంత్రి శ్రీధర్ బాబు సహకారం ఎంతో ఉపయోగపడుతుంది. విద్యావం తుడిగా న్యాయవాదిగా ఉన్న సహేందర్ రెడ్డి కి ఐదవ వార్డు పరిధిలోని గంగాపురి, కూచిరాజుపల్లి శ్రీరాంనగర్ ,గొల్లగూడెం తదితర ప్రాంతాల ప్రజల సమస్యల పైన రైతు కుటుంబం నుండి వచ్చిన సహేందర్ రెడ్డికి పూర్తిస్థాయిలో అవగాహన ఉంది. తన సోదరుడు జిల్లా కిసాన్ సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్ రెడ్డి స్వతహాగా వ్యవసాయం చేస్తూ అందరికీ అందుబాటులో ఉంటూ రైతు సమస్యల పైన పూర్తి స్థాయిలో అవగాహన ఉన్న వ్యక్తిగా వారికి చేదోడు వాదోడుగా ఉంటూ ప్రతి ఇంటి రైతుతో సంబంధం కలిగి ఉంది. ఈ నేపథ్యంలో ముస్కుల సహేందర్ రెడ్డి ఐదవ వార్డ్ నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ వేసిన నేపథ్యంలో మంత్రి శ్రీధర్ బాబు అండదండ లతో బరిలో నిలువనున్నారు. సహిందర్ రెడ్డి కుటుంబ నేపథ్యం పూర్తిగా వ్యవసాయంతో ముడిపడి ఉండడంతో ఆ ప్రాంతానికి చెందిన రైతులు రైతు కూలీలు అందరూ ఆయనకు మద్దతుగా నిలబడే అవకాశం ఉంది. నామినేషన్ల ఉపసంహరణ అనంతరం ప్రచారాన్ని ప్రారంభిం చనున్నారు. మున్సిపల్ కౌన్సిలర్ గా న్యాయవాది, చదువుకున్న వ్యక్తి ఉంటే తమ ప్రాంతానికి అన్ని రకాలుగా న్యాయం జరుగుతుందని ఐదవ వార్డ్ ప్రజలు భావిస్తున్నారు.

## జెఎస్ఓగా ఎంపికైన ఈశ్వర్



**రామగిరి ప్రభాతవార్త:** కొత్తగూడెంలో ఆదివారం జరిగిన సింగరేణి ఇంటర్నల్ జూనియర్ సైంటిఫిక్ ఆఫీసర్ ఎగ్జామ్ లో రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన ఈశ్వరచంద్ర సాయి ప్రతిభ కనబరిచి జే ఎస్ ఓ పోస్టుకు ఎంపికయ్యాడు. ఈశ్వరచంద్ర సాయి, ప్రస్తుతం మందమర్రి రీజినల్ కోల్డ్ టెస్టింగ్ ల్యాబ్ లో అసిస్టెంట్ కెమిస్ట్ గా పని చేస్తున్నారు. ఈయన ఎంపిక పట్ల స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ పివి రావు, మిత్రులు భోగే సతీష్, బొంగరాల రవి హర్షం వెలిబుచ్చారు.

# మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ సిట్ నోటీసుపై నిరసిస్తూ ధర్నా

వెల్గటూర్ ప్రభాతవార్త:

వెల్గటూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా ప్రధాన కూడలి లో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుకు అక్రమ సిట్ నోటీసులు ఇవ్వడం పై వేధింపులకు గురి చేస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ధర్నా చేపట్టారు ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చల్లూరి రామచందర్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు 420 హామీలు నెరవేర్చకుండా మా పార్టీ నాయకులైన కేటీఆర్, హరీష్ రావు సంతోష్ రావు పై సిట్ అనే పేరుతో అక్రమ కేసులు పెడుతూ మా నాయకులను వేధిస్తున్నా రు. ఈ ప్రభుత్వం ప్రజలకు మౌలిక వసతులను కల్పించడంలో విఫలం అయింది. రైతులను మోసపుచ్చడం రైతు బంధు ఇప్పటివరకు వేయలేకపోవడం మహిళలకు ఇస్తానన్న 2500 ఇవ్వకపోవడం లాంటి అమలు కానీ హామీలిచ్చి గద్దెనెక్కింది. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమం లో తీళిళీ పార్టీ నాయకులు పత్తిపాక వెంకటేష్, కొప్పుల సురేష్, మూగల స్నత్య, రంగు తిరుపతి, ఎర్రోళ్ల మహేష్, కుమ్మరి వెంకటేష్, బిడారి తిరుపతి, ద్యావనపల్లి సుధాకర్, కొప్పుల సాగర్, రామిళ్ళ సనీల్, మొకెనపల్లి రాజమ్మ, ద్యావనపల్లి శివరాజం, బందెల నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు





## కాంగ్రెస్ ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం

గొల్లపల్లి, ప్రభాతవార్త:



తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పై రాజకీయ కక్ష సాధించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం సిట్ పేరుతో వేధింపులకు పాల్పడుతోందని భారత రాష్ట్ర సమితి శ్రేణులు మండిపడ్డారు. కేసీఆర్ కు సిట్ నోటీసులు జారీ చేసిన నేపథ్యంలో, బి ఆర్ ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ పిలుపుమేరకు ఆదివారం గొల్లపల్లి మండల కేంద్రంలో పార్టీ శ్రేణులు కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా సాగుతున్న ఈ చర్యలు తెలంగాణ ప్రజల ఆత్మగౌరవంపై చేసిన దాడిగా భావిస్తున్నామని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి కక్షపూరిత చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలైన యువతకు ఉద్యోగాలు, రైతులకు మద్దతు ధర, మహిళలకు భద్రత, ఆరు గ్యారంటీల అమలు జరగలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ప్రశ్నించకుండా ఉండేందుకు ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఇలాంటి రాజకీయ దాడులకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రాజకీయ వేధింపులు నిలిపివేసి, సిట్ డ్రామాను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గోస్కుల జలంధర్, యూత్ అధ్యక్షులు చెవుల రవీందర్, మాజీ ఎంపీపీ నక్క శంకరయ్య, వైసిపి ఆవుల సత్తయ్య, మాజీ సర్పంచులు అలిశెట్టి రవీందర్, నల్ల శ్యామ్, బలభక్తుల కిషన్ ,కచ్చు కొమురయ్య, ఎరవేని రమేష్ ,కందుకూరు సత్తయ్య, కందుకూరి చిరంజీవి, మారంపల్లి బాబు, మాజీ ఎంపిటిసిలు ఇప్ప మల్లేష్, కొక్కుల భూమయ్య, గుడ్ల రాజేశం, మాజీ ఉప సర్పంచులు ఎడమల మల్లారెడ్డి, మారం రాజశేఖర్, మాజీ ఏ ఎం సి చైర్మన్ కాంపెల్లి హనుమండ్లు, వైస్ చైర్మన్ కనుకుట్ల లింగారెడ్డి, మాజీ ఫాక్స్ చైర్మన్ గందె వెంకట మాధవరావు, వైస్ చైర్మన్ నవ్వ తిరుపతి, నాయకులు కనుకుట్ల లింగారెడ్డి, సామల వీరాస్వామి, కోమల్ల జలందర్, తొట్ల లక్షీ మ్మరాజం, దావుల రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపురిలో బిఆర్ఎస్ నాయకుల నిరసన

ధర్మపురి, ప్రభాతవార్త:



మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను సిట్ విచారణకు పిలవడాన్ని నిరసిస్తూ ధర్మపురి పట్టణంలో బిఆర్ఎస్ నేతలు ఆదివారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి, అంబేద్కర్ చౌరస్తా వద్దకు చేరుకున్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు ఇస్తూ, నిరసన చేపట్టి రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోవిందరాజుల స్వామివారి కళ్యాణ మహోత్సవంలో చల్మెడ

చందుర్తి ప్రభాతవార్త:



చందుర్తి మండలం సనుగుల గ్రామంలో జరిగిన శ్రీ గోవిందరాజుల స్వామివారి కళ్యాణ మహోత్సవంలో బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరై ప్రత్యేక పూజలు చేశారు, ఈ సందర్భంగా అర్చకులు లక్షీ ్మనరసింహారావుకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు, చెల్మడ వెంట మాజీ కేడిసీసీ డైరెక్టర్ జలగం కిషన్ రావు, నాయకులు రాఘవరెడ్డి బైరగొని రమేష్, లింగంపల్లి కరుణాకర్, రాజయ్య, గోపాల్, గబ్బర్ సింగ్, చందు, హైమద్ తదితరులు ఉన్నారు.

## మండల వ్యాప్తంగా బిఆర్ఎస్ నిరసన

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త:



కేసీఆర్‌ను సిట్ విచారణ పేరుతో ఉద్దేశపూర్వకంగా వేధిస్తున్నారంటూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలకు పిలుపు ఇవ్వగా తంగళ్ళపల్లి మండల వ్యాప్తంగా గులాబీ శ్రేణులు భగ్గుమన్నారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ దిష్టిబొమ్మలను పలు గ్రామాల్లో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పలువురు బిఆర్ఎస్ నేతలు మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ కు సిట్ నోటీసులు ఇవ్వడం హేయమైన చర్య అని అన్నారు. కోట్లాది మంది తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన కేసీఆర్ కు నోటీసులు పంపడం కాంగ్రెస్ ప్రభుత్వ రాజకీయ నిరంకుశత్వానికి నిదర్శనమని మండిపడ్డారు. కేసీఆర్ కు సిట్ నోటీసులు ఇవ్వడం వెనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైరెక్షన్‌లోనే ఈ డ్రామా నడుస్తుందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేక, పాలనలో పూర్తిగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం తమ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఈ నోటీసుల నాటకాన్ని తెరపైకి తీసుకొచ్చిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, మండల బిఆర్ఎస్ నాయకులు పబ్బతి విజయవేందర్ రెడ్డి, కోడి అంతయ్య, మాట్ల మధు, కోడూరు భాస్కర్, బండి దేవదాస్, సింగిరెడ్డి రవీందర్ రెడ్డి, అంకారపు రవీందర్, పడగల రాజు, వేణుగోపాలరావు, మదన్ రెడ్డి, దుబ్బాక రమేష్, నక్క రవి, బుస్స లింగం, ఆసాని శ్రీకాంత్ రెడ్డి, రమణారెడ్డి, బండి జగన్, రామా గౌడ్, అమరేందర్ రావు, సత్య నారాయణ రెడ్డి, జక్కుల రవీందర్, వేల్పుల రాజు, అవధూత మహేందర్, అలవాల సాయి, నాగేశ్వరరావు, పలు గ్రామాల సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## మున్నూరు కాపు సంఘం అధ్యక్షులుగా మహేష్

గొల్లపల్లి, ప్రభాతవార్త:



గొల్లపల్లి మండల కేంద్రంలోని మున్నూరు కాపు సంఘ భవనంలో ఆదివారం నిర్వహించిన సభ్యుల సమావేశంలో సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. సభ్యుల సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో అధ్యక్షులుగా కట్ట మహేష్‌ను ఎన్నుకున్నారు. అలాగే ఉపాధ్యక్షులుగా పడాల చిన్న సత్తన్న, ప్రధాన కార్యదర్శిగా బోనగిరి పవన్, సహాయ కార్యదర్శిగా బీమా శంకరన్న, గౌరవ అధ్యక్షులుగా గంగుల రవీందర్, కోశాధికారిగా పుప్పాల లక్ష ్మణ్, సహాయ కోశాధికారిగా పడాల పెద్ద సత్తన్నలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అధ్యక్షులు మహేష్ మాట్లాడుతూ, మున్నూరు కాపు సంఘం అభివృద్ధి, ఐక్యత మరియు సంక్షేమం కోసం అందరినీ కలుపుకొని సమిష్టిగా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

గొల్లపల్లి, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం లోత్తునూర్ గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ కమిటీ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ సర్పంచ్ ఆకుల సుమన్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షునిగా రేగొండ సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా మైధం తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా పొన్నం స్వామి గౌడ్, కోశాధికారిగా పుట్టపాక సత్యం, ప్రచార కార్యదర్శులుగా కొప్పు గంగాధర్ మరియు నర్సింగోజు లక్షీ ్మకాంతం, కార్యదర్శులుగా గొల్ల రాజేష్, గుంటుకుల తేజ, సామల గంగారం లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బోనాల రత్నయ్య, బోడకుంటి రాయమల్లు, ఉపసర్పంచ్ ఒరగంటి మల్లేష్, సభ్యులు మైదాం శంకరయ్య, బొంగోని సుధాకర్, అప్పనీ వెంకటేష్, చిరుత సాయి, బోనాల లక్ష్మీకాంతం, గుంటుకుల జగదీష్, గుంటుకుల చంద్రయ్య, ఒరగంటి నరేష్, లక్కం తిరుపతి, వార్డు సభ్యులు రాజు, శ్రీకాంత్‌తో పాటు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బీజేపీ ప్రచార హోరు..

### -డివిజన్లలో ఇంటింటికీ వెళ్తున్న అభ్యర్థులు

**యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:** రామగుండం నగర పాలక సంస్థ ఎన్నికల బరిలో భారతీయ జనతా పార్టీ తన ప్రచారాన్ని ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా నగరంలోని 14, 16, 17, 19 వార్డులలో బీజేపీ మండల అధ్యక్షులు ఆకుల శశి కుమార్ నేతృత్వంలో ఎన్నికల ప్రచారాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆకుల శశి మాట్లాడుతూ.. నగర పాలక ఎన్నికలలో పోటీ చేస్తున్న బీజేపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. వార్డులలోని గడప గడపకు తిరుగుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేపట్టిన అభివృద్ధి పనులను, కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. బీజేపీ అభ్యర్థుల గెలుపుతోనే నగరంలోని వార్డులన్నీ అభివృద్ధి పథంలో పయనిస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో సీనియర్ నాయ కులు మూకిరి రాజుతో పాటు వివిధ వార్డుల అభ్యర్థులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పెద్దపల్లి అభివృద్ధికి పట్టం కట్టండి

■ ఎమ్మెల్యే విజయరమణ రావు

■ 33 మంది కాంగ్రెస్ అభ్యర్థులను ప్రకటించిన ఎమ్మెల్యే

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి మున్సిపల్ ఎన్నికల నగారా మోగడంతో పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఎన్నికల ప్రచారంలో వేగం పెంచారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పట్టణాభివృద్ధిపై తన మార్కును వివరిస్తూనే, మున్సిపాలిటీలోని 36 వార్డులకు గాను 33 వార్డుల కాంగ్రెస్ అభ్యర్థులను అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా రంగంపల్లి 10వ వార్డు మాజీ కౌన్సిలర్ గాదె మాధవి ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా, ఆమెకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.గత రెండేళ్ల పాలనలో సుమారు 77.50 కోట్ల రూపాయలతో పెద్దపల్లి ముఖచిత్రాన్ని మార్చేశామని ఎమ్మెల్యే వివరించారు. 40 కోట్లతో సిసి రోడ్లు, డ్రైనేజీలు, మరో 7.5 కోట్లతో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఆధునీకరణ, ఇండోర్ స్టేడియం కోసం 2.5 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకు కొత్త వాటర్ ట్యాంకులు నిర్మిస్తున్నామని, ప్రభుత్వ ఆసుపత్రిలో మార్చి నాటికి సిటీ స్కాన్, ఎంఆరఐ సేవలు అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు. 80 కోట్లతో బైపాస్ రోడ్డు, రాఘవాపూర్ లో కోర్టు భవనం, బస్ డిపో పనులు శరవేగంగా జరుగుతున్నాయని, ఈ అభివృద్ధి నిరంతరం కొనసాగాలంటే అధికార పార్టీ అభ్యర్థులనే గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు.



■ బరిలో నిలిచే కాంగ్రెస్ అభ్యర్థులు వీరే:

1వ వార్డు నుండి పూరేళ్ళ శైలజ, 2వ వార్డు నుండి లక్షి  ్మ పస్తం, 3 నుంచి మొలగూరి కమల్, 4 నుంచి కొమ్ము సుధాకర్, 5 నుంచి గుజ్జుల కుమారస్వామి, 6 నుంచి కట్ట పద్మావతి, 7 నుంచి ఈర్ల స్వరూప, 8 నుంచి ఎరుకల కల్పన, 10 నుంచి అక్కెపల్లి సుజాత, 11 నుంచి అనూష పూదరి, 12 నుంచి దొడ్డుపల్లి జగదీష్, 13 నుంచి పాగల శ్రీకాంత్, 14 నుంచి మహమ్మద్ అస్లాం పర్వేజ్, 15 నుంచి నేతెట్ల కొమురయ్య, 16 నుంచి నాంసాని శ్రీనివాస్, 17 నుంచి తోట ఫణీందర్, 18 నుంచి భూతగడ్డ సంపత్, 19 నుంచి నల్లాల పద్మ, 20 నుంచి బండి రమ్యకృష్ణ, 21 నుంచి నూగిళ్ళ మల్లయ్య, 22 నుంచి ఉప్పు స్వరూప, 23 నుంచి తాడూరి శ్రీమన్నారాయణ, 24 నుంచి కొట్టె స్వరూప, 26 నుంచి సుధమల్ల అమ్రేష్, 27 నుంచి ఉనుకొండ సరస్వతి, 28 నుంచి తూముల లత, 29 నుంచి ఇల్లందుల రజని, 30 నుంచి సాజిదాబాను, 31 నుంచి మంథని నర్సింగ్, 32 నుంచి తిర్రీ శ్రీలత, 33 నుంచి బూతగడ్డ స్వప్న, 35 నుంచి దేవనంది రమాదేవి, 36వ వార్డు నుంచి ముస్కాన్ నాజ్ నయ్యర్ లు పోటీ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గోపగాని సారయ్య గౌడ్, సర్పంచులు ఆరే సంతోష్, మేడగోని శ్రీనివాస్ గౌడ్, ఇల్లెందుల కృష్ణమూర్తి, మసూద్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ముత్తారంలో 'గొర్రె' గోస.. వింత వ్యాధులతో మూగజీవాల మృత్యుఘోష !

ముత్తారం, ప్రభాతవార్త:





ముత్తారం మండలంలోని గొర్రెల కాపరుల పరిస్థితి 'అడవిలో పెట్టిన వెన్న'లా మారింది. ఒకవైపు వింత వ్యాధులు గొర్రెలను కబళిస్తుంటే,మరోవైపు పశువైద్యాధికారుల పత్తా లేకపోవడంపై యాజమానులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

◆వ్యాధుల విలయం.. అధికారుల నిరక్ష్యం:

మండలంలో గత కొద్దిరోజులుగా గొర్రెలు, మేకలకు బ్లూటంగ్ (సొల్లు వ్యాధి), నట్టల వంటి ప్రాణాంతక రోగాలు వేగంగా వ్యాపిస్తున్నాయి. రోగాల బారిన పడి గొర్రెలు మృత్యువాత పడుతుంటే, వాటిని కాపాడుకోలేక కాపరులు కన్నీరుమున్నీరవుతున్నారు. వెటర్నరీ అధికారులకు మొరపెట్టుకున్నా ఫలితం లేదని వారు ఆవేదన చెందుతున్నారు.

◆ఇన్‌చార్జి పాలనలో ఇబ్బందులు:

ముత్తారం మండలానికి శాశ్వత పశువైద్యాధికారి లేకపోవడం శాపంగా మారింది. ఒడేడు వైద్యాధికారికి ముత్తారం, బేగంపేట సెంటర్ల బాధ్యతలు అదనంగా అప్పగించడంతో ఆమె అందుబాటులో ఉండటం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం నుంచి వైద్యం అందక, ప్రైవేట్ డాక్టర్లను ఆశ్రయించి వేలకు వేలు ఖర్చు చేస్తూ గొర్రెల కాపరులు ఆర్థికంగా చితికిపోతున్నారు.

◆జిల్లా అధికారులైనా స్పందించేనా?

అధికారుల నిరక్ష్యంపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పరిస్థితిలో మార్పు రావడం లేదని మండల వాసులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా పశువైద్యాధికారి చొరవ తీసుకుని, తక్షణమే వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, మూగజీవాలను కాపాడాలని గొర్రెల యాజమానులు డిమాండ్ చేస్తున్నారు.

# వేములవాడలో 'చేయి' తిరగాలి...

◆మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే లక్ష్యం

◆ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, ప్రభాతవార్త:




స్థానికంగా కౌన్సిలర్లు కూడా అధికార పార్టీ వారే ఉంటే, ఎమ్మెల్యేగా నిధులు తీసుకురావడానికి, పనులు వేగంగా చేయించడానికి సులభతరం అవుతుందని, అందుకే వేములవాడ మున్సిపల్ ఎన్నికల్లో అన్ని వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థు!!నే గెలిపించాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కోరారు. వేములవాడలోని ఎసఆరఆర్ ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం అత్యంత ఉత్సాహంగా జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరైన ఈ సమావేశంలో అన్ని వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, ఈ నెల 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని బలపరచాలని కోరారు. గత పదేళ్లలో అధికారంలో ఉన్న బిఆరఎస్, బిజెపిలు వేములవాడ అభివృద్ధిని గాలికొదిలేశాయని విమర్శించారు. కేసీఆర్ ఇక్కడ పెళ్లి చేసుకున్నానని చెప్పి రాజన్న ఆలయ అభివృద్ధిని కేవలం రంగుల బ్రోచర్లు, మాటలకే పరిమితం చేసి మోసం చేశారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత వెయ్యి ఏళ్ల పాటు గుర్తుండిపోయేలా రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నామని, 50 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న రోడ్డు వెడల్పు పనులను పూర్తి చేస్తున్నామని ఆయన తెలిపారు. ఒక కన్ను రాజన్న ఆలయంపై, మరో కన్ను పట్టణ అభివృద్ధిపై పెట్టి ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. 10 కోట్లతో మూలవాగు ప్రక్షాళన చేపడుతున్నామని, గత ప్రభుత్వం నకిలీ పత్రాలతో కుల సంఘాలను మోసం చేస్తే, తమ ప్రభుత్వం 56 కుల సంఘాలకు 3 కోట్లకు పైగా నిధులు మంజూరు చేసిందని వివరించారు. రాష్ట్రం అప్పుల ఊబిలో ఉన్నా సంక్షేమ పథకాలను ఎక్కడా ఆపలేదని, 5 ఏళ్లలో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తామని హామీ ఇచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టును 'కులేశ్వరం'గా మార్చిన గత పాలకులు రాష్ట్రాన్ని విధ్వంసం చేశారని మండిపడ్డారు. పట్టణ ప్రజల కష్టసుఖాల్లో అండగా ఉండే తనను, ముఖ్యమంత్రిని బలపరిచే విధంగా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వార్డులను అభివృద్ధి చేసే బాధ్యత తనదేనని హామీ ఇస్తూ, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అమూల్యమైన ఓటు వేయాలని పట్టణ ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలున్నారు.

# ఆపరేషన్ స్మైల్12 విజయవంతం

⊙37 మంది బాలకార్మికులకు విముక్తి

⊙చిన్నపిల్లలను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు

⊙జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



బాలలను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ హెచ్చరించారుజగిత్యాల జిల్లాలో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనే లక్ష్యంగా నిర్వహించిన 'ఆపరేషన్ స్మైల్12' కార్యక్రమం విజయవంతమైందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు.2026 జనవరి 1 నుండి 31 వరకు నెల రోజుల పాటు సాగిన ఈ ప్రత్యేక డ్రైవ్‌లో జిల్లా వ్యాప్తంగా మొత్తం 37 మంది బాలకార్మికులను గుర్తించి విముక్తి కల్పించినట్లు ఆయన వెల్లడించారు.ఈ ఆపరేషన్ కోసం ప్రతి సబ్ డివిజన్ పరిధిలో ఒక సబ్ ఇన్‌స్పెక్టర్, ముగ్గురు కానిస్టేబుళ్లు, ఒక మహిళా కానిస్టేబుల్‌తో కూడిన ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. చైల్డ్ లైన్ ,స్వచ్ఛంద సంస్థల సహకారంతో జిల్లాలోని వివిధ దుకాణాలు,హోటళ్లు, కర్మాగారాల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టి గుర్తించిన 37 మంది బాలలను చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరుపరిచారు.18 ఏళ్లలోపు పిల్లలతో పని చేయిస్తున్న యజమానులపై ఐదు కేసులు నమోదు చేసినట్లు ఎస్పీ పేర్కొన్నారు.బాలల హక్కులను,బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ఆపరేషన్ స్మైల్,ముస్కాన్ కార్యక్రమాలను నిరంతరం నిర్వహించడం జరుగుతుందన్నారు,తప్పిపోయిన లేదా అనాథలుగా మారిన పిల్లల సమాచారం తెలిస్తే వెంటనే డయల్ 100కు సమాచారం ఇవ్వాలని కోరారు.బాలల హక్కులను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని,బాల కార్మిక వ్యవస్థను ప్రోత్సహించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులను,సిబ్బందిని ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా ఎస్పీ అభినందించారు.

# జాతర ఆదాయం రూ.57.74 లక్షలు

-గత జాతరతో పోలిస్తే రూ.8.86 లక్షలు అధికం

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖనిలో నిర్వహించిన మినీ మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన 44 హుండీల లెక్కింపు కార్యక్రమం ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. ఈ లెక్కింపులో మొత్తం రూ.57,74,884 ఆదాయం వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. ఇది గత జాతరతో పోలిస్తే రూ.8,86,195 అధికం కావడం విశేషం.హుండీల ద్వారా రూ.31,26,324, వేలం ద్వారా రూ.19,89,000, టికెట్ల విక్రయాల ద్వారా రూ.6,59,560 ఆదాయం సమకూరింది. అలాగే భక్తులు సమర్పించిన కానుకలుగా 2 గ్రాముల 900 మిల్లీగ్రాముల బంగారం, 798 గ్రాముల వెండి లభించినట్లు తెలిపారు. సింగరేణి బి గెస్ట్ హౌస్ పక్కన ఉన్న సారలమ్మ గుడి ఆవరణంలో హుండీల లెక్కింపు చేపట్టారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎండోమెంట్ ఏసీ నాయిని సుప్రియ, రామగుండం డిప్యూటీ తాసిల్దార్ బి. లక్ష్మి పర్యవేక్షణలో ఈ ప్రక్రియ సాగింది. శ్రీ వెంకట అన్నమాచార్య సేవా ట్రస్ట్ కోఆర్డినేటర్ మమతారెడ్డి ఆధ్వర్యంలో 80 మంది సేవాసమితి మహిళలు లెక్కింపులో పాల్గొన్నారు. గోదావరిఖని నుంచి వచ్చిన మహిళా సేవకులు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వామ్యులయ్యారు.జాతర పూజా కమిటీ సీనియర్ సభ్యులు గుండబోయిన వెంకన్న కొబ్బరికాయ కొట్టి హుండీల లెక్కింపును ప్రారంభించారు.

## గట్టి పోలీసు బందోబస్తు

జాతర కమిటీ చైర్మన్ పిన్నింటి శ్రీనివాస్ రెడ్డి, ఈవో కాంతా రెడ్డి, ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ పి. సత్యనారాయణతో పాటు పూజా కమిటీ సభ్యులు, అధికారులు హాజరయ్యారు. వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై మనోహర్, హెడ్ కానిస్టేబుల్ సగయ్య, సిబ్బంది గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి అపరిష్కృత సంఘటనలు చోటుచేసుకోకుండా లెక్కింపు కార్యక్రమం సజావుగా ముగిసింది.

# భక్తిశ్రద్ధలతో లక్ష్మీనృసింహస్వామి కల్యాణ మహోత్సవం

## భక్తులతో కిటకిటలాడిన ఆలయ ప్రాంగణం

భీమారం, ప్రభాతవార్త :



భీమారం మండలంలోని మన్నెగూడెం గ్రామంలో ఆదివారం శ్రీ లక్ష్మీ నృసింహస్వామి కల్యాణ మహోత్సవం, జాతర, అన్నప్రసాద వితరణ కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి స్వామివారి దర్శనం చేసుకొని ఆశీస్సులు పొందారు. కల్యాణ మహోత్సవం సందర్భంగా ఆలయాన్ని పుష్పాలు, విద్యుద్దీపాలతో సుందరంగా అలంకరించారు. ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు కొనసాగగా, కల్యాణ ఘట్ట సమయంలో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. భక్తుల "గోవిందా.. గోవిందా" నామస్మరణలతో గ్రామం మొత్తం భక్తి వాతావరణాన్ని సంతరించుకుంది. అనంతరం నిర్వహించిన జాతరలో భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విస్తృతంగా అన్నప్రసాదం అందజేశారు. సమన్వయంతో చేపట్టిన ఏర్పాట్ల వల్ల కార్యక్రమం సజావుగా, ప్రశాంతంగా ముగిసింది. ఈ కల్యాణ మహోత్సవం గ్రామంలో ఐక్యతను, భక్తి భావాన్ని మరింత బలపరిచిందని స్థానికులు అభిప్రాయపడ్డారు. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామీణ సంస్కృతి పరిరక్షణకు దోహదపడతాయని పలువురు పేర్కొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ

మేడిపల్లి, ప్రభాతవార్త :



మండలం లోని కొండాపూర్ గ్రామంలో వల్లంపల్లి ప్యాక్స్ మాజీ చైర్మన్ మెన్నేని రవీందర్ రావు తల్లి ఆనంద బాయి గారు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. వారి వెంట తుల ఉమ, మండల అధ్యక్షుడు క్యాతం సత్తి రెడ్డి, సర్పంచులు మకిలి దాసు, అజిత్ రావు నాయకులు నెల్లుట్ల ప్రభాకర్, ఆది రెడ్డి, దేశవేని కృష్ణ, వెంకటేష్, హరీష్ తదితరులున్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిమాచాపూర్ సర్పంచ్

మేడిపల్లి, ప్రభాతవార్త :

మండలం లోని మాచాపూర్ గ్రామ సర్పంచ్ పెట్టిరి రోజ నాగరాజు రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సమక్షంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏనుగు రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. వారికి ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు గుగ్గిళ్ళ రమేష్, సర్పంచులు వేముల లింబాద్రి, సట్ల భూమేష్, మాజీ సర్పంచ్ వెలమ నవీన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు రాఘవ రెడ్డి, సాయిని గంగా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# భీమారంలో కూలీ ఆత్మహత్య

భీమారం, ప్రభాతవార్త:



భీమారం మండల కేంద్రంలో కూలీగా పనిచేస్తున్న యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన శనివారం రాత్రి జరిగింది. మృతుడు కుర్సింగా శేకు (25) కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా, సిర్పూర్ మండలం, బందెమర్ గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. గత రెండు నెలలుగా భీమారం గ్రామంలోని గంగారం పౌల్ట్రీ ఫామ్‌లో కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడని, ఆర్థిక ఇబ్బందులు, ఉపాధి ద్వారా వచ్చిన ఆదాయం సరిపోకపోవడం వంటి కారణాలతో జీవితంపై తీవ్ర ఒత్తిడికి గురైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ క్రమంలో శనివారం రాత్రి పౌల్ట్రీ ఫామ్‌లోని తన గదిలో సీలింగ్ ఫ్యాన్ కు ఉరి వేసుకొని చనిపోయాడు. మృతుడి తండ్రి సోము ఫిర్యాదు మేరకు ఎస్సై శ్రీధర్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నాడు. మృతుడికి వివాహం కాగా, భార్యతో విడిగా ఉంటున్నట్లు సమాచారం.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆదిపెల్లి మహేష్ స్రవంతి దంపతులు

## పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జువ్వాడి నర్సింగరావు

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణ భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షులు, 11వ వార్డు భారతీయ జనతా పార్టీ అభ్యర్థి ఆదిపెల్లి మహేష్ గౌడ్ స్రవంతి దంపతులు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ పట్టణ నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని సూచించారు అనంతరం మహేష్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం కోరుట్ల నియోజకవర్గంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు కోరుట్ల పట్టణంలో భారతీయ జనతా పార్టీ అంతర్గత కలహాలతో కలత చెంది కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నానని తెలిపారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నం అనిల్, 11 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దాసరి రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువకుడి ఆత్మహత్య

కోరుట్ల, ప్రభాతవార్త :



తల్లిదండ్రులు తన పెళ్లికి నిరాకరించారని మనస్థాపానికి గురైన యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన కోరుట్లలో జరిగింది. ఎస్ఐ చిరంజీవి తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని నక్కల గుట్ట కాలనీకి కాలనీకి చెందిన గోగుల ముత్తయ్య లక్ష్మీ దంపతులకు ఐదుగురు కుమారులు ఉన్నారు. వీరిలో అందరిలోకి చిన్నవాడు నరేష్ (23) కూలీ పనిచేస్తూ కుటుంబానికి ఆసరా ఉంటున్నాడు. నరేష్ ఇటీవల ఓ అమ్మాయిని ప్రేమించాడు. ప్రేమించిన అమ్మాయిని పెళ్లి చేసుకుంటానని తల్లిదండ్రులకు చెప్పడంతో నీకంటే పెద్దవారైనా ఇద్దరు అన్నలు పెళ్లికి ఉండగా, నీకు పెళ్లి చేయడం కుదరదని పెళ్లికి నిరాకరించారు. దీంతో మనస్థాపానికి గురైన నరేష్ శనివారం రాత్రి కాలనీ శివారులోని ఓ వ్యవసాయ క్షేత్రంలో ఉన్న మామిడి చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి అన్న సురేష్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు

# ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి

కోరుట్ల, ప్రభాతవార్త :



మత విద్వేషాలు రెచ్చగొట్టేలా ఉన్నత పోలీస్ ఐపీఎస్ అధికారిని మతం పేరుతో కించపరిచే వ్యాఖ్యలు చేసిన హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై తక్షణమే చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ కోరుట్ల పట్టణానికి చెందిన మైనార్టీ నాయకులు, సామాజిక కార్యకర్తలు కోరుట్ల పోలీస్ స్టేషన్లో ఎస్సై చిరంజీవి కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు మాట్లాడుతూ ఇటీవల ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రభుత్వ ఐపీఎస్ అధికారి గౌస్ ఆలంను ఉద్దేశించి కులం పేరుతో ప్రజా సమక్షంలో చేసిన వ్యాఖ్యలు ఒక మతాన్ని అవమానకరంగా కించపరిచే విధంగా ఉన్నాయని ఆరోపించారు. ఇలాంటి వ్యాఖ్యలతో రాష్ట్ర వ్యాప్తంగా మైనారిటీ ప్రజల మనోభావాలు దెబ్బతిన్నాయని ఇలాంటి వ్యాఖ్యలను ఖండిస్తున్నామని, ఒక ఉన్నత పోలీస్ అధికారిని మాత్రమే కాకుండా మిగతా విధుల్లో ఉన్న పోలీసు అధికారులపై దూకుడుగా ప్రవర్తిస్తూ అసభ్య పదజాలం తో దూషిస్తూ సవాళ్లు విసరడం స్పష్టంగా కనిపిస్తున్నాయని తెలిపారు. ఇలాంటి వ్యాఖ్యలు భారత రాజ్యాంగంలో పొందుపరిచిన సమానత్వం మత స్వేచ్ఛ సూత్రాలకు విరుద్ధమని సమాజంలో మత విద్వేషాలను రెచ్చగొట్టి ప్రజల మధ్య శాంతిభద్రతలకు తీవ్ర భంగం కలిగించే ప్రమాదం ఉందని ఫిర్యాదుదారులు ఆందోళన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా నిరోధించాలంటే, మత విద్వేషాలు రెచ్చగొట్టి శాంతి భద్రతలకు ఆటంకం కలిగించిన నేరాల కింద హుజూరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై తక్షణమే పలు కేసులు నమోదు చేసి, సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు అన్వర్ సిద్దికి, ముజీబుర్ రహమాన్, సుజాయిత్ అలీ, ముఖ్రం బైగ్, జమీల్, మౌలానా ముజాహిద్, ఆమెర్, తారీక్ హాఫీజ్ సజ్జాద్, అమెర్, సాజిద్, విఖస్, రఫీ, బషీరుద్దీన్, మొల్ల మసూద్, మాజీద్ అలీ, సలావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు...

# ఇప్పటి వరకు ఓపిక పట్టాం ఇక రెండేళ్లు వదిలిపెట్టం

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 01

:ప్రజాస్వామ్య బద్ధంగా నిరసన తెలుపుతున్నాం, అడ్డుకోవడానికి చూస్తే మణుగూరులో అగ్గి రాజుకుంటుంది...ఇప్పటి వరకు ఓపిక పట్టాం ...ఇక రెండేళ్లు వదిలి పెట్టం... సిద్ధంగా ఉండండి అంటూ బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు కాంగ్రెస్ శ్రేణులను గట్టిగా హెచ్చరించారు. బి ఆర్ ఎస్ అధినేత ,మాజీ ముఖ్యమంత్రి కే సి ఆర్ కు సిట్ నోటీసులు, విచారణ నేపథ్యంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బి ఆర్ ఎస్ నిరసనలకు పిలుపు నిచ్చింది. ఈ క్రమంలో మణుగూరు లో ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం కార్యక్రమానికి రేగా పిలుపు నిచ్చారు. మణుగూరు పట్టణంలో ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దగ్ధం చేస్తే అడ్డుకుంటాం అంటూ కాంగ్రెస్ శ్రేణులు రోడ్డు పైకి రావటం తో స్థానిక అంబేద్కర్ కూడలి వద్ద ఘర్షణ వాతావరణం ఏర్పడింది. ఇరు పక్షాలు రోడ్డుకు ఇరువైపులా మోహరించడం తో మణుగూరు సిఐ పాటి నాగబాబు సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. తమ పార్టీ నిరసనను కాంగ్రెస్ నాయకులు అడ్డుకుంటున్నారని తెలుసుకున్న జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అక్కడికి చేరుకున్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా నిరసన చేస్తుంటే ఎలా అడ్డుకుంటారంటూ పోలీస్ లపై ఫైర్ అయ్యారు.మా నిరసన ముగిసే వరకు కాంగ్రెస్ కార్యకర్తలు అక్కడి నుంచి పంపించాలని రేగా డిమాండ్ చేశారు. పోలీస్ వల్ల కాకపోతే తానే ఆపని చేస్తా అంటూ కాంతారావు కర్ర పట్టి కాంగ్రెస్ క్యాడర్ ఉన్న వైపు వెళ్లేందుకు ప్రయత్నించారు. అప్రమత్తమైన సి ఐ నాగబాబు రేగాను శాంతింప చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రేగా కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. పాలన చేతకాకపోతే దిగి పోవాలి తప్ప ప్రతిపక్షాల పై తప్పుడు కేసులు పెడితే ప్రజల్లో చులకన అవటం తప్ప సాధించేది ఏమి లేదన్నారు. అనంతరం పట్టణంలో రాస్తారోకో చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావుతో పాటు టిఆర్ఎస్ పార్టీ నాయకులను అరెస్ట్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్ కు పోలీసులు తరలించారు.

## సీ ఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం.....

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

తెలంగాణ రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి, మాజీ సీఎం చంద్రశేఖర రావును సిట్ నేడు విచారిస్తున్న తరుణంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా శాఖ ఆదేశాల



మేరకు కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అలుగునూర్ గ్రామంలో ఆ పార్టీ నాయకులు నిరసన, ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. అలుగునూర్ చౌరస్తాలో ధర్నా చేసి, రాస్తారోకో నిర్వహించారు. అంతకుముందు బీఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

## ఉప సర్పంచ్ ల పోరం అధ్యక్షుడిగా ల్యాగల దేవేందర్ రెడ్డి..

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

తిమ్మాపూర్ మండలం ఉపసర్పంచ్ ల పోరం నూతన కమిటీని ఉపసర్పంచ్ లు అందరు కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడి గా రేణికుంట గ్రామ ఉప సర్పంచ్ ల్యాగల దేవందర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా పోలం మల్లేష్ యాదవ్ (రామక్రిష్ణకాలనీ) నోముల రాజేష్ (కొత్తపల్లి) గౌరవ అధ్యక్షులుగా గోట్టుముక్కుల సంపత్ రెడ్డి (పర్లపల్లి) ప్రధాన కార్యదర్శిగా తళ్లపల్లి మనోహర్ (వచ్చునూర్) లీగల్ అడ్వైజర్ గా మెరుగు మోహన్ (పోలంపల్లి) సంయుక్త కార్యదర్శిగా నీలం కళావతి విద్యసాగర్ రెడ్డి(గొల్లపల్లి)కార్యదర్శిగా పెంట చంద్రయ్య (మక్తపల్లి) మండల అధికార



ప్రతినిదులుగా మేకల మహేష్ (మొగిలిపాలెం) నీలం ఒదెలు (పోరండ్ల)కార్యవర్గ సభ్యులుగా చింతల యాదగిరి ( నర్సింగాపూర్ ) నీలం జలపతి రెడ్డి (లక్ష్మీదేవిపల్లి)ఆలువాలా పణిత్ (ఇందిరానగర్ )అంది శేఖర్ (రాంహనుమాన్నగర్ )కామెర చంద్రయ్య (బాలయ్యపల్లి )లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో పైడిపల్లి ఆంజనేయులు, దాడి సంపత్, రేణుక శ్రీనివాస్,పొందుర్తి రాజవ్వ,తదితరులు పాల్గొన్నారు..

## యువత క్రీడాల్లో రాణించాలి..

### క్రికెట్ పోటీలో అంబేద్కర్ టీం విజయం..

### వెల్ది సర్పంచ్ కిషన్ రావు..

మానకొండూర్, ప్రభాతవార్త:

మండలంలోని వెల్ది గ్రామంలో నిర్వహించిన గడమల్ల రాజ్ కుమార్, పీసమల్ల సాయి కిరణ్ అనే యువకుల స్మారకార్థం నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్లో ఆదివారం గ్రామ అంబేద్కర్ టీం విజయం సాధించారు. గెలుపొందిన క్రీడాకారులకు గ్రామ సర్పంచ్ పెంచాల కిషన్ రావు, మృతుడు రాజకుమార్ కుటుంబ సభ్యుల చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఇటీవల మునిగల్ల నవీన్ స్మారకర్థం, నేడు రాజకుమార్, సాయి కిరణ్ స్మారక అర్థం నిర్వహించిన రెండు టోర్నమెంట్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ టీం గెలుపొందడం అభినందనీయమన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రీడాలపై దృష్టి సారించాలన్నారు.

## కందుగుల పద్మశాలి సంఘం అధ్యక్షులుగా ప్రదీప్

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:

మండలంలోని కందుగుల గ్రామ పద్మశాలి సంఘం అధ్యక్షులుగా అక్కేపల్లి ప్రదీప్ ఎన్నికయ్యారు. ఆదివారం గ్రామంలో జరిగిన పద్మశాలి



సంఘం సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా కుసుమ స్వామి, కార్యదర్శిగా ఇప్పలపెల్లి రామకృష్ణ లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు తలకొక్కుల శ్రీకాంత్, గాజుల శివకృష్ణ, జనార్ధన్, వెంకటస్వామి, రాజు, అనిల్, రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుల ధర్నా

మానకొండూర్, ప్రభాతవార్త:

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను సీట్ నేడు విచారణకు నిరసనగా మానకొండూరు మండల కేంద్రంలోని కరీంనగర్ వరంగల్ ప్రధాన



రహదారిపై మండల బిఆర్ఎస్ నేతలు ధర్నా చేపట్టి, సీఎం దిష్టిబొమ్మ దగ్ధం చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సీట్ విచారణను తక్షణమే వెనుకకు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తాళ్లపల్లి వర్షిని శేఖర్ గౌడ్, మండల సర్పంచులు పార్నంద్ కిషన్, ఎరుకల శ్రీనివాస్ గౌడ్, తలపెల్లి సంపత్, విన్న అనిల్ కుమార్, బిఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

## నాలుగు వికెట్లతో సత్తా చాటిన ప్రేమ్ సాయి

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



వరంగల్, కరీంనగర్ జట్ల మధ్య జరిగిన అండర్ 16 ఇంటర్ డిస్ట్రిక్ట్ వన్డే క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా శనివారం జరిగిన మ్యాచ్లో కరీంనగర్ జట్టు ఆటగాడు ప్రేమ్ సాయి నాలుగు వికెట్లు తీసి సత్తా చాటాడు. కరీంనగర్లోని అలుగునూర్ లో ఈ మ్యాచ్ నిర్వహించారు. వరంగల్పై కరీంనగర్ విజయం సాధించింది. ఈ సందర్భంగా కేడీసీఏ బాధ్యులు ప్రేమ్ సాయిని అభినందించారు.

## ఉల్లంపల్లి చిరకాల తారు రోడ్డు కల నెరవేరబోతుంది

చిగురుమామిడి, ప్రభాత వార్త:

చిగురుమామిడి మండలం ఉల్లంపల్లి గ్రామం నుండి సుందరగిరి వరకు చాలా కాలంగా ప్రజలను ఇబ్బంది పెట్టిన రోడ్డు సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది. తారు రోడ్డు నిర్మాణ పనులు త్వరలో ప్రారంభం కాబోతుండటం, అందులో భాగంగా తార్ రోడ్డు కి కావాల్సిన మెటీరియల్ ని సుందరగిరి కి ఉల్లంపల్లి కి మధ్యలో నిల్వ చేస్తూ, పనులు ప్రారంభించటం తో గ్రామ ప్రజలు అవధులు లేని సంతోషంను వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వాలు ఎన్ని మారినా ఈ మార్గంలో రోడ్డు ఏర్పాటు కాకపోవడం వల్ల వర్షాకాలంలో తీవ్రమైన బురద, వేసవిలో దుమ్ము ధూళి కారణంగా విద్యార్థులు, రైతులు, ఉద్యోగులు, మహిళలు ఎంతో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అత్యవసర వైద్య అవసరాల సమయంలో అంబులెన్స్లు కూడా ఈ మార్గంలో చేరలేకపోయాయి.ప్రజల ఇబ్బందుల్ని అర్థం చేసుకుని, ఉల్లంపల్లి-సుందరగిరి తారు రోడ్డు నిర్మాణానికి ఆమోదం ఇచ్చి పనులను ప్రారంభించేందుకు చొరవ చూపిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, గ్రామ సర్పంచ్ అలువాల శంకర్ గ్రామ ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.ఈ రోడ్డు నిర్మాణంతో గ్రామాభివృద్ధి తో పాటు, విద్య, వైద్యం, వ్యవసాయం, వ్యాపార రంగాలలో మరింత ప్రోత్సాహం లభించనుంది. ఇది ఉల్లంపల్లి గ్రామ చరిత్రలో ఒక మైలురాయిగా నిలవనుంది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కానవేణి శివకుమార్, యువప్రతిభ యూత్ అధ్యక్షులు సుదగోని శ్రీనివాస్ లు మాట్లాడుతూ దశాబ్దాల కాలం తరువాత ఇచ్చిన మాట ప్రకారం గౌరవ మంత్రి రోడ్డు కోసం ప్రత్యేక చొరవ చూపినందుకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ కానవేణి జీతేందర్, వార్డు సభ్యులు కొత్త మధు, కానవేణి మల్లయ్య, సుధగోని దినేష్, నాంపల్లి తిరుపతి, కానవేణి ఒదయ్య, తదితరులు పాల్గొన్నారు.ఈ తారు రోడ్డు ఏర్పాటు ప్రజలకు, విద్యార్థులకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందిస్తుందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## గ్రామపంచాయతీ కార్యాలయం లో గ్రంథాలయం ఏర్పాటు

చిగురుమామిడి, ప్రభాత వార్త:

చిగురుమామిడి మండలం ముల్కనూర్ గ్రామపంచాయతీ కార్యాలయం లో నూతనం గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసి సర్పంచ్ సాంబారి భారతమ్మ కొమురయ్య ప్రారంభించారు. గ్రామ అభివృద్ధికి విద్యే పునాది అని, యువత



పుస్తక పఠనం ద్వారా జ్ఞానం పెంపొందించుకొని సమాజానికి మంచి దిశానిర్దేశం చేయాలని ఆకాంక్షించారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, ముఖ్యంగా యువకులు గ్రంథాలయాన్ని కేంద్రంగా చేసుకొని చదువులో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా గ్రామానికి గ్రంథాలయాన్ని అందుబాటులోకి తీసుకురావడంలో సహకరించిన మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశంలకు సర్పంచ్ కృతజ్ఞతలు తెలియజేస్తూ అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పైడిపల్లి వెంకటేష్, వార్డు సభ్యులు రజాక్, సృపిత్, తిరుపతి, రాము, చంద్రశేఖర్, కీర్తన, విజయలక్ష్మి, లత, రేణుక, మాజీ ఉప సర్పంచ్ ..కయ్యం తిరుపతి, గ్రామస్తులు బుర్ర తిరుపతి, హరీష్, ప్రశాంత్, రవి, శ్రీకాంత్, అశోక్ గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల అధికారులకు శిక్షణ తరగతులు

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

మున్సిపాలిటీల 2వ సాధారణ ఎన్నికలు 2026లో విధులు నిర్వహించే ఎన్నికల అధికారులకు ఆదివారం హుజురాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా హుజురాబాద్,



జమ్మికుంట మున్సిపాలిటి లకు ఎన్నికల విధులు నిర్వహించే పిఓ, ఏపీవో, ఓపిఓ లకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎన్నికల మాస్టర్ ట్రైనర్ తూముల మాధవ రావు మాట్లాడుతూ... ఎన్నికల సందర్భంగా ఎన్నికల సంఘం రూపొందించిన నియమ, నిబంధనలు పాటించాలని అన్నారు. ఎన్నికల సమయంలో ఎలాంటి ఆటంకాలు జరగకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ మేనేజర్ ఆర్. భూపాల్ రెడ్డి, పురపాలక సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

## ధరల నియంత్రణ విధానం లో విఫలం

### మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు,

జగిత్యాల జిల్లా.జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ నిరుపేదలకు పూర్తి నిరాశజనకమైన బడ్జెట్. పెట్రోల్, డీజిల్ ధరలు అందుబాటులో తేకపోవడంతో సామాన్యులకు ధరలు అందుబాటులో లేకుండా పోతున్నాయి. యువతకు ఉపాధి కల్పించే స్పష్టమైన ప్రణాళిక లేదు. యువత, మహిళా అభివృద్ధి సంస్కరణలు కేంద్ర ప్రభుత్వం విస్మరించింది. బడ్జెట్ అంత అంకెల గారడీ తప్ప, సామాన్యులకు ప్రయోజనం చేకూరలేదు. అని విజయలక్ష్మి పేర్కొన్నారు

## కే.సీ.ఆర్ పైన రాజకీయ కక్ష సాధింపులు ఆపాలి

బీర్ పూర్ మండలం లో బీ.ఆర్.ఎస్ శ్రేణులు నిరసన

బీర్ పూర్ ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలో కెసిఆర్ పై కక్ష సాధింపులు ఆపాలని బీఆర్ఎస్ శ్రేణుల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు పై రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును నిరసిస్తూ మండల కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు ఆదివారం భారీ నిరసన చేపట్టారు.ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ఆందోళన నిర్వహించారు.ఈ సందర్భంగా బీ.ఆర్.ఎస్ నాయకులు మాట్లాడుతూ,పదేళ్ల కాలంలో తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలిపిన అపర భగీరథుడు కేసీఆర్ అని కొనియాడారు.అలాంటి నేతపై ఫోన్ ట్యాపింగ్ వంటి కేసుల పేరుతో,ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణల అడ్డం పెట్టుకుని ఇబ్బందులకు గురిచేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయంగా ఎదుర్కోలేక,కక్షపూరిత కుట్రలకు పాల్పడుతోందని తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ విచారణ రాజకీయ కక్ష సాధింపులో భాగమని ఆరోపించారు.ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు పనిచేసిన కేసీఆర్‌పై నిరాధార ఆరోపణలు చేసి విచారణల పేరుతో వేధింపులకు గురిచేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని వారు తెలిపారు.ఈ ధర్నాల ద్వారా ప్రభుత్వం ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకు ఈ విచారణలను ఉపయోగిస్తోందని, వెంటనే సిట్ విచారణను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నేరెళ్ల సుమన్, మాజీ జెడ్పిటిసి సభ్యులు కొలుములు రమణ , రాజేశం రవీందర్ మరియు , వివిధ గ్రామాల బీఆర్ఎస్ కార్యకర్తలు,అనుబంధ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ధరల నియంత్రణ విధానం లో విఫలం

మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు, జగిత్యాల జిల్లా.



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ నిరుపేదలకు పూర్తి నిరాశజనకమైన బడ్జెట్. పెట్రోల్, డీజిల్ ధరలు అందుబాటులో తేకపోవడంతో సామాన్యులకు ధరలు అందుబాటులో లేకుండా పోతున్నాయి. యువతకు ఉపాధి కల్పించే స్పష్టమైన ప్రణాళిక లేదు. యువత, మహిళా అభివృద్ధి సంస్కరణలు కేంద్ర ప్రభుత్వం విస్మరించింది. బడ్జెట్ అంత అంకెల గారడీ తప్ప, సామాన్యులకు ప్రయోజనం చేకూరలేదు. అని విజయలక్ష్మి పేర్కొన్నారు

## ఆర్.జి-1 ఏరియాలో ఉత్పత్తి రికార్డులు

గోదావరిఖని ,ప్రభాతవార్త:

ఆర్.జి-1 ఏరియా పరిధిలోని గోదావరిఖని-1 !! 3 ఇన్క్లైన్ గనులు అలాగే గోదావరిఖని-1 బొగ్గు వడపోత విభాగం అత్యుత్తమ పనితీరుతో కొత్త రికార్డులను నెలకొల్పినట్లు గని అధికారులు తెలిపారు. బొగ్గు ఉత్పత్తి, నింపుడు పనులు, రవాణా రంగాల్లో నిర్దేశించిన లక్ష్యాలను మించి సాధించడం గర్వకారణమని పేర్కొన్నారు.జనవరి 31న గోదావరిఖని-1 !! 3 ఇన్క్లైన్ గనిలో నిర్దేశించిన 656 టన్నుల ఉత్పత్తి లక్ష్యానికి మించి 703 టన్నుల బొగ్గు ఉత్పత్తి, అదే స్థాయిలో 703 టన్నుల బొగ్గు రవాణా సాధించినట్లు తెలిపారు. అదేవిధంగా కేవలం ఐదు యాంత్రిక నింపుడు యంత్రాలతో 750 టన్నుల నింపుడు పనులు నిర్వహించగా, ఒక్కో యంత్రం ద్వారా సగటున 150 టన్నుల నింపుడు సాధించడం విశేషమన్నారు. అందుబాటులో ఉన్న ఐదు యంత్రాలలో నాలుగింటిని సమర్థవంతంగా వినియోగించి ఈ ఫలితాన్ని సాధించినట్లు వెల్లడించారు.

## కల్వచర్లలో చోరీ

**రామగిరి ప్రభాతవార్త** రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో శనివారం రాత్రి చోరీ జరిగింది. గ్రామానికి చెందిన కంజర్ల సాగరాచార్యుల ఇంట్లో ఈ ఘటన చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు వెళ్లిన సమయంలో ఇదే అదునుగా తీసుకున్న దొంగలు ఇంటి తాళం పగులగొట్టి లోనికి ప్రవేశించారు.ఇంట్లో ఉన్న నాలుగు ఇత్తడి బిందెలు, మూడు తాంబూలాలు, రెండు గంగాళాలు, ఒక ఇత్తడి చెంబును దొంగలు ఎత్తుకెళ్లినట్లు బాధితులు తెలిపారు.ఈ విషయం పై రామగిరి పోలీస్ స్టేషన్‌లో ఆదివారం ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సీసీ కెమెరా ఫుటేజీ ఆధారంగా దొంగల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## వాహనాల తనిఖీలు పకడ్బందీగా నిర్వహించాలి

-ఎస్.ఎస్.టీ చెక్ పోస్టులను తనిఖీ చేసిన ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్

సిరిసిల్ల బ్యూరో, ఫిబ్రవరి 01(ప్రభాతవార్త:





మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన ఎస్.ఎస్.టీ (స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్) చెక్ పోస్టుల వద్ద విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది వాహనాల తనిఖీ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ ఆదేశించారు.తంగళ్ళపల్లి వంతెన, వెంకటాపూర్ బైపాస్, వేములవాడ మండలం అగ్రహారం వద్ద ఏర్పాటు చేసిన ఎస్.ఎస్.టీ చెక్ పోస్టులను ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆదివారం తనిఖీ చేశారు.సిబ్బంది నిర్వహిస్తున్న రిజిస్టర్లను పరిశీలించిన ఇంచార్జి కలెక్టర్, ఇప్పటివరకు తనిఖీ చేసిన వాహనాల వివరాలపై ఆరా తీశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో నగదు, మద్యం, ఇతర నిషేధిత వస్తువుల అక్రమ తరలింపును అరికట్టేందుకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రతి వాహన తనిఖీ వివరాలను స్పష్టంగా రిజిస్టర్లలో నమోదు చేయడంతో పాటు, వీడియో రికార్డింగ్ తప్పనిసరిగా చేయాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు చెక్ పోస్టుల వద్ద విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా అప్రమత్తంగా వ్యవహరించి, ఎన్నికల నియమావళిని నిక్కచ్చిగా అమలు చేయాలని ఆదేశించారు. ఈ తనిఖీలో నోడల్ అధికారి గీత, తహసీల్దార్లు మహేష్ కుమార్, జయంత్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం కేసీఆర్ కేటీఆర్ దిష్టిబొమ్మల దహనం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనాన్ని నిరసిస్తూ మండల కాంగ్రెస్ నాయకులు ఆదివారము గంభీరావుపేట మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్ ల దిష్టిబొమ్మలను దహనం చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమీద్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రధాన రహదారిలో దిష్టిబొమ్మలు దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చట్టం తన పని తాను చేసుకుని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు సిట్ నోటీసులు ఇవ్వడంపై బిఆర్ఎస్ నాయకులు గొంతు చించుకొని ఆందోళన చేయడం సరికాదన్నారు. తప్పు చేయకుంటే వారికి భయం ఎందుకని ప్రశ్నించారు. పదేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని సంక్షేమ అభివృద్ధి పథకాల పేరిట దోచుకొని రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వము వారి అవినీతి చిట్టా ఒక్కొక్కటి వెలుగులోకి తెస్తుండడంతో జీర్ణించుకోలేకపోతున్నారని మండిపడ్డారు. అధికారంలోకి రాకముందు పిసిసి అధ్యక్షులుగా ఉన్న రేవంత్ రెడ్డిని అక్రమంగా కేసులు బనాయించి జైలుకు పంపితే లేని తప్పు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు విచారణ పేరిట సిట్ నోటీసులు జారీ చేస్తే తప్పేమిటి అని ప్రశ్నించారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు బిఆర్ఎస్ పార్టీ నాయకులు జీర్ణించుకోలేక రోడ్డెక్కి ఆందోళన కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ఇకముందు రాష్ట్ర ముఖ్యమంత్రి దిష్టిబొమ్మల దహనము ఆందోళన కార్యక్రమాలు చేపడితే బిఆర్ ఎస్ నాయకులకు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు



## వార్డు అభివృద్ధికి కృషి చేస్తా

13వ వార్డు అభ్యర్థి బుర్ర నారాయణ

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



పట్టణంలోని 13 అవార్డు అభివృద్ధికి కృషి చేస్తానని బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి బుర్ర నారాయణ అన్నారు. ఆదివారం ఇంటింటా ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో కౌన్సిలర్ గా ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి తప్ప మళ్ళీ అభివృద్ధి జరగలేదని అన్నారు. వాడు అభివృద్ధికి ప్రత్యేకమైన మేనిఫెస్టోను తయారు చేశానన్నారు. వార్డు ప్రజలు భారీ మెజార్టీతో ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## నూతన కమిటీ ఎన్నిక..

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..



తంగళ్ళపల్లి మండలం బస్వాపూర్ గ్రామంలో రానున్న మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని రామలింగేశ్వర స్వామి కమిటీ తో పాటు గ్రామ దేవాలయాల నూతన కమిటీని ఎన్నుకున్నారు.గ్రామ దేవాలయాల చైర్మన్ గా పూర్మాని రాజశేఖర్ రెడ్డి,అధ్యక్షులు గా సత్తు వెంకట్ రెడ్డి,ఉపాధ్యక్షులు గా కర్నే బాలయ్య,ప్రధాన కార్యదర్శి గా ఎర్రోజు నాగరాజు,క్యాషియర్ గా సజ్జనం ప్రశాంత్,కార్యదర్శులుగా వంకాయల శివ,గుడిసెల తిరుపతి,ముఖ్య సలహాదారులుగా సత్తు రామ్ రెడ్డి,గౌరవ సలహాదారులుగా గుడిసెల రాజయ్య,మోతే మహేష్,తాటిపాముల శ్రీనివాస్,పసుపుల ప్రవీణ్ కుమార్,పూర్మని భూపాల్ రెడ్డి.కార్యవర్గ సభ్యులు గా పాలకుర్తి సాయి,తాటిపాముల శ్రీకాంత్,ముచ్చర్ల పరుశరాములు,కర్నే సురేష్,బంటు కనకయ్య,బంటు బాలయ్య,నాగుల ఎల్లయ్య,పసుపుల వంశీ,పూర్మాని భూపాల్ రెడ్డి,పొన్నం ప్రవీణ్ లు నియామకమయ్యారు.ఈ సందర్భంగా నూతన ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ గ్రామ దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉపాధ్యాయురాలును సన్మానించిన సర్పంచ్

రామగిరి ప్రభాతవార్త



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన కొండు ప్రశాంతరాణి ఉపాధ్యాయురాలు గా పదవి విరమణ పొందగా సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు ఆదివారం ఘనంగా సన్మానించారు. ఆమె సేవలను కొనియాడారు. ఇటీవల జీవశాస్త్రము స్కూల్ అసిస్టెంట్ గా చందనాపూర్ ప్రభుత్వ పాఠశాలలో పదవీ విరమణ పొందారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ పీఈటి కొండు రవీందర్ రావు, ఐసిడిఎస్ సూపర్ వైజర్ కొప్పుల అనిత రవీందర్ రావు, ఉపాధి ఏపీవో పల్లె మంజులతిరుమలరావు, పల్లె అమర, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షున్ని పరామర్శించిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు

రామగిరి ప్రభాతవార్త:

రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు జాపతి శేఖర్ ను ఆదివారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పరామర్శించారు. శేఖర్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ రేండ్ల అశోక్, బొంకూరి పోషం, అసం తిరుపతి తదితరులు ఉన్నారు.

## పార్టీ ఏదైతేనేం.. మాకు కావల్సింది భిఫాం.. మా లక్ష్యం కౌన్సిలర్‌గా గెలుపు..

### హుజురాబాద్ 187మంది, జమ్మికుంటలో 207మంది..

### భిఫాంల కోసం పడిగాపులు..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త;;;

ప్రజాస్వామ్య దేశంలో.. పాలకులు సేవకులు అన్న పదానికి అర్ధమే మారిపోయింది. వారికి కావల్సిందల్ల రాజకీయంగా అధికారం. పార్టీ ఏదైతేనేం.. మాకు ఏం ఫరక్ పడది. గెలుపు, ఓటములు నిర్ణయించేది అంత పైసమే పరమాత్మ అన్నట్టుగా మున్సిపాలిటీ ఎన్నికలలో వార్డు కౌన్సిలర్లుగా నామినేషన్లు వేసిన నేతలు ఒక రాజకీయ పార్టీ అంటూ ఏది లేదు. ఏ పార్టీ అయిన పర్వాలేదు. మొదటి ప్రాధాన్యత అధికార కాంగ్రెస్ పార్టీ. రెండోవ ప్రాధాన్యత బిఆర్ఎస్ పార్టీ. మూడో ప్రాధాన్యత బిజెపి పార్టీ, ఆ తర్వాత ఫార్వర్డ్ బ్లాక్, బిఎస్పి, జనసేన, ఇతర కమ్యూనిస్టు పార్టీల భిఫాంల కోసం హుజురాబాద్ మున్సిపాలిటీలో 187మంది, జమ్మికుంట మున్సిపాలిటీలో 207గురు భిఫాంల కోసం కళ్లల్లో వత్తులు వేసుకుని రాజకీయ పార్టీల నేతల వద్దకు పగలు, రాత్రి అనే తేడా లేకుండా చక్కర్లు కొడుతున్నారు. వారు ఎవరు చెబితే వింటారా.. వారిపైన ఉన్న నేతలతో ఫోన్లు చేయిస్తున్నారు.. సీతరామచీటిలు రాసుకస్తున్నారు. ఇక్కడ మాత్రం కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీల అధినేతలు మాత్రం గెలుపు గుర్రాలే లక్ష్యంగా వార్డుల వారిగా ప్రత్యేక సర్వేలు చేయిస్తూ చేరికలు, కూడికలకు ప్రాధాన్యతనిస్తూ రోజుకు వందమందికి ఆయా రాజీకయ పార్టీల రంగుల కండువాలు కప్పుతూ వారి వారి బలాలు పెంచుకుంటున్నారు. ఎవరికి వారే యమునతీరే అన్నట్లుగా రాజకీయ పార్టీల అధినేతలు రెండు మున్సిపాలిటీలపై మేమంటే మేమే.. అంటూ మూడు పార్టీల నేతలు ఇప్పటికే మూడు వందల సార్లు తెగేసి చెప్పాయి. రెండు మున్సిపాలిటీలపై మా పార్టీల జెండాలు ఎగురవేస్తున్నాం.. మేమే కైవసం చేసుకుంటున్నామని గాంబీర్యమైన మాటలు మాట్లాడుతూ ఆయా పార్టీల నేతలతో, వారి కార్యకర్తలతో మనోబలాల రసాలను నూరిపోస్తున్నారు. ఇది ఇలా ఉండగా ఆశవాహులు ఏళ్ల తరబడి మున్సిపాలిటీల కోసం లోటపేట పెదవులకోసం నక్క ఆశపడినట్లుగా ఎదురుచూసి, ఎదురుచూసి చివరకు రిజర్వేషన్లు తలకిందులు అవడంతో చాలా మంది రాజకీయ పార్టీల నేతలు తెలంగాణలోని నిరుద్యోగ యువతి, యువకులు ఉపాధి కోసం.. దుబాయి, మస్కట్, సౌది, కువైట్ దేశాలతో పాటు మన దేశంలోని బొంబాయి, సురత్, హైద్రాబాద్ పట్టణాలకు వలసపోయినట్లుగా పలు రాజకీయ పార్టీల నేతలు వారికి ఉన్న పొలిటికల్ బలం, అంగబలం, ఆర్థికబలంతో వారికి ఎలాంటి సంబందాలులేని వార్డులకు వలసలు వెళ్లి అక్కడి నుండి పోటిచేస్తున్నారు. దీంతో నిన్న మొన్నటి వరకు ఆంధ్ర, తెలంగాణ అంటూ 14సంవత్సరాలు వీరోచిత పోరాటం చేసి సాధించుకున్న తెలంగాణ ఇప్పుడిప్పుడే అభివృద్ధి పథంలో ముందుకుసాగుతుంది.

ఈ మున్సిపల్ ఎన్నికలలో వలస వచ్చిన వార్డు కౌన్సిలర్ అభ్యర్థులను మన వార్డు కాదంటూ వలసదారులకు ఇక్కడ మనం ఓటు వేయద్దంటూ ఇప్పటికే రెండు మున్సిపాలిటీలలో ప్రచారాన్ని ముమ్మరం చేసారు. దీనితో ఆయా పార్టీల నేతలు కుడిదలో పడ్డ ఎలుకలాగా ఊగిసలాడుతున్నారు. ఇది ఇలా ఉండగా మూడు రాజకీయ పార్టీల అధినేతలు గెలిచే గుర్రాలే కాదు.. సొమ్ములు ఖర్చు పెట్టుకునే సత్తా, దమ్ము, ధైర్యం అవసరమనుకుంటే చైర్మన్, వైస్ చైర్మన్ కోరుకునే అభ్యర్థులు ఆ పార్టీలోని అభ్యర్థులకు ఆర్థికంగా గెలుపుకోసం పెట్టుబడులు పెట్టడానికి పార్టీల నేతలు ఇప్పటికే పలువురు ఎన్ఆర్ఐలను.. డాక్టర్లను, కాంట్రాక్టర్లను డబ్బు ఉన్న సంపన్నులను చైరదీసుకుని కండువలు కప్పుకుని నీడన చేర్చుకున్నారు. హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలలో అన్ని రాజకీయ పార్టీలకు ఆశించినంతగా అన్ని వార్డులలో బలమైన అభ్యర్థులు దొరకనప్పటికి.. దొరికినవారికి ఆర్థిక బలం జరతక్కువగా ఉండడం.. వారికి భిఫాం ఇవ్వడానికి అధినేతలు వెనుక ముందు ఆడడం జరుగుతుంది. అనేక మంది నామినేషన్లు వేసిన వారు ఏ పార్టీ అయిన పర్వాలేదు. ఎన్నికల సంఘం గుర్తింపు పొందిన పార్టీ అయి ఉంటే చాలు. ఆ పార్టీ గుర్తుపైన పోటీ చేయడానికి పడరాని పాట్లు పడుతున్నారు. మరికొందరైతే మాకు భిఫాం ఇస్తే చాలు గెలిచి మీ వద్దకు వస్తాం.. మీ నుండి, పార్టీ ఫండ్ నుండి చిల్లి గవ్వ అవసరం లేదు. భిఫాం ఇస్తే పదివేల వరహాలు వచ్చినట్లు అంటూ సంబర పడిపోతున్నారు. ఇంక ఒకటి రెండు రోజులలో రెండు మున్సిపాలిటీల పరిధిలో రాజకీయ పార్టీల నేతలు ఇంకెన్ని పార్టీలు మారుతారో..? ఏ భిఫాం సంపాదించుకుంటారో..? వేచి చూడవల్సిందే. రెండు మున్సిపాలిటీలలో ప్రజలు మాత్రం 2021 ఎమ్మెల్యే ఉప ఎన్నికలలో అప్పుడు అధికారంలో ఉండి వార్డుల ప్రజల పేరు చెప్పి వారినోటికాడికిపోయే బుక్క లాక్కున్న నేతల పరాజయం కోసం అనేక వార్డులలో ప్రజలు ముఖ్యంగా యువత కసరత్తులు ఆరంభించారు.




## రహదారి పైనే ఇసుక లారీ ల పార్కింగ్

### -- ఇబ్బందుల్లో ప్రయాణీకులు....

### -- అడ్డుకున్న గ్రామస్థులు...

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలంలోని కొండపాక, పోతిరెడ్డి పల్లి గ్రామాల్లోని ఇసుక రీచులకు వెళ్లాల్సిన లారీలు వయా రెడ్డిపల్లి ద్వారా పోవాల్సి ఉంటుంది. కానీ సమ్మక్క - సారలమ్మ జాతర కారణంగా లారీలు ఇసుక లోడ్ కోసం పై గ్రామాలకు పోవాల్సిన లారీలు సుమారు వంద లారీ లు రెడ్డిపల్లి నుండి హిమ్మత్ నగర్ క్రాస్ రోడ్ వరకు లారీలు పార్కింగ్ చేయడంతో ఆ మార్గం నుండి జమ్మికుంట తో పాటు తదితర ప్రాంతాలకు వెళ్లాల్సిన ప్రయాణీకులు, తిరిగి లోడ్ చేసిన లారీలు రావడంతో ఆ వైపు వెళ్లాల్సిన ప్రయాణీకులు దారి లేకుండా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ఆగ్రహించిన రెడ్డిపల్లి గ్రామస్థులు అడ్డుకొని నిరసన దిగారు.

-- కాంట్రాక్టర్ లు పార్కింగ్ స్థలం ఏర్పాటు చేసుకోవాలి...

పై గ్రామాల రీచ్ ల నుండి లారీల ద్వారా ఇసుకను తరలించే కాంట్రాక్టర్ లు సమీపములో లారీల పార్కింగ్ కోసం స్థలం ఏర్పాటు చేసుకోవాలని ప్రభుత్వ నిబంధాలున్న ఖాతరు చేయడం లేదని ఆ గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**-- లారీల పార్కింగ్ ను పట్టించుకొని అధికారులు... మామూళ్ల మత్తులో జోగుతున్న అధికారులు...**

పై గ్రామాల రీచ్ ల నుండి ఇసుక తరలించేందుకు లారీల పార్కింగ్ రోడ్డు ల పై చేయకుండా పార్కింగ్ స్థలం ఏర్పాటు చేసుకోవడానికి బిల్లులు ఇస్తున్నప్పటికి, నిబంధనలు బేఖాతర్ చేస్తూ, ప్రయాణీకులతో ఆయా గ్రామాల ప్రజలను ఇబ్బందులకు గురవుతున్నందున నెల నెల మామూళ్లు అందుకుంటున్న సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని ఆయా గ్రామాల ఆరోపిస్తున్నారు. తిరిగి లారీలు పార్కింగ్ చేస్తే లారీలను అడ్డుకుంటామని హెచ్చరించారు.





## గ్రామ గ్రామాన బిఆర్ఎస్ నేతల ఆందోళనలు

### -- సిఎం దిష్టి బొమ్మ దగ్ధం...

వీణవంక, ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్ర సాధకుడు, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు సిట్ విచారణను నిరసిస్తూ ఆదివారం వీణవంక మండల కేంద్రములో సర్పంచ్ దాసారపు సరోజన రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో చల్లూరులో మాజీ మార్కెట్ చైర్మన్ బాల కిషన్ రావుల ఆధ్వర్యంలో దేశాయిపల్లి లో మాజీ



ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో వల్భాపూర్ లో మాజీ విండో డైరెక్టర్ కామిడి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నేతలు ఆందోళనకు దిగి ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. దీంతో కరీంనగర్ - జమ్మికుంట ప్రధాన రహదారిలో వాహనాలు నిలిచి పోయి వాహనదారులు



ఇబ్బంది పడ్డారు. కాగా దేశాయిపల్లి లో ముఖ్యమంత్రి దిష్టి బొమ్మ ను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ చైర్మన్ బాల కిషన్ రావు, మాజీ ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దాటిన ప్రజలకిచ్చిన హామీలైనా మహిళలకు పెన్షన్లు, పెన్షన్ల పెంపు, కళ్యాణ లక్ష్మికి తులం బంగారం, రైతు భరోసా 15 వేలు లాంటి మరిన్ని పథకాలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. కావాలనే ఉద్దేశ్యం పూర్వకంగా బిఆర్ఎస్ పార్టీ నీ నిర్వీర్యం చేయాలనే ఉద్దేశ్యముతో ముఖ్యమంత్రి కుట్ర పూరితంగా కేసులు నమోదు చేస్తున్నాడని ఆరోపించారు. త్వరలోనే కాంగ్రెస్ పార్టీ ప్రజలు తగిన బుద్ధి చెబుతారని వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామిడి సంపత్ రెడ్డి, మాజీ సర్పంచ్ జ్యోతి రమేష్, మాజీ ఎంపీటీసీ తాండ్ర శంకర్, ఉప సర్పంచులు తాళ్ళపల్లి మహేష్, పాషియోద్దీన్ తో పాటు ఆయా గ్రామాల బిఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా తిరు కళ్యాణ మహోత్సవం

గొల్లపల్లి, ప్రభాతవార్త :

మండలంలోని శ్రీరాములపల్లి లో స్వయంభుగా వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈరోజు నిర్వహించిన తిరు కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా స్వామివారికి మరియు అమ్మవారికి పట్టు వస్త్రాలు, కళ్యాణ తలంబ్రాలు శ్రీరాములపల్లె గ్రామ సర్పంచ్ సల్లూరి శోభన్ గౌడ్, ఉపసర్పంచ్ గడ్డం కవిత రాజేందర్ రెడ్డి భక్తిశ్రద్ధలతో సమర్పించారు. ఇట్టి పావన కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భగవత్ బంధువులు విశేషంగా పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. భక్తుల సమక్షంలో శాస్త్రోక్తంగా నిర్వహించిన ఈ మహోన్నతమైన తిరు కళ్యాణ మహోత్సవం భక్తి భావంతో, వైభవోపేతంగా సాగింది. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం స్వామి వారి నామస్మరణతో, వేదమంత్రోచ్చారణలతో మార్మోగి ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

